
ఖర్చులు తగ్గించుకొనేందుకు - సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి





నీటిసాగు వరిపంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం.

ఏ పంటకైనా ఎరువుల వాడకంద్వారా ఒక క్వింటాలు దిగుబడికయ్యే ఖర్చును తగ్గించవచ్చు. నీటిసాగు వరిపంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన ఒక క్వింటాలు వరిధాన్యం పండించటానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది.

రబీ నీటిసాగు వరిపంట	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు. 950/-లు	రు 1450/-లు
ఎకరానికి దిగుబడి	9 క్వింటాళ్లు	24 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు 105/-లు	రు. 60/-లు

పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి. నీటిసాగు వరిపంటకు అనువైన ఎరువు విజయ్ 24-24-0. ఎకరానికి 125 కిలోల విజయ్ 24-24-0 ను దుక్కిలోను, 40 కిలోల విజయ్ యూరియాను పైరుమీద వేయండి

ఎరువులు యింకా సమర్థవంతంగా వినియోగింపబడటానికి ప్రతి 5 కిలోల యూరియాను 1 కిలో వేపపిండితో కలిపి వేయండి.

ఇంకా వివరాలకు ఈ క్రింది చిరునామానుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్
44, శాంతినగర్
హైదరాబాద్-500 028

VIJAY
MADRAS FERTILIZERS




పైర్లసరియైన పోషణకు విజయ్

విజయ్ 24-24-0 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	24
భాస్వరం	24
పొటాష్	0
నింపుడు పదార్థం (మెత్తటి ఇసుక లేదా డొలమైట్)	20

HTM-MFL-2825

లోకం పోకడ — డిమెంక



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938—1972]

శుక్రవారం : 10-12-'82

దుందుభినామ సం. కార్తీక బ. దశమి

సంపుటము 75 : సంచిక 15

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

ఆరు మాసాల చందా రు. 42-90

పోస్ట్లో ఏడాది చందా రు. 85-80

విడి ప్రతి వెల రు 1-50

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి మాధవి

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

డబ్బులు చేసుకుంటే తప్పా?

న్యూఢిల్లీ లేఖ

డాక్టర్ జయ్ దుబాషి

"భారతీయులు ఎప్పుడూ పాశ్చాత్యులని అనుకరిస్తారు. అంతకంటే వాళ్ళు చెయ్యగలిగింది ఏమీలేదు !" అనగలమా ? మన ఆర్థిక వ్యవస్థని తీసుకోండి. దాన్ని మనం ఎలాగ నడుపుతున్నాము ? [అసలు నడుపుతున్నామా ?] అదొక పెద్ద వింత. మన ఆర్థిక వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వం అదుపులో ఉంది. కాని, దానికి ఒక పద్ధతి అంటూ లేదు. సోవియెట్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పభుత్వం అదుపులో ఉంది, ఒక పద్ధతి ప్రకారం నడుస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ సంగతే వేరు — ప్రభుత్వం అదుపు తక్కువే, ప్రణాళికలూ లేవు. మనది ఏ రకం ? మన ప్రణాళికా సంఘం ప్రణాళికలు అయోమయంగా ఉంటాయి. ఆరవ పంచవర్ష ప్రణాళిక పుస్తకం ఇంతదాకా వెలువడలేదు ! అది మొదలయి మూడేళ్ళదాకా అయినప్పటికీ — ఒక ప్రణాళికా సంఘం ఉన్నంత మాత్రాన ప్రణాళికలు ఉండవు. రష్యాలో ఆహారశాఖ ఒకటి ఉన్నంత మాత్రాన ఆహారం పుష్కలంగా దొరకదు కదా ?

మనం శిఖండి లాంటి వాళ్ళము, మనది వర్ధమాన దేశం. కాని, మనం అణుశక్తి కేంద్రాలని నిర్మించుకొనగలము. మనదేశంలో సాంకేతిక విద్యాభ్యాసం చేసినవారి సంఖ్య ప్రపంచంలో నాలుగది. కాని, మన సాంకేతిక విజ్ఞానం అంతా విదేశాల నుంచి రావలసినదే. భారతదేశంలో నిరుపేదల శాతం ఏభయి ఉండవచ్చుట. కాని, బ్రిటన్‌లో కన్నా ఇక్కడే 5 చుక్కల హోటళ్ళు వెలుస్తూ ఉంటాయి. మనది తటస్థ దేశం. కాని, మన విధానాలు కొన్ని సందర్భాలలో ఇంచుమించు సోవియెట్ యూనియన్ విధానాలే. మనని పాలించే పార్టీ సోషలిస్టు — సిద్ధాంతాలని వల్లిస్తుంది. కాని, ఆ పార్టీని పోషించేవారు సంఘ విద్రోహులలో ప్రథములు.

అంతా ద్వంద్వం.మన అణుశక్తి కేంద్రాలు పని చెయ్యవు. యురేనియం ఇంధనాన్ని గురించి ఎవరు మాట్లాడతానంటే వారిలో



ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, మహాత్మాగాంధీ ఆధ్యాత్మిక వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న అహింసావాది, సర్వోదయ, భూదానోద్యమనేత, నిస్వార్థ సేవాపరాయణుడు అయిన ఆచార్య వినోబాభావే ప్రాయోపవేశం చేసి తమ 88వ ఏట నవంబరు 15వ తేదీన పౌనార్ లోని తమ పరంధామ్ ఆశ్రమంలో అంతిమ శ్వాస విడిచారు. ఆచార్య భావే మరణం వల్ల దేశం ఒక మహర్షిని కోల్పోయిందంటే అతిశయోక్తి కాదు.

తెరిపి లేకుండా మాట్లాడుతాము — మనమే ఈ ఇంధనాన్ని తయారు చేసుకొనగలమని చెప్పబడుతూ ఉంటుందనుకోండి ! [అది కాకపోతే ఇంకొక రకం ఇంధనాన్ని తయారు చేసుకోగల మంటూ ఉంటారు కూడా !] విదేశాల నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని దిగుమతి చేసుకుని దేశంలో ఏమి తయారు చెయ్యగలుగుతున్నారు ? మన 5 చుక్కల హోటళ్ల రేట్లుకి తక్కువలేదు కాని వాటిలో (ప్రపంచ స్థాయి మీద) ఏదీ బాగా ఉండదు. మన సోషలిస్టు — నాయకులు సామాన్య మానవుడికి దూరంగా తమ సొంత ప్రపంచంలో జీవిస్తూ ఉంటారు. శ్రీమతి గాంధీ తమ జీవితంలో ఎప్పుడయినా బస్‌లో ప్రయాణం చేసి ఉంటారా ? ఎప్పుడయినా హోటలుకి వెళ్ళి భోజనం చేశారా ? సందేహమే. బ్రిటన్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు క్లెమెంట్ అట్లీ లండన్‌లో పార్లమెంటుకి దగ్గిరే ఉన్న ఒక చిన్న హోటలులో భోజనం చేసేవారు. అన్యూరిన్ బెవాన్ పార్లమెంటు బయట బస్ క్యూలో నుంచోగా నేను చూశాను. ఆయన అప్పుడు ఒక మంత్రి. స్విట్జర్‌లాండ్ ఒక సోషలిస్టు దేశం కానేకాదు కాని ఆ దేశం అధ్యక్షుడు ట్రామ్‌లో ఆఫీసుకి వెడతారు; హాలాండు దేశం రాణి సైకిలు ఎక్కి తిరుగుతూ ఉంటారు !

భారతీయులకి "గెలుపు" అంటే భయం. అదేదో తప్పు చేసినట్లు భయపడుతారు. మళ్ళీ అందరికీ విజయాలు కావాలి. సన్యాసపు గుణం కావచ్చు. విదేశీయుల పరిపాలన ఫలితం కావచ్చు. కాని మనలో ధనవంతులు దొంగలనే నమ్మకం పాతుకుపోయింది. సంపద మంచిది కాదు, అనుకుంటాము. బ్రిటిషు వారిలో (అందులోనూ స్కాట్‌లాండ్ వారిలో) నూ ఈ గుణం ఉంది. అది మనకి అంటిందేమో ? ! అమెరికాలో ఈ రకం భయం లేదు. విజయాలు సాధించటం తప్పు అని వారు అనుకోరు. "ఆశ" చెడు మాట కాదు వారి నిఘంటువులో ! "పేదరికం"మాత్రం వారికి

(64వ పేజీ చూడండి)



ఉద్యోగం వచ్చిందమ్మా!

—పోతుబరి వెంకట రమణ

రాజమ్మ వీధిగుమ్మాని కానుకొని రోడ్డు వైపు చూస్తోంది. గత ఆరునెలలుగా మొహం చాటేసిన ఆనందం ఇపుడు రెట్టింపుశక్తితో ఆమె మొహాన్నాక్రమించు కొంది.

ఓ రిక్షా వచ్చి యింటిముందాగబోయింది.

'భూషణం' అంటూ గబగబా బయటకు వచ్చిన రాజమ్మ గాలి తీసిన బెలూన్లా అయి వెనక్కి మరలింది.

రిక్షాలోంచి దిగిన వ్యక్తి ప్రక్క యింటి లోనికి వెళ్ళిపోయాడు.

ఇంతలో —

వంటింట్లో ఏదో చప్పుడవడంతో గబగబా అటువైపు నడచింది.

పాయసం మీద మూతను తిరగదోయడానికి ప్రయత్నిస్తున్న పిల్లి మనిషి అలికిడికి కిటికీ లోంచి దూకి పారిపోయింది.

* * *

మూత తీసి చూసింది రాజమ్మ.

"అమ్మా! ఈ రోజు నా పుట్టినరోజు కదా ? మరేంచేసావు ?" అపుడే వీధిలోంచి వచ్చిన భూషణం అడిగాడు.

"నీ కిష్టమని పాయసం చేశాన్రా."

"పాయసమే-త్వరగా వడ్డించమ్మా."

"ఏమిటా తొందర ? కాస్త కాళ్ళు కడుక్కొనిరా "

"అలాగే మరి నీ పని కానీయ్" అంటూ త్వరత్వరగా కాళ్ళు కడిగేసుకొని వచ్చి పీట వాల్చుకొని కూచున్నాడు.

"అబ్బ ! చాలా బాగా కుదిరిందమ్మా ఇంకొంచెం వెయ్ !" కొసరి కొసరి తృప్తిగా తింటున్న భూషణాన్ని తృప్తిగా చూస్తూ వడ్డించ సాగింది రాజమ్మ

"ఇలా అయితే నేనే అంతా లాగించేస్తాను! కానీ ఇంక చాల్లే నువ్వు కూడ రుచి చూడు " అంటూ బలవంతంగా తల్లికి తినిపించాడు భూషణం

* * *

సన్నగా నవ్వుకుంటూ గతంలోంచి బయటపడి మరల వీధిలోకి వచ్చి ఎదురు చూడసాగింది రాజమ్మ

* * *

ఆ రోజు ఏదో పరీక్షా ఫలితాలు వచ్చి నట్లున్నాయి. అందరూ చుట్టూ మూగి ఆతృతగా పేపరులోకిచూస్తున్నారు.పాసయిన వారి మొహాలు కలువల్లా విచ్చుకుంటుంటే, తప్పినవారి మొహాలు తామరల్లా ముడుచుకు పోతున్నాయి.

ఆ దృశ్యం తదేకంగా చూస్తోందిరాజమ్మ.

"అమ్మా! నేను ఫస్ట్‌క్లాసులో పాసయ్యానమ్మా" గబగబా వచ్చిన భూషణం రాజమ్మ పాదాలనంటి నమస్కరించాడు

"నాకు తెలుసురా నువ్వు పాసవుతావని నువ్వు పాసవకపోతే ఇంకెవరు పాసవుతారు?" గబగబా లోనికి వెళ్ళి ఓ బెల్లంముక్క తెచ్చి నోట్లో పెట్టింది అమితానందంతో.

ఆ రోజంతా ఆ సంతోషాన్ని ఇరుగు పొరుగు వాళ్లతో పంచుకుంది.

అసలు ఆ రోజు నుంచే నిజమైనకష్టాలు ఆరంభమౌతాయని పాపమా అమ్మకేం తెలుసు?

"భూషణం! ఎలా అయితేనేం నిన్ను పట్టభద్రుని చేయాలన్న మీ నాన్న కోరిక నెరవేర్చగలిగాను. ఏ లోకానున్నా నీ విజయ వార్త తెలిసి తప్పక సంతోషిస్తార్రా."కంటికి అడ్డం పడుతున్న నీటి పొరని చీర చెఱగుతో ఒత్తుకొంది.

"అమ్మా! ఇన్నాళ్ల నీ కష్టం నేటికి ఫలించిందమ్మా.మన అదృష్టంకొద్దీ రిజల్సు పడిన పేపరులోనే కొన్ని ఖాళీల గురించి

అడ్వర్‌టైజ్ చేసారు. ఇప్పుడే వాటికి అప్లికేషన్స్ పెడతాను.''

గుండెలనిండా ఆశలు నింపుకొని మనసు లోనే ఎన్నో, ఎన్నెన్నో ఊహలల్లుకుంటున్న ఆ తల్లీకొడుకులు ఆ క్షణంలో తాము 'విధి చేతిలో కీలుబొమ్మ'లమని తాత్కాలికంగా మరచిపోయారు.

మరో నెలరోజులకు ఆ పోస్ట్‌కు 'కాల్ లెటర్' వచ్చింది. అపుడే ఉద్యోగం వచ్చేసి నట్లే గాలిలో తేలిపోసాగాడు భూషణం.

ఎంతైనా మొదటి 'కాల్ లెటర్' కదా ?

ఇంటర్వ్యూ డేట్ దగ్గరపడుతున్న కొలదీ భూషణంలో టెన్షన్ పెరుగుతోంది. ఈ లోగా ఎవరెవరి దగ్గర నుండో జనరల్ నాలెడ్జి పుస్తకాలు తెచ్చి తిరగేయ సాగాడు లైబ్రరీల్లో అక్కడ పేపర్లన్నీ 'ఔపోసన' పట్టేయసాగాడు.

మొత్తానికి ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.

రాజమ్మ అక్కడా, అక్కడా అప్పుచేసి ఇచ్చిన నూరు రూపాయలు పట్టుకొని, ఆ తల్లి దీవనలే 'ఉత్తర దక్షిణాలు'గా చేసుకొని కొండంత ఆశతో పయన మయ్యాడు భూషణం.

ఊహకీ వాస్తవానికీ ఎంతదూరం ?

అది ఈ దేశపు సగటు ఇంటర్వ్యూ! (ఫార్సు ?)

వాస్తవాన్ని పరికించగానే ఆశోపహతుడై నాడు భూషణం.

ఏవరినీ ఏమీచేయలేని నిస్సహాయతతో పైసా అంత మొహం చేసుకొని తిరుగు ప్రయాణ మయ్యాడు భూషణం మొట్ట మొదటిసారిగా ప్రభుత్వాన్ని నిందించుకుంటూ.

''పోనీరా ఇదికాకపోతె దీని బాబు లాంటి దింకో ఉద్యోగం వస్తుంది. నిరాశ చెందకు. ఒకరిద్దరిని చంపితేగానీ డాక్టరు కాలేనట్లే ఒకటి రెండు ఇంటర్వ్యూలకి వెళితేగానీ...''

* * *

'దబ్' మన్న చప్పుడుతో గతంలోంచి ఇహంలోకి వచ్చిన రాజమ్మ గబగబా ఇంట్లోకి వెళ్లింది.

పుస్తకాన్ని క్రిందకు తోసేసిన పిల్లి రాజమ్మ అలికిడికి పారిపోయింది.

క్రిందపడ్డ పుస్తకాన్ని తిరిగి యధా స్థానంలో పెట్టబోతుండ గా— అందులోంచి జారిపడిందో ఫోటో.

ఉద్యోగం వచ్చిందమ్మా !

భూషణం కాలేజీలో (క్రికెట్) ఆల్ రౌండర్‌గా ప్రైజ్ పుచ్చుకుంటున్నప్పటి ఫోటో అది.

''అత్తా! ఈ రోజు భూషణం విజృం భించి ఆడేసాడనుకో. చూస్తున్న వాళ్లంతా అకువ్వాలై పోతుంటే సునాయాసంగా 50 పరుగులు చేసి, బౌలింగుల్లో అవలీలగా 5 వికెట్లు తీసేటప్పటికి... ఇక చూసుకో ప్రిన్సిపాల్ దగ్గర నుండి విద్యార్థుల వరకూ అందరూ భూషణాన్ని ఆకాశానికెత్తేశా రనుకో. అలా చూస్తుండు వీడెప్పటికైనా 'కపిల్‌దేవ్'ని మించి పోకపోతే అడుగు.''

రాజు వర్ణిస్తుంటే అంతా తన కళ్లతో చూసినట్లే సంబరపడిపోతూ భూషణం భవిష్యత్తుని రంగుల్లో ఊహించుకోసాగింది.

* * *

''అత్తా.''

''ఊ.'' ఉలిక్కిపడి వర్తమానంలోకి వచ్చింది రాజమ్మ.

''ఏమిటత్తా అంత పరాకు. నాలుగు పిలుపులు పిలుస్తేగానీ పలకలేదు. ఇంతకూ భూషణం వచ్చాడా?''

''ఇంకా రాలేదు రాజూ, ఆ పైవాడి దయవల్ల ఉద్యోగ మయ్యింది ఇకఆ మూడు ముళ్లూ కూడా పడిపోతే...''

''ఆఁ... ఆఁ... ఆఁ... అన్ని కలలూ ఒకేసారి కనెయ్యకు మరి. కొంచెం దాచుకో. ఇంకో శుభవార్త – మనవాడ్ని అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్స్ ఏంపిక చేశారుట.''

''చాలా సంతోషం. అన్నట్లు ఈ పూట నువ్వు కూడ ఇక్కడే భోంచేయాలి సుమా.''

''అలాగే మరి బస్సొచ్చే టైమయ్యింది, వెళ్లి వాడ్ని తీసుకొస్తాను'' అంటూ బస్టాండ్ వైపు నడిచాడు రాజు.

రాజు వెళ్తున్నవైపే చూస్తున్న రాజమ్మ కళ్లలో భూషణం కదలాడాడు.

* * *

ఆ రోజు...ఆరుమాసాల క్రితం ...

భూషణం భోజనం చేస్తున్న సమయంలో –

పోస్ట్‌మేన్ ఓ 'కాల్ లెటర్' ఇచ్చి జారిపోతున్న ఆశను కొంచెం ఎగదోసి పోయాడు.

అప్పటికే 'ఉద్యోగాలవేట'లో విసిగి వేసారి పోయి దాదాపు అన్నీ 'బోగస్' అనీ,

విక్సేంజ్ లలో నమోదయిన అభ్యర్థుల కంటి తుడుపుకు ఆడతున్న నాటకాలనీ నిర్ణయాని కొచ్చేసిన భూషణం ఆ కార్డు వైపు కోపంగా చూసి ఎంగిలి చేత్తోనే చించేయడానికి ఉద్యుక్తుడయ్యాడు.

ఆ క్షణంలో రాజమ్మ కార్డును లాక్కోక పోతే అదిపాటికి ముక్కచెక్కలుగా మారిపోయేదే

"ఏమిటా భూషణం? రాకరాక ఒక అవకాశం వస్తే ఇలా..."

"హుఁ అవకాశం — ఇలాంటి 'అవకాశాలు' ఎన్నిటినో చూసి చూసి మొద్దుబారి పోయిందమ్మా మెదడు. నా తోటి వాళ్ళలో రంగడు వ్యవసాయం చేసి, కొండడు మూటలు మోసీ హాయిగా బతుకుతూ తల్లిదండ్రులను సుఖపెడుతుంటే, ఉన్న మడిచెక్కనీ 'హారతి'గా చేసుకొని సంపాదించిన ఈ 'ముష్టి డిగ్రీ'తో అటు వ్యవసాయం చేయలేక ఇటు మూటలు మోయలేక పాతిక సంవత్సరాలు మీదపడ్డా ఇంకా నీ రెక్కల కష్టం మీద బతుకుతున్న నాకు ఇంకెందుకమ్మా ఈ బోడి అవకాశాలు?" ఆవేశం అతని ప్రతి మాటలోనూ ద్యోతకమవుతున్నది.

"బాబూ భూషణం ఏమిటా నువ్వనేది? ఇంత చదువూ చదివిన నువ్వనవలసిన మాటలేనా అవి"

"నువ్విలా పగలనక రాత్రనక రెక్కలు ముక్కలు చేసుకుంటుంటే, ఏమీ చాతకాని వాడిలా ఇంట్లో కూచొని ...." పెల్లుబుకుతున్న దుఃఖం మాటని పూర్తి చేయనివ్వలేదు.

"మన రాతెలా వుంటే అలా జరుగుతుందిరా? ఈ ఒక్క అవకాశం 'వినియోగించుకో, లే" అంటూ పైటకొంగుతో భూషణం కన్నీళ్ళు ఒత్తింది.

* * *

ఎప్పటిలాగే ఇంటర్వ్యూకి వెళ్ళాడు భూషణం.

అదికూడా నిరాశనే మిగిల్చింది.

వింతో ఆశతో తను 'తెచ్చే శుభవార్త' కోసం ఎదురు చూస్తున్న తల్లి అతని ఊహాపథంలో మెరిసింది ఆ ఊహను భరించ లేనట్లుగా గట్టిగా తలవిదిలించాడు.

"అమ్మా" బాధగా అరచి క్రిందకు చూసాడు.

తనరక్తంతో తడిసి తనవైపే పరిహాసంగా చూస్తుందో తుప్పు పట్టిన మేకు. వంగి దాన్ని తీసి పైడు కాలువలోకి విసిరేసాడు కసిగా కాలినుండి రక్తం ధారగా కారుతోంది. ఒకసారి చుట్టూ చూసాడు. ఎదురుగా ఓ ప్రైవేట్ క్లినిక్ ఉంది.

సందేహిస్తూనే రోడ్డుదాటి క్లినిక్ లోకి అడుగుపెట్టాడు. డాక్టర్ చూచి కంపౌండర్ చే డ్రస్సింగ్ చేయించాడు. అతరువాత ప్రిస్క్రిప్షన్ వ్రాస్తూ —

"ఈ ఎ. టి. ఎస్. ఇంజక్షన్ త్వరగా తీసుకోండి. అసలే తుప్పు పట్టిన మేకంటున్నారు. అశ్రద్ధచేస్తే సెప్టిక్ అయి కాలే తీసేయాల్సి వస్తుంది." అని ప్రిస్క్రిప్షన్ భూషణం చేతిలో పెట్టాడు

డాక్టర్ మాటలు భూషణంలో పుట్టెడు దుఃఖాన్నీ, ఎనలేని సంతోషాన్నీ ఒకేసారి కలిగించాయి.

రెండ్రోజుల క్రితం రాజు చూపించిన "అడ్వర్టైజ్ మెంట్" కళ్ళలో కదులాడుతూ ఆశల చిగుళ్ళు పూయిస్తూంది.

వెంటనే ఒక నిశ్చయానికి వచ్చాడు.

నెమ్మదిగా క్లినిక్ నుండి వెలుపలికి వచ్చి ప్రిస్క్రిప్షన్ ను ముక్కలుగాచేసి రోడ్డుమీదకు విసిరేసాడు.

అప్పుడే అటుగా వస్తున్న వాహనం క్రింద పడి నలిగి పోయాయాముక్కలు.

* * *

ఆరోజు రాజమ్మ జీవితంలో ఎన్నడూ చవి చూడని విషాదం పలికించిన రోజు.

వారం రోజుల కితం —

ఇంటర్వ్యూకని వెళ్ళిన భూషణం ఇంకా రాలేదేమిటా? అని కళ్ళలో ఒత్తులు వేసుకొని ఎదురుచూస్తున్న ఆ క్షణంలో అశని పాతంలా వచ్చిందో ఉత్తరం.

అమ్మా,

ఖాళీ చేతులతో మొహం వేలాడేసుకొని వచ్చి నిన్ను నిరాశ పరచలేను. ఒకవేళ ఉద్యోగం రాకపోతే............???

ఇట్లు


భూషణం.

ఉన్నది మూడు వాక్యాలే అయినా మూడు జన్మలకి సరిపడా విషాదాన్ని నింపాయి రాజమ్మలో.

కాలచక్రంలో ఎన్నెన్నో మార్పులతో ఆరు మాసాలు మురిగి పోయాయి.

మానసిక వ్యథతో కృంగిపోయిన రాజమ్మకు కంటి చూపుబాగా మందగించింది.

ఆ రోజు ఎటువంటి ఉత్తరమైతే ఆమెను విషాదంలోకి నెట్టిందో, మళ్ళీ ఈ రోజు అటువంటిదే ఇంకో ఉత్తరం ఆమెలో ఆశల



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

ఫలశ్రుతి

మనలో చాలమంది రామాయణాన్నీ, భగవద్గీతను పారాయణ చేస్తూ ఉంటారు. ఇది వారి నిత్యకృత్యాలలో ఒకటిగాఉంటుంది. వాటి మహాత్మ్యం వల్లనే వాటికి ఎంతో ప్రాధాన్యం లభించింది. ఆ పారాయణ వల్ల ఎన్నో మేళ్ళు, శుభాలు కలుగుతాయని మన వారి దృఢ విశ్వాసం. ఆ విధంగానే పురాణాలకున్నూ ప్రాముఖ్యం ఉన్నది. పురాణాలలో ఎన్నో గాథలు— నీతులను, క్షేత్ర, తీర్థ మహాత్మ్యాలను, దేవతల ప్రాభవాన్నీ తెలిపేవి ఉంటాయి. ఆయా గాథల చివర – ''దీనిని విన్నవారికి, చదివిన వారికీ, చెప్పిన వారికీ సమస్త పాపాలూ నశించి, గొప్ప పుణ్యం లభిస్తుందనీ, వారి జీవితం సంతోషమయంగా ఉంటుందనీ 'ఫలశ్రుతి' చెప్పబడుతూ ఉంటుంది

ఎన్నో ఘోర కార్యాలు చేసి, పాపాలు మూటకట్టుకొన్న దుర్మార్గులు, దురాచారపరులు, ఆయా క్షేత్రాలను చూచినా,ఆయా తీర్థాలలో స్నానం చేసినా – ఆ పాతకాలన్నీ నశించి, వారు భగవదనుగ్రహానికి పాత్రులు కాగలరనీ, ఎంతో గౌరవం పొందగలరనీ, ఆయా క్షేత్ర మహాత్మ్యాలలోనూ, తీర్థ మహాత్మ్యాలలోనూ చెప్పబడి ఉంటుంది. దానిని బట్టి ఎట్టి ఘోరకృత్యాలు చేసినా, ఒక్కసారి ఆ క్షేత్రానికి పోయి, తీర్థంలో మునిగి, ఆ పాతకాలను పోగొట్టుకొనవచ్చునని కొందరు భ్రాంతిపడవచ్చును. ఆ గాథలు ఆయా క్షేత్ర, తీర్థాలు ప్రాశస్త్యాన్ని తెలుపుటకు చెప్పినవని మాత్రమేనని గ్రహించాలి. ఆయా చోట్లకుపోతే, మనస్సు ప్రశాంతిని పొంది, తాను చేసిన పాపాలకు పశ్చాత్తాపపడి తన ప్రవర్తనను మార్చుకొని ఉత్తమ మార్గంలో ప్రవర్తించగలరనే సంకల్పంతోనే ఆ విధంగా చెప్పబడినట్లు గ్రహించాలి. అంతేకాని, అన్యాయకార్యాలు చేస్తూ, తీర్థాలలో మునిగి, దేవతల దర్శనం చేసుకుని, ఆ పాపాలు పోగొట్టుకొనవచ్చుననీ, మళ్ళీ అట్టి పాపాలు ఆచరించినా క్షేత్రాలకు పోయి పాప పరిహారం చేసుకోవచ్చుననీ తలుస్తూ, జీవితంలో మార్పులేని వారి పాపాలు పాపాలుగానే ఉండిపోతాయి. వాటికి పరిహారమనేదిఉండదు. మానవులలో సత్ప్రవర్తనను నెలకొల్పడానికే యిట్టి ఫలశ్రుతులు చెప్పబడినవని మాత్రం గ్రహించాలి ●

మొగ్గలు తొడిగి ఆనందపు ఫలాలు నింపింది

అమ్మా ,

నాకు ఉద్యోగం దొరికింది. వచ్చే 13వ తేదీన మన ఊరు వస్తున్నాను.

'భూషణం'

బాధలబరువుతో కృంగిపోతున్న రాజమ్మలో ఆ ఉత్తరం 'చిరునవ్వు' మాత్రం తెప్పించ గలిగింది.

* * *

''టక్ ......టక్ ...... టక్...... ? దూరంగా వినిపిస్తున్న కర్రల చప్పుడుకు వర్తమానంలోకి వచ్చిన రాజమ్మ అటువైపు దృష్టి సారించింది.

''టక్..... టక్......'' క్రమంగా శబ్దం దగ్గరౌతోంది ఓ వ్యక్తి చంకల్లో కర్రల ఊతతో తనవైపే వస్తున్నాడు.

పరీక్షగా అటువైపు చూడసాగింది. రాజమ్మ.

ఆ వ్యక్తి తిన్నగా వచ్చి రాజమ్మ దగ్గరగా నిల్చున్నాడు.

''ఎవరు కావాలి బాబూ ? '' ప్రశ్నించ

ఉద్యోగం వచ్చిందమ్మా !

బోతగా 'స్కైలాబ్' మీద పడబోతున్నట్లుగా తృళ్ళిపడింది

''భూషణం...... '' పిలుపు కాదది ఆర్త(ర్త) నాదం.

''..... ....''

''ఏమిటిరా... యిది... ఏమైందిరా ?''

'' ఉద్యోగం వచ్చిందమ్మా '' అదే అన్నిటికీ సమాధానం అన్నట్లుగా నెమ్మదిగా చెప్పాడు.

''రా బాబూ కూచో'' అంటూ పాత కుర్చీని వేసి జాగ్రత్తగా కూచుండ బెట్టింది. అయితే ఆమె కళ్లు మాత్రం వర్షిస్తూనే ఉన్నాయి.

''చెప్పరా......ఏమైందో వివరంగా చెప్పరా...... ?

''చెప్పడానికేముందమ్మా ? ఈ 'అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం' లో కొంత మంది రికమండేషన్ కేండడేట్లు లేని 'చెముడు, వగైరా' ఇత్యాదులు నటించి ఉద్యోగాలు సంపాదిస్తే, ఏ రికమెండేషన్ లేని నేను ఉన్నకాలు.........''


''భూషణం'' 'ఇదీ' అని చెప్పలేని కేక వేశాడు అపుడే బస్టాండ్ నుంచి సరాసరి అక్కడకు వచ్చిన రాజు.

''... .....ఎంతపని చేసావురా ? నువ్వు ......బలవంతంగా......చేజేతులా...... ఇలా అవుతావనుకుంటే అసలు నీకా అడ్వర్ టైజ్ మెంట్ చూపే వాడినే కానురా'' తల కొట్టుకుంటూ కంపిత స్వరంతో అన్నాడు రాజు.

''..........''

''భూషణం! అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్స్ కి మనజిల్లా తరఫున నిన్ను ఎంపిక చేస్తార్రా.'' దాదాపుగా ఏడ్చేస్తూ అన్నాడు రాజు

''బట్, యిట్ ఈజ్ టూ లేట్. అంతేరా మనం కోరుకున్నపుడు దూరంగా ఉండి మురిపిస్తాయి. తీరా అవి మనల్ని కోరుకునే సమయానికి మనం వాటికి అందనంత పారిపోతాం. ఏమిటో జీవితం ? '' నిర్లిప్తంగా అన్నాడు భూషణం శూన్యంలోకిచూస్తూ. ★


The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును
1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు: శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్ కొల్లం-కేరళ

(గత సంచిక తరువాయి)

కళ్లలో కెంపులు పొదిగినట్లు ఎర్రగా వింతగా మెరుస్తున్నాయి సాహిత్య నయనాలు. ముఖం దేదీప్యమానంగా సంతోషంతో వెలిగిపోతోంది. చేతుల్లో కరిగిపోతున్నంత తేలిగ్గా వుంది. మానసోద్వేగం వూపేస్తుంటే —

"లౌవ్ మి. రవీ లౌ మి నిన్నెంతగా కోరుకుంటున్నానో నీకు తెలియదు. ఐ వాంట్ యు ఐ వాంట్ యు" మనస్సు, శరీరంలోని కోరిక కళ్లల్లో ప్రతిఫలించింది — విల్లులా వంగి — ఇంద్రధనస్సులా ఆకర్షిస్తోంది ఇంద్రధనస్సు నేలపై ఆనినచోట — నిధి దొరుకుతుందంటారు. ఈ ఇంద్రధనస్సువల్ల తనకెంత ప్రెషర్ — సుఖం దొరుకుతుందో వూహించగలడు — కోరికతో వణికి పోయాడు తీయని బాధ ముల్లులా గుచ్చుకుంది. మరో క్షణం సాహిత్యను పట్టుకుంటే తను తట్టుకోలేడని తెలుసు — గబుక్కున వదిలేసి — టెంప్టేషన్ తరుముకు వస్తున్నట్లు పరుగులాంటి నడకతో వెళ్లిపోయాడు.

*   *   *

సంధ్య చిక్కనడి చీకటి ముసురుకోవటం— లైట్లు వెలగడం, ఏదీ గుర్తించే స్థితిలో లేదు సాహిత్య


పనిపిల్ల ఒకటి, రెండు, మూడుసార్లు భోజనానికి రమ్మని పిలవటం వినలేదు మంచంపై ఎప్పుడు ఎలా వచ్చి పడుకుందో తెలియదు

చల్లగాలి వచ్చి చెంపను తాకినట్లు రవిచంద్ర అధరాల స్పర్శ పెదాలపై— ఉన్నట్టుగా వుంది ఆ స్పర్శ తనెక్కడికో తీసుకు వెళుతూంది

తన ప్రేమకు రెక్కలు వచ్చాయి శరీరం దూది పింజంలాగా గాలిలో తేలిపోతున్నట్లుంది ఆ స్పర్శ మాధుర్యం తలుచుకుంటేనే మనసంతా పుల్లాసమవుతుంది ఎప్పుడు తెలవారుతుందా? ఎప్పుడు రవిని చూస్తానా అని క్షణం ఓ యుగంగా ఆ రాత్రి కష్టంగా గడిపింది

*   *   *

గాడి తప్పిన రవిచంద్ర మనస్సు అల్లకల్లోలంగ వుంది శరీరం ఇంకా వేడిగా వుంది ఈ తాపం



చల్లారేది లక్ష్మి దగ్గరే అని తెలిసి నేరుగా ఇంటికి చేరుకున్నాడు

ఇంటి ముంగిట చిన్న తోటలో తను మామూలుగా కూర్చునే బోగన్‌విల్లా గొడుగు క్రింద కూచుని తన కొరకే నిరీక్షిస్తున్న లక్ష్మిని చూడగానే అప్రయత్నంగా కళ్ళలో నీళ్ళు నిలిచాయి

భర్తను చూడగానే లేచి చిరునవ్వుతో ఎదురేగినది చంద్రుని రాకతో అప్పుడే విచ్చుకుంటున్న కలువలా తెల్లని దుస్తుల్లో వుంది లక్ష్మి

నిశితంగా తనవైపే రవిచంద్ర చూస్తుంటే సిగ్గుసిగ్గుగా రెప్పలు కొట్టుకున్నాయి కొన్నాళ్ళ నుండి రవిచంద్ర తనను కొత్తగా తరచి తరచి చూస్తున్నాడనుకుంటే కొత్తగా సిగ్గు తనలో మొగ్గలు తొడిగింది

మురిపెంగా భర్త చెయ్యి వుచ్చుకుని లోపలికి నడిచింది

"నా ప్రత్యర్థి ఎక్కడా కనుపించడే?"

"వాళ్ల ఫ్రెండ్ ఇంటికి బర్త్‌డే పార్టీకి వెళ్లాడు"

"ఇప్పుడే వాడికి పార్టీలు, ఫ్రెండ్స్ కాస్త పెద్దయితే చేతికి చిక్కుతాడా?"

"మీరు చిక్కారు కదా!" అంటూ నవ్వి "ఏమిటి వళ్లు వేడిగా వుంది బట్టలు మార్చుకోండి కాఫీ తెస్తాను" అని వెళ్లబోతుంటే

ఇప్పుడు నాకు కావలసింది కాఫీ కాదు నీవు నీవు లక్ష్మి" అంటూ రెండు చేతుల్లో ఎత్తుకుని పడక గదిలోకి వెళుతుంటే కళ్లు విప్పారించి భర్త వైపు చూసింది.

సాహిత్య తన చేతుల్లో ప్రేమాతిశయంతో వణకటం గుర్తుకువచ్చి — వూపిరి బిగపట్టి — కళ్లు మూసుకుని లక్ష్మి అధరాలను అందుకున్నాడు

రవిచంద్ర ఆగలేనట్లు కొత్త పెళ్లికొడుకులా తొందరపడుతూ తడబడుతూ వుంటే, ఆత్రంగ తనను ఆక్రమించుకుంటూ వుంటే కించిత్ ఆశ్చర్యం వేసింది అతను తన వుద్రేకానికి సిగ్గు పడుతున్నట్లుగా లక్ష్మి గుండెల్లో ముఖాన్ని దాచుకున్నాడు అతని గుండె సందడి తనకు తెలుస్తూంది ఆ గుండె వేగం వారి మొదటి రాత్రిళ్లు గుర్తుకు వచ్చి, భర్త తలను ఇంకా గట్టిగా అదుముకుంది

"లక్ష్మి! గుండె లయ తప్పుతుందేమోనని భయంగా వుంది" తనలో తాను పలుకుతున్నట్లు అన్నాడు పిచ్చిగా భర్త ప్రేమలో మునిగిపోయిన లక్ష్మి భర్త మాటలను అర్థం చేసుకోలేక ప్రేమలో కరిగిపోయింది

ప్రియమైన భార్యతో సుఖించి — శరీరం — మనస్సు — ఆత్మ — తృప్తి చెందినట్లు ప్రశాంతంగ ఆదమరచి నిద్రపోయాడు రవిచంద్ర

*   *   *

రవిచంద్ర ఆఫీసుకి వచ్చాడు సీట్లో సాహిత్య లేదు రోజూలాగే ఎదురుచూస్తూ వచ్చాడు ఈ రోజు సాహిత్యను జ్ఞాపకాల నుంచి తీసేసుకోవాలని నిన్న జరిగినట్లు ఇక జరగకూడదని— ఉభయులకు శ్రేయస్కరము కాదని, సాహిత్యకు చెప్పాలని తీర్మానించుకున్నాడు సాహిత్య కనపడకపోతే ఏదో బాధ తీరినట్లనిపించి తేలిగ్గా ఆఫీసు గదిలోనికి వచ్చాడు

హైదరాబాద్ పనులమీద వచ్చిన అభిమానులు, సాహితీ బంధువులు రవిచంద్రకు ఫోన్‌లో లేక ఆఫీసుకు వచ్చో చూసి, కుశల ప్రశ్నల తరువాత లోకాభిరామాయణం తప్పనిసరిగ సాహిత్యంపై చర్చలు జరుగుతాయి కొత్తగావచ్చిన పుస్తకాలపై విమర్శ కాస్తో కూస్తో గాసిప్ కూడా దొర్లుతుంది, ఆఫీసులోనే అన్ని సత్కారాలు జరుగుతాయి పని ఉన్నా ఇలాంటి అవకాశాలు వచ్చినపుడు పదిమందిని కూడేసి, ఎవరి అభిప్రాయాలు ఏమిటో తెలుసుకుంటూ ఉంటాడు

ఆ మధ్య వస్తున్న సీరియల్స్‌లో (తక్కిన పత్రికలల్లో) ఏది బాగా పేలిందో ఎందుకు పేలిందో చెప్పుకుంటారు రాజకీయాలు, కొంతమంది వచ్చినపుడు బూతు మాటలు కూడా వినిపిస్తుంటాయి. 'తమస్వి'ని ప్రముఖ రచయిత్రి వచ్చాడు అతని వేషధారణ చూస్తేనే కవో—రచయితో అనిపిస్తూంది కుశల ప్రశ్నలు జరిగాక "ఏం వ్రాస్తున్నారు" అని అడిగాడు రవిచంద్ర "మీకు తెలుసుకద నేను ఎప్పుడు వ్రాస్తూంటానని, అదే నా ఉద్యోగమని" అని తమస్విని నవ్వాడు "సీరియల్స్ అన్ని బుక్ అయిపోయాయా, నాకేమయినా ఛాన్స్ ఇస్తారా," "84 వరకున్నాయి" "కాని మంచి నవల ఉంటె ఇవ్వండి మీరు బాగా వ్రాస్తారు, అంటె నవలగా చదువుకోవడానికి బాగుంటుంది సీరియల్ అంటె ఎలా ఉండాలో

జరిగిన కథ—6 : రవిచంద్ర 'రచన' వార మాస పత్రికలో మేనేజింగ్ ఎడిటర్‌గా పనిచేస్తుంటాడు అతను ప్రముఖ రచయిత కూడా ఫారిన్‌లో ఎం. బి ఎ చేసివచ్చినా అతనికున్న సాహిత్యాభిమానంతో ఈ పని చేస్తుంటాడు అతను సాహిత్య ఇచ్చిన కవరులోని సారాంశం చదివి ఆశ్చర్యపోతాడు తనకు పి ఎ. గా చేరిన సాహిత్య టెంప్టేషన్ నుండి తప్పించుకోడానికి, రచయితలను ఇంటర్వ్యూ చేయడానికి ఆమెను పంపాలనుకుంటాడు రవిచంద్ర కమలను తోడుగా తీసుకొని రచయితలు ఎక్కడ వుంటే అక్కడికి వెళ్లి ఇంటర్వ్యూ చేసి రమ్మంటాడు సాహిత్యను రవిచంద్ర వీళ్ళిద్దరికీ తోడుగా గోపీ కూడా వెళ్తాడు అనుకోకుండా కలిసిన చిట్టారెడ్డిని ఇంటర్వ్యూ చేసి తమకు కావల్సిన సమాచారం రాబట్టుకొంటారు తన అభిమాన రచయిత రవిచంద్రను ఎంతగానో ప్రేమించి ఆరాధిస్తున్న సాహిత్య అతనికి పెళ్లయిందనీ, ఓ కొడుక్కి తండ్రి అనీ అతని ద్వారానే తెలుసుకొని విలపించిపోతుంది. రవిచంద్ర భార్య లక్ష్మి, కొడుకు కిరణ్‌లతో సంసారాన్ని ఆనందంగానే సాగిస్తుంటాడు. తన గురించిన సమాచారం తెలిసిన తర్వాత ఇక డ్యూటీకి రాదనుకొన్న సాహిత్య ఎప్పటిలా ఆఫీస్‌కు రావడం, ఇంకా నిన్ను ప్రేమిస్తున్నాననడం రవిచంద్రకు ఆశ్చర్యాన్ని, ఆమెపై ప్రేమను కలిగిస్తాయి సాహిత్య తను పనిచేసే పత్రిక ప్రొప్రయిటర్ గోపాల్‌రావ్ కూతురని ఆయన ద్వారానే తెలుసుకొంటాడు రవిచంద్ర రవిచంద్రపై వున్న ప్రేమకొద్దీ తన సర్వస్వాన్ని అతనికి అర్పించడానికి సిద్ధపడిన సాహిత్యను వెడగొట్టడం అతనికి ఇష్టంలేదు.



తెలుసుగా, ఏ వారానికి ఆ వారం సస్పెన్స్‌తో పాఠకులకు ఉత్కంఠ కలిగిస్తూ మరో వారం కొరకు ఎదురుచూసేలాగ ఉండాలి అలాంటి నవల ఒకటి వ్రాసి ఇవ్వండి' అని రవిచంద్ర నవ్వుతూ 'గోపి'ని రమ్మని చెప్పాడు, పోస్ట్ తెచ్చిన అటెండర్‌తో గోపి వచ్చాడు, నోట్‌బుక్ పెన్ పట్టుకుని —

"రచయిత్రి తమస్విని దగ్గిర ఇంటర్వ్యూ తీసుకో గోపీ" అంటూ పకపక నవ్వుతూ అన్నాడు గోపి నవ్వుతూ — "నేను రచయితలనే ఇంటర్వ్యూ చేస్తూన్న, రచయిత్రులను సాహిత్య చేస్తుంది" అంటూ తలుపుకున్న అద్దం కిటికీలోనుంచి చూస్తూ సాహిత్యను రమ్మని సైగచేస్తూ పిలిచాడు తలుపు తీసుకుని వచ్చిన సాహిత్యను యథాలాపంగ చూశాడు. అంతవరకు నిర్లిప్తంగ ఉన్న మనసుకు వెంటనే రియాక్షన్ కలిగింది. పల్స్ రేటు ఎక్కువయినట్లు తెలుస్తూనే ఉంది ఈ రోజు ఎన్నడూ లేనంత ఆకర్షణగా అలంకరించుకుంది క్రొత్తనగలు మెరుస్తూన్నాయో, లేక ఆమె మెరుస్తూందో చెప్పటం కష్టం రవిచంద్ర అలాగే ఊపిరి బిగపట్టేశాడు తదేకంగా 'తమస్వి'ని కూడా కళ్ళార్పకుండా అలాగే చూస్తున్నాడు రవిచంద్ర మెలమెల్లగా ఊపిరి వదిలాడు ఎలాంటి మగవాడైనా చివరికి ప్రవరాఖ్యుడి లాంటివాడైనా— ఈ అమ్మాయి బాగుందె, (మంచి మనసుతోటె) అని చూస్తాడు ఇక సామాన్య మయిన మగవాళ్ళ సంగతి చెప్పపనిలేదు

"అమ్మాయ్! నిన్ను చూస్తుంటే నాకు ఒక మంచికథ వ్రాయాలనిపిస్తుంది" అని పెద్దవాడయిన రాజారాంగారు అంటారు—ఇక గోపీలాంటి కుర్రకారు వాళ్ళ ఆనందాన్ని, హర్షాన్ని చూపులతోనే చెప్పేస్తుంటారు. "సాహిత్యగారు వీరు తమస్విని— (ప్రముఖ రచయిత్రి) వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు మన ఆఫీసుకు వచ్చారు ఇంటర్వ్యూ ప్రారంభిస్తారా" అన్నాడు

'తమస్వినా' ఆయన కళ్ళద్దాలలోంచి కళ్ళు చూస్తూ అంది "ఇంతవరకు మీరు రచయిత్రి అనే అనుకుంటున్నాను ఎక్కడా మీ నవలలపై కూడ మీరు రచయిత అని వ్రాయలేదు," ప్రక్క కుర్చీలో కూర్చుంటూ అంది తమస్విని నవ్వుతూ "అలా అనుకునే నా నవలలు ఆదరిస్తున్నారు. పబ్లిషర్స్ ప్రచురిస్తున్నారు నేను వ్రాసుకుందామన్నా మా పబ్లిషర్స్ వప్పుకోరు. ఈ కాలం రచయిత్రులది కదా," "అలా అని పాఠకులను భ్రమలో పెట్టడం న్యాయం కాదు రచన బాగుంటె అది ఎవ్వరు వ్రాసినా బాగుంది అంటారు ఆదరిస్తారు" సాహిత్య తన అభిప్రాయం చెప్పింది "రవిచంద్ర గారు రచయిత కదా మరి మగ పేరు ఉన్నా ఎంతో అభిమానిస్తున్నారు"

"ఆయన్ను చూడండి — ఆ అందం, చదువు, దర్పం, వయస్సు — ఏ ఆడపిల్ల అయినా ఇట్టే ఇష్టపడుతుంది రచయితకు అంతకంటె మరో క్వాలిఫికేషన్ అవసరంలేదు అందరూ రవిచంద్ర లాగ చలామణీ కాలేరు కదా! ఇంత ఎందుకు నా స్నేహితుడు ఎన్నో రచనలు చేశాడు పబ్లిషర్స్‌ను కలుసుకున్నాడు కాని లాభం లేకపోయింది. 'ముందు సీరియల్స్‌గా వస్తేకాని నవలలుగా ప్రచురించము కాస్త కూస్త పేరుండాలి. మా సరుకు అమ్ముడు పోవాలంటె' అని చెప్పారు పంపిన పత్రికవాళ్ళు తిరగ్గొట్టారు చివరికి విసుగొచ్చి ఆడపేరు ధరించాడు తిరగ్గొట్టినవాళ్ళే ఆ కథలు వేసుకున్నారు రెండు మూడు సంవత్సరాలలో కొత్తనుంచి వర్ధమాన, ప్రముఖ రచయిత్రిగా వెలిగిపోయాడు అంతా పేరులోనే ఉంది ఆడ పేరులోనే ఉంది పాఠకులే — మగ రచయిత్రులను సృష్టించారు అంతే

"ఇప్పుడు వస్తున్న సాహిత్యానికి పాఠకులే బాధ్యులు అంటారా? పాఠకులనుబట్టి ఇలాంటి సాహిత్యం సృష్టింపబడుతోంది, అంటారు"

'అవునంటాను సామాజిక చిత్రణ — ప్రతిబింబించే ఉపన్యాసాలు ఎవ్వరు చదువుతున్నారండి — 'ఇవి మానేసి ప్రేమ కథలు పట్టుకరండి' అని మా

పబ్లిషర్ చెప్పాడు ఊహాడోలికల్లో, కమ్మని కలల్లో తేలిపోవటం ఈనాటి యువ పాఠకులకు ఇష్టం కారు, బంగళా ఉన్న ఆరడుగుల హీరో ఉన్న ప్రేమ కథలు చదివి ఈనాటి యువతరం చెడిపోయింది ప్రేమ కథలు వ్రాసి పాఠకులను తప్పుదోవ పట్టిస్తున్నారు ఒక అబ్బాయి ఒక అమ్మాయి చుట్టూ తిరిగే కథ అదీ ఒక సాహిత్యమేనా అని దుయ్యబట్టుతూ—వాస్తవానికి దగ్గర ఉన్నట్లు—సమస్యలను తీసుకుని సంఘాన్ని ఉద్ధరిద్దామనుకున్న మాబోంట్లు ఎక్కడ ఉన్నాం గొర్రెకు బెత్తెడు తోకలా మంచిగ వ్రాస్తారు అని మీరన్నమాటే మాకు మిగిలింది ప్రఖ్యాతి గాంచలేదు నాలుగు డబ్బులు సంపాయించలేదు మార్కెట్‌లో మా పుస్తకాలు హాటుకేక్స్‌లాగ అమ్ముడుపోవటం లేదు దీనికి కారణం పాఠకులు కాదా! క్షుద్ర సాహిత్యం కాని, ప్రేమ సాహిత్యం కాని ఏది రావాలన్నా, వస్తున్నదానికి పాఠకుల ప్రోత్సాహమే కారణం'' అని తమస్విని ఊపిరి పీల్చుకున్నాడు

''ఒకనాడు డిటెక్టివ్ నవలాయుగం అయింది పోయింది ప్రేమ కథల తరం వచ్చింది అదీ పోతోంది ఇప్పుడు మంత్రాలు, తంత్రాలు, దెయ్యాలు, చేతబడులు, హ్రీం క్రీం లాంటివి భయం గొలిపె రచనలు, కథలు పాఠకులు ఇష్టపడుతున్నారు ఒకవైపు దుయ్యబడుతూ, సాహిత్యం దెయ్యాలపాలయ్యిందని అంటూన్నారు వేదికలపై చర్చిస్తూన్నారు కాని ప్రముఖ పత్రికలన్నీ అలాంటి రచనలు వేసుకుంటున్నాయి పాఠకుల ప్రోత్సాహంను

జీవితం


నేనేడుస్తే (నా)
జననం!
మీరేడుస్తే (నా)
మరణం!
కాదామరి (నా) జీవితం
శోకహతం ఆద్యంతం!

— వీయస్సెస్పీ కవిత

రాగాగ్ని

బట్టి పత్రిక సర్క్యులేషన్ పెరుగుతూంది రచయితలు కూర్చుని చక చక అలాంటి నవలలు తయారుచేస్తున్నారు చేతకానివాళ్ళు గోలపెడుతూనే ఉన్నారు మనలో మన మాట ప్రేమ కథలు వ్రాయటం చెప్పినంత సులువుకాదు ప్రేమికుల హృదయాంతరాల్లోకి చొచ్చుకుపోయి—హావభావాలు—వేదన — అద్దంలో చూచినంత స్పష్టంగ చిత్రించినంత చక్కగా, తియ్యగా, వూరిస్తూ — చెప్పేలాంటి నైపుణ్యం ఉండాలి అందరూ వ్రాయలేరు ఒకరి మాట ఎందుకు నేను ప్రేమ కథలు అందంగా వ్రాయలేను'' అంటూ తమస్వినిగారు నవ్వారు అందంగా ఆయన మాట్లాడుతోంటె వినసొంపుగా ఉంది మంచి వక్త చాలా మంచిగ వ్రాయగలిగినా సరిగ్గా మాట్లాడలేరు కొంతమంది చక్కగ, సరళంగ మాట్లాడలేరు కొంతమంది అలా అలా మాట్లాడడం కూడా ఒక కళే అని సాహిత్య అనుకుంది అంతలో సంస్థ ఫొటోగ్రాఫర్ వచ్చాడు తమస్విని ఫోటో తీయడానికి ''ఫోటో వద్దండి వేయించుకోవడం ఇష్టం ఉండదు నా బొమ్మ సరిగ్గా లేకపోతే పాఠకుడు ఇలాంటి బోడి కథలా వ్రాసేది అని తిరగ్గొట్టే ప్రమాదం ఉందని'' అన్నాడు అందరూ నవ్వారు

ఆ రోజంతా సాహిత్య చర్చలో కాలం ఇట్టే గడచిపోయింది ఐదు గంటలకు ఆఫీసు కట్టేసి బయట పడ్డారు కృత్రిమమయిన ఫాన్‌గాలి నుంచి బయటపడి దేవుడిచ్చిన గాలిని శ్వాసకోశాల నిండుగా పీల్చుకుని మెల్లగా వదులుతూ— కారును మెల్లగా పోనిస్తుంటే, బస్టాండుకు కాస్త దూరంలో నులుచుని లిఫ్టుకొరకు బొటనవ్రేలు చూపిస్తున్నా అమ్మాయిలవేపు ఆశ్చర్యంగా చూశాడు కాని ఆపలేదు మన పిల్లలు కూడా నేర్చుకుంటున్నారన్న మాట ఇక హైదరాబాదు బాగుపడినట్లే— లిఫ్టు అడగడం ఇవ్వడంలో తప్పులేదు, లేనిపోని కాంప్లికేషన్స్ కదా 'మనవాళ్ళందరు శ్రీరామచంద్రులు కారు కదా' అని తనతో తాను నవ్వుకుంటూ పోతూంటె — అల్లంత దూరంలో సాహిత్య కనుపించింది తనకు తెలియకుండానే కాలు బ్రేకును నొక్కింది ప్రక్కన వెళ్ళి కారు ఆగింది సాహిత్య



వచ్చి ప్రక్కన కూర్చుంది కారు రయ్‌మని దూసుకు పోతోంది

సాహిత్య చెయ్యి రవిచంద్ర తొడపై పడింది మృదులాంగుళాలతో మెత్తగా నొక్కింది ఆ స్పర్శతో నరాలు చివ్వు మన్నాయి కలువమొగ్గలాంటి బిగువయిన కండరాల స్పర్శ అరచేతులో గుచ్చుకుందనే జ్ఞాపకం రాగా ఆ తరుణీమణి అధరాల తియ్యదనం రుచి చూడాలనిపించింది ఏకాంతం ఎక్కడో దొరుకు తుంది ఆకాశంలోకి ఎగిరిపోవాలా ? భూమి చివర దాకా . పోవాల ఎంత ఎత్తు ఎంత దూరం పోవాలి ఆ అందం చూడాలంటె ? మరి ఎంత దూరం అయినా ఎంత ప్రమాదం అయినా పోవలసిందే సాహిత్య ఆ క్షణంలో కలిగించిన టెంప్టేషన్ అలాంటిది సాహిత్య కళ్ళలోకి చూస్తూ కుంకుమ భరిణె లాంటి నోటిని అందుకున్నాడు సాహిత్య గుండెలపై చెయ్యివేసి—పట్టులా ఉన్న ఆ సౌందర్యాన్ని తడుముతున్నంతసేపు భార్యగాని, పరువు మర్యాద — తండ్రిగా తన బాధ్యత ఏది గుర్తుకు రాలేదు క్రొత్తగా విప్పసారా తాగినవాడివలె సాహిత్య ఎదపై మత్తుగా, మత్తిలిపోయాడు రవిచంద్ర నవతరం స్త్రీ చాలా తెలివిగలది పొట్టి తెలివే కాదు తెగువ గలది కూడా మగవాడి తొడమీద చెయ్యి వేస్తే లొంగిపోతాడని, ఎలా ఎక్కడ వత్తాలో, ఎందాకా వత్తాలో, ఎందాక ఎక్కడపట్టి ఉంచాలో, ఎంతవరకు ప్రదర్శించాలో, ఎంతవరకు దాచుకోవాలో తెలుసు రుచి చూపించినట్లు చూపించి ఎలా ఊరించాలో తెలుసు ఇలాంటి విషయాల్లో తెలివి మారిపోయింది ప్రాక్టికల్‌గా తెలియకపోయినా పుస్తక పరిజ్ఞానం మెండు ఇప్పుడు నేర్పిస్తె నేర్చుకుని చేసే స్టేజి దాటిపోయింది

కాలం కదిలిపోతున్నది రవిచంద్ర, సాహిత్య ప్రేమనే రెక్కలు తగిలించుకుని ఎక్కడెక్కడికో ఎగిరిపోతున్నారు గువ్వల్లా గుబురుల్లో దాక్కుంటారు పకుల్లా చెట్లపై ఉంటారు చేపల్లా నీటిలో ఈదుతూ ఉంటారు ప్రేమపక్షుల్లా ముక్కు ముక్కు, మూతి మూతి రాచుకుంటూ గట్టునే నీలి నీడల్లా కలిసిపోతారు ఒక రోజు గండిపేట, మరో రోజు హుస్సేన్ సాగర్, ఆ మరునాడు యాదగిరిగుట్ట, జూలాజికల్ పార్కు, గుడులు, గోపురాలు చెయ్యి చెయ్యి పట్టుకుని తిరిగారు రవిచంద్ర రచయిత, కవి కూడా—'రవి గాంచనిచోట కవిగాంచున్' అని సాహిత్య గుప్త సౌందర్యాన్ని ఏమిటో చూడాలనుకునేవాడు స్పర్శానుభూతి పరాకాష్ఠ పొందినపుడు — శరీరం మెలికలు తిరిగిపోతుంది సాహిత్య వలువల్లోపలి సౌందర్యాన్ని కన్నుల నిండుగా చూడాలన్న కోరిక రోజు రోజుకు మరింత ఎక్కువ అవుతోంది

సాహిత్య తనను ఎంతగా ప్రేమిస్తుందో, ఎంతగ కావాలనుకుంటుందో తెలుసు అందుకే మరీ బాధగా ఉంది ప్రేమించిన స్త్రీ ఏది కావాలో తెలిసి ఇవ్వలేక, ఇచ్చినా తీసుకోలేని స్థితి గుండె పట్టేసిన బాధ

బాధ నరాలు పిండేస్తుంటే — పిడికిలి బిగుసుకు—ఒక్కొక్కసారి సాహిత్య అతని గుండెల్లో ముఖం దాచుకొని వెక్కివెక్కి ఏడ్చేది అతనిలో లీనం కాలేక, దూరం భరించలేక శరీరం ఎదురుతిరిగింది "రవీ, ఈ బాధ నేను భరంచలేను నన్ను చంపేయ్, రవీ" అంటూ—రవి చొక్కా పట్టుకుని— ఏడుస్తూ చింపేసింది

రవిచంద్రకి ఆరోజు పిచ్చిపట్టినట్లే ఉంది ఆఫీసులో ఉండలేకపోయాడు ఫ్యాక్టరీకి వెళ్ళినా మనసు నిలువలేదు చివరికి లక్ష్మి ఒడిలో వచ్చి వాలేడు సాహిత్య రగిలింపజేసిన కోరిక పడగ లేత్తగా, సాహిత్యను కాటు వేయలేక లక్ష్మిని పిచ్చిగా రేప్ చేసినట్లే నలిపేసేవాడు చివరికి అలసిపోయి యుద్ధభూమిలో ఓడిపోయిన సైనికుడిలా పడిపోయే వాడు లక్ష్మి, రవిచంద్ర రోజు రోజుకు క్రొత్త వాడిలా ప్రవర్తించినా ఆ ప్రవర్తనకు వేరే అర్థం చేసుకోలేక భర్తకు అనుగుణంగా— భర్త చేతిలో మైనపు ముద్ద అయిపోతుంది భర్త సంతోషం, ఇష్టం కన్నా తనకు కావలసింది ఏమి లేదుకద అని తృప్తిపడేది రవిచంద్రపై ఉన్న ప్రేమలో అతని తప్పులు ఏవి కనిపించేవి కావు అదంతా తనపై కోరిక, ప్రేమ, పిచ్చి కాముకుడు అని విస్తుపోతుంది

'లక్ష్మి' ప్రేమ, మమకారాలు చవిచూసినప్పుడు 'అనురాగవతిని మోసం చేస్తున్నాను లక్ష్మి ప్రేమించినంత తను ఆమెకు తన ప్రేమను పంచి ఇవ్వలేదు తన ప్రేమలో సాహిత్య ఛాయ ఉంది ఆ ఛాయను లక్ష్మి గుర్తించలేదు తాను లక్ష్మికి ద్రోహం చేస్తున్నాడు' అని మనస్సు గద్దించేది ! లక్ష్మి సమక్షంలో గిల్టీగా ఫీల్ అయ్యేవాడు ఈ ప్రేమలో పవిత్రత, దైవత్వం ఉంది ఆ ప్రేమ సరైనది కాదు— శాశ్వతమూ కాదు— ఈ ప్రేమ స్వర్గాన్ని చేరుస్తుంది ఆ ప్రేమ వేదనతో మరణానికి దారి తీస్తుంది తనకూ, అటు సాహిత్యకూ మంచిది కాదని తెలుసూ సాహిత్యకు చెప్పి 'ఈ ప్రేమకు స్వస్తి చెప్పాలి ఈ ప్రేమ జీవితాలతో ఆడుకోక ముందే, ఆపేయటం ఉభయులకు శ్రేయస్కరం ఇక సాహిత్యను చూడకూడదు మాట్లాడకూడదు ఆమెను పంపేయాలి లేదా తనయినా వెళ్ళిపోవాలి ' అని కృతనిశ్చయుడై ఆ రోజు ఇంటినుంచి వెళ్లాడు కాని

సాహిత్య ఎదురై నవ్వగానే నాదస్వరానికి కట్టుబడిన నాగరాజులా తేలికగా ఆమె అందానికి లొంగిపోతాడు లక్ష్మితో తృప్తి చెంది, లక్ష్మిలో ఏం తక్కువయిందని, సాహిత్య ప్రేమలో పడ్డాడు— అని ప్రశ్నించుకున్నాడు సాహిత్య కనుసన్నల్లో కరిగిపోతూ 'దారి గుంటలో కుక్కలా ఉంది తన బ్రతుకు' అని తలుస్తూ తన బలహీనతకు బలం ఉందాని నవ్వుకుంటాడు రవిచంద్ర పెళ్ళయిన వాడి ప్రేమ ఎంతవరకు పోతుంది ఎక్కడ ఆగుతుందో తెలియదు ప్రేమను కాలానికి వదిలేసి అలా గడిపేస్తున్నాడు **(ఇంకా వుంది)**

ప్రేమికుల మర్రి!

పశ్చిమ జర్మనీలో ఒక వింత మర్రిచెట్టు ఉంది దీనిని ప్రేమికుల మర్రి అంటారు గత 90 సంవత్సరాలుగా ఈ మర్రిచెట్టు ప్రేమికులను కలిపి దంపతులని చేస్తున్నది

ఈ చెట్టు అడ్రసుకు రోజూ కొన్ని ఉత్తరాలు వస్తుంటాయి పోస్టుమన్ వాటిని జాగ్రత్తగా చెట్టు తొర్రలో ఉంచుతాడు జంటలని వెదుక్కునేవారు వాటిని చదివి ఆసక్తికరమైన వారితో ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రారంభిస్తారు 1891 లో, అడవి కాపలాదారు కుమార్తె ఒకర్ని ప్రేమించి ప్రేమలేఖలను అందించడానికి దీనిని రహస్య స్థావరంగా ఉపయోగించింది ఆ తరువాత ఆమె తండ్రికీ సంగతి తెలిసి, ప్రేమను ఆమోదించి ఆ చెట్టుకిందనే వివాహం చేశాడు అప్పటినుండి ఆ చెట్టు ప్రేమికుల మర్రిగా మారింది

వారఫలం

10-12-1982 శుక్రవారం మొదలు
16-12-1982 గురువారం వరకు

♈ మేషం: ధనాదాయ మున్నది అన్ని విధాలా మేలు చేకూరుటకు ముఖ్య గ్రహాలు సహాయపడ మన్నవి వ్యాపారంలో తప్పని సరిగా కొన్ని మార్పులు చేయవలసి రావచ్చు రాజకీయంగా మేలున్నది స్త్రీలకు ఆనందం అధికారం పెరగటం రాజకీయంగా మేలు చేకూరుట సంభవం

♉ వృషభం: మివలన మేలు పొందినవారు మీసలహాల మూలాన బాగుపడినవారు, మీకు సమయాన ఆదుకోనున్నారు. ఆదాయవ్యయాలు సమంగా ఉండగలవు కోర్టు కచేరీ వ్యవహారాలలో మీకు అనుకూలత సంభవించ గలదు స్త్రీలకు నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి శుభకార్య వ్యవహారాలు ఫలిస్తాయి

♊ మిథునం: బంధువులు యింటికి రానున్నారు అధిక వ్యయం భరించ వలసిన పరిస్థితు లుంటాయి అప్పులు వసూలు కాకుండటం వలనొప్పిగా ఉంటుంది అధికారుల ఆగ్రహానికి గురికావలసిన పరిస్థితు లుంటాయి జాగ్రత్త! స్త్రీలకు: హటాత్తుగా ప్రయాణాలు తగలటం, అధిక వ్యయం చెప్పదగిన అంశాలు

♋ కర్కాటకం: మీ నిజాయితీ ప్రశంసింప బడుతుంది పట్టుదలను నలుగురూ మెచ్చుకొంటారు సమలందు మీకు గల వాక్చక్యం ప్రశంసనీయం సాహిత్య రంగంలో మీరు చేయి తిరిగిన వారైతే సదవకాశాలు లభించే మార్గ మున్నది స్త్రీలకు: ఉద్యోగంలో పెంపు అధికారంలో అభివృద్ధి లాభదాయకమైన సౌఖ్యం అనుభవంగా తెలిపికొంటారు

♌ సింహం: నాలుగు రంగాలలో మేలున్నది అప్రయత్నంగా ధనాదాయ మున్నది. చాలకాలంగా నిలచిన పనులు, క్రమంగా అనుకూలంగా పరిణమించ గలవు ఆర్థికంగా బాగుండే వారం తలచని తలంపుగా నూతన వ్యవహారాలలో కొందరు సౌఖ్యం కలిగించుకోవటం కూడా గమనింప దగిన అంశమే స్త్రీలకు: కళాప్రతి అతిశయించటం ఉద్యోగ ప్రయత్నాలు కొందరకు ఫలించటం ఫలించటం గమనించ గలరు.

♍ కన్య: అధికారుల మూలంగా పనులు కావలసి యుండెను సుకరంగా జరిగిపోతాయి ఆదాయం అంది అవసరాలు తీరటం గమనించ గలరు పనులు సక్రమంగా నెరవేరటం కూడా ఈవారం విశేషంగానే గ్రహించాలి.

♎ తుల: అనవసరమైన ఖర్చులు పైన పడుతాయి ఉద్యోగంలో తప్పులు చేసారనే నెపం ఏదో కనిపిస్తుంది నూతన వస్తు సేకరణకు అవకాశ ముంటుంది విద్యా వైజ్ఞానిక రంగాలలో కొందరకు సదవకాశాలు లభింప నున్నాయి. స్త్రీలకు వస్తువాహన సౌకర్యం కించిత్తు ఆదాయం 'ఆకాశవాణి' లాంటి సంస్థల నుండ వర్తమానాలు రావటం గమనింప దగిన అంశాలు ఆరోగ్య లోపంలేదు

♏ వృశ్చికం: జాయింటు వ్యాపార మయితే ఎంతో జాగరూకత వహించాలి పది మందితో కొందరకు పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి అమూల్య వస్తు సేకరణకు కొందరకు అవకాశ మున్నది దూర బంధువుల నుండి శుభ వర్తమానం అందనున్నది స్త్రీలకు అప్రయత్నంగా ధనాదాయం, అవసరాలు తీరిపోవటం గమనింప దగిన అంశాలు

♐ ధనుస్సు: హోదా అతిశయింప గలదు మాటకు మన్నన లభించే వారం చాల కాలంగా జరుగ లేదను కొన్న ఒకానొక విషయం సులభంగా జరిగి పోతుంది వ్యాపార వ్యవహారాలందు మీకు అనుకూలత చేకూరగల వారం శ్రద్ధాసక్తులతో ఉద్యోగ వృత్తులు చూచుకోవాలి స్త్రీలకు: ఆదాయం, గౌరవం, పత్రికా గౌరవానికి అనుకూలం

♑ మకరం. అధికారుల వలన జరుగ వలసిన పనులు సక్రమంగా నెరవేర నున్నవి భూములను గూర్చిన సమస్యలు ఒక రేవునకు రాగలవు సంతానాన్ని గూర్చి వారి అభివృద్ధిని గూర్చి చేసే ప్రయత్నాలు సఫలీకృతంకా గలవు స్త్రీలకు నగలో, నూతన వస్త్రాలో, కొనుగోలు చేయగల సమయం కళా సాహిత్య రంగాలలో అనుకూల వారమే

♒ కుంభం ఆశించిన ఆదాయం, శుభ కార్యాల విషయంగా అనుకూల వార్తలు వినటం, కార్మిక రంగాన మేలు నూతన వార్తా శ్రవణం, బంధు వర్గీయుల మూలంగా సర్వాను కూలత చేకూరగల వారం స్త్రీలకు: ఉద్యోగ ప్రయత్నాలు చేసికొనే వారికి అనుకూలత చేకూర గలదు ఆరోగ్య భాగ్యమున్నది

♓ మీనం గమనించండి అన్నివిధాలా అనుకూల వారం 'ఆకాశవాణి' లాంటి సంస్థలనుండి సదవకాశాలు లభింపగలవు సంగీతంలో, నటనలో, రచనా విధానంలో అనుభవం గలవారికి సర్వానుకూలత చేకూరగల వారం నూతన మిత్రులు చేరనున్నారు స్త్రీలకు గృహకృత్యాల హడావుడి వైజ్ఞానిక రంగంలో ప్రగతి సాధన చెప్పదగిన అంశాలు, గ్రహించాలి



భేతాళుడు మరచిన మరో కథ

'రాధ'

(గత సంచిక తరువాయి)

"మిస్ పామర్ హృదయంలో కుడిప్రక్క రక్తనాళాలు బాగా దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది ఏంజియోగ్రామ్ చూస్తుంటే మీరు చేసిన రక్తపు పరీక్షల్లో ఏమైనా కనిపించిందా ?" కరోనరీ ఏంజియోగ్రామ్ రిపోర్ట్‌లు చూపిస్తూ అడిగాడు డాక్టర్ లాయిడ్

"బ్లడ్ కొలెస్ట్రాల్ నార్మల్‌గానే వుంది. వాళ్ళ కుటుంబంలో కూడా ఎవరికీ హైపర్ లిపిడీమియాల వంటి జబ్బులు వున్నట్లు కనిపించటంలేదు "

"అయితే డాక్టర్ హెండర్సన్ ఏమంటు న్నాడు ?"

"ఆ అమ్మాయి ఎక్కువగా స్మోక్ చేస్తుంది అదే కారణం అయివుండొచ్చు అంటాడు "

"కమాన్ డాక్టర్ రాజేష్ డు యు బిలీవ్ ఆల్ దట్ "

"వెల్ సిఫిలిస్ లాంటి ప్రాబ్లమ్స్ వున్నాయేమోనని ఆ పరీక్షలు కూడా చేశాం మరి "

"షి ఈజ్ క్లియర్ ఐ హోప్ "

"అఫ్‌కోర్స్ షి ఈజ్ "

"నేను చెప్తాను వినండి యిదొక రకమైన కంజెనైటల్ ప్రాబ్లమ్ అయ్ థింక్ వుయ్ హేవ్ టు డు సమ్ కైండ్ ఆఫ్ బై పాస్ ఆపరేషన్ ఏమంటారు మీరు "

"డాక్టర్ హెండర్సన్‌తో మాట్లాడ్డాను" అన్నాను నెమ్మదిగా

మా బాస్ ఆశ్చర్యపడ్డాడు అనుకున్నానేకాని నేను చెప్పింది విని అంత గట్టిగా నవ్వుతాడని మాత్రం వూహించలేదు

"అయ్ డోంట్ బిలీవ్ యిట్ అయితే నీ ఒపీనియన్ ఏమిటి" అంటూ ఎదురు ప్రశ్న వేశాడు డాక్టర్ హెండర్సన్

"ఆపరేషన్ తప్పదనుకుంటాను" అన్నాను

"అయ్ హేట్ యిట్ అంత అందమైన అమ్మాయిని అన్ని బాధలకి గురిచేయటం భావ్యమే నంటావా ?" అన్నాడు హెండర్సన్ ఏదో ఆలోచిస్తూ

"ఆ జబ్బుకి నొప్పి పుట్టించని మందు ఏదైనా వుంటే నేనూ ఆనందిస్తాను మరి" అన్నాను

"ఐనో ఐనో"

"తెరీసా పామర్‌కి ఈ విషయం చెప్పమంటారా అయితే"

"నోనో అయ్ విల్ టెల్ హెర్ అది నాకు వదిలేసేయ్" డాక్టర్ హెండర్సన్ పరాకుగా పలుకుతూ పట్టేపట్టి అడుగులు వేశాడు వార్డ్‌వేపు

*　　*　　*

"మీరు వస్తారు అనుకున్నాను ఆ పెద్ద మనిషిని పంపించారేమిటి మహాశయా" సాయంత్రం వార్డ్ రౌండ్స్‌లో చూడటానికి వెళ్తే నిలదీసి అడిగింది తెరీసా పామర్ నాడైనా చూడనీయకుండా

"ఓ అయామ్ సారీ ఐ వజ్ రేదర్ బిజీ"

"ఆహా ఏమిటో అంత పని"

"ఈ హాస్పిటల్‌లో చాలామంది పేషెంట్లు వున్నారన్న సంగతి మర్చిపోకండి మరి" చిరునవ్వుతో చిన్నగా కొట్టిపారేశాను

"నా అంత మంచి అమ్మాయిలు వున్నారా వాళ్ళలో ఎవరైనా"

"వున్నారంటేనో"

"ఆ మాట వేరే చెప్పాలా ఆ వాలకమే చెప్తోంది" మూతి ముడుచుకుంది మాటలతో కొట్టిపారేయలేక

"మై గాడ్"

"లేకపోతే ఏ అడవిలోనో దారితప్పిన తుమ్మెదలా ఈ వార్డ్‌లో పడేసిన ఈ భౌతికకాయం చుట్టూ అందరిలా మీరు కూడా ప్రదక్షిణాలు చేసి వుండే వారేమో"

"ఎందుకట"

క్షణకాలం కళ్ళల్లో కళ్ళుపెట్టి రెప్పలు రెపరెపలాడించింది చిలిపిగా

"ముందు ఈ విషయం చెప్పండి మీ యిండియన్ డాక్టర్లు అందరూ యింత మంచిగా ముద్దుగా వుండగాలేంది మా దేశపు డాక్టర్లు ఎందుకు అలా అతికీ అతకనట్లు మాట్లాడ్తారు అంటీ అంటనట్లు ప్రవర్తిస్తారు నాకు అసలు అర్థం కావటంలేదు" అంది తెరీసా తన మామూలు ధోరణి నుంచి లోకంపోకడ వైపు మనసు మరలిస్తూ—

"ఏముంది చాలా సింపుల్ బ్రతుకు

భేతాళుడు మరచిన మరో కథ

తెరువుకోరి పరాయి దేశాలు పట్టాం మేము, వున్న వుద్యోగాల్లో తృప్తిలేక దేశాలుపట్టి పారిపోతున్నారు మీ వాళ్ళు అదీ తేడా కొత్త అనే వింత ముందు పాత అనేది ఎప్పుడూ రోత పుట్టిస్తూ వుంటుంది మరి"

"అలాగా అయితే మీకు యింతవరకూ కనిపించిన ఆ వింతలూ విడ్డూరాలు ఏమిటంట"

"అవేనా అబ్బో చెప్పాలంటే చాలా పెద్ద లిస్ట్ వుంది మరి అయినా మీకు తెలీదా ఏమిటి అంతా కళ్ళముందే కనిపిస్తుంటేను"

"కనిపించేదంతా నిజమని నమ్మేటంత మూర్ఖులు కాదు ఆంగ్లేయులు" అంది దర్పంగా

"బహుశా మీకు తెలిసివుండకపోవచ్చు కనిపించని దాన్నికూడా నిజమని నమ్మించేటంత తెలివైనవాళ్ళు మరి మీ పెద్దలు"

"ఐ డోంట్ నో ఆల్ దట్ కాని మీ దేశంలో ఎంతోమంది యింకెన్నెన్నో జబ్బులతో బాధపడ్తుంటే వాళ్ళని గాలికి వదిలేసి మీలాంటి తెలివైన కుర్ర డాక్టర్లు ఇలా పైదేశాలు రావడంలో అర్థం ఏమిటంట ఇక్కడ జీవితం జల్సాగా గడపవచ్చునని కదూ ?"

"మీ వాళ్ళకి తేనెలో ఏం లోటు వచ్చిందని అమృతం వెదుక్కుంటూ భారతదేశం వచ్చి అన్ని వందల సంవత్సరాలు మాతో సేవలు, సౌకర్యాలు అందుకున్నారు ఆ రోజుల్లో"

"అమృతం తేనెకంటే మధురంగా వుంటుం దంటే దానికోసమే ప్రాకులాడటంలో తప్పులేదనుకుంటాను"

"మా విషయంలో కూడా అలాగే అనుకుని సర్దిపుచ్చుకోవచ్చుగా ఏమైనా ప్రస్తావన వచ్చింది కాబట్టి చెప్తున్నాను నేను ఎవరినైనా ముందు భారతీయుడ్ని అయితే దేశం వదిలి పరాయి దేశాలు పట్టింది నా దేశంమీద నాకున్న ప్రేమ సన్నగిల్లి కాదు, నా దేశం నన్ను పోషించలేకపోయిందనీ కాదు నువ్వు యిందాక అన్నట్లు అమృతం మధురంగా వుంటుందని దానికోసం ప్రాకులాడటానికి అంతకంటేకాదు అదో పెద్దకథ మాటల్లో చెప్తే అర్థంకాదు అందరికీ"

"ఎందుకట్టా అంతపెద్ద వుపన్యాసం ఏపిల్ పండు దొంగ ఎవరంటే జేబులు తడుముకున్నాడట వెనుకటికి ఒకడు నీలాగే"

వెన్నెల్లో మల్లెల్లా చిలిపి నవ్వులు చిందిస్తూ కోరిక తీరా చూసింది నా కళ్ళల్లోకి

ఆ చూపుల్లో భాషలు మాటలకి అందేవికావు ఆ చూపుల్లో కలయిక ఒక చెప్పలేని అనుభవం ఏ కవీ వర్ణించలేని అనుభూతి అది

రసవత్తరంగా సాగుతోన్న జీవిత చిత్రాల్ని చూసి ఆనందించాల్సిందేకాని అందులో ఒక మరపురాని పాత్రని పోషించాలనుకోటం అవివేకమే అవుతుందని నాకు బాగా తెలుసు అయినా ఒక సాధారణమైన ప్రేక్షకుడిలా వుండలేకపోయాను ఆ మధుర ఘట్టాల్లో మనసారా లీనమైపోయాను ముచ్చటైన తెరీసా చూపుల్లో మైమరచిపోతూ

"ఆల్ రైట్" చూపులు లిప్పుకుని నన్ను నేను నిల్రదొక్కుకుంటూ — "మీతో ఓ ముఖ్యవిషయం చెప్పటానికి వచ్చాను" అన్నాను నెమ్మదిగా

"అంతేకాని నేను రమ్మన్నానని మాత్రం రాలేదు అవునా ?"

"పోనీ అందుకే వచ్చాను అనుకోకూడదూ ?"

"ఓ కె అన్నీ అనుకోటంలోనే ఆనందం వుంటుందని మీరు అనుకుంటుంటే నేను మాత్రం ఎందుకు తాపత్రయపడాలి నాకు దక్కని వాళ్ళ కోసం" ఆమె మాటలకంటే చూపులు పదునుగా గ్రుచ్చుకున్నాయి మనసుకి ఎక్కడో మారుమూల అతి సున్నితమైనచోట

"యింతకీ మీరు చెప్పబోయేది ఏమిటో నాకు తెలుసుకాని మీరు ఏమీ వర్రీ అవ్వకండి ఆపరేషన్ చేయాలట కదా ఈ పసిడి గుండెలమీద" ఎత్తైన హృదయాన్ని వ్రేళ్ళతో నొక్కి చూపుతూ నిట్టూర్పులేక నవ్వింది పిరికిగా

"అయామ్ సారీ" అన్నాను జాలిగా యింకేమి చెప్పాలో తోచక.

"డోంట్ బి సిల్లీ డాక్టర్ రాజేష్ నేను ఏమైనా పసిపాపను అనుకున్నారా ఆమాత్రం అర్థం చేసుకోగలను మహాశయా ఆ జీసస్ దయవలన నాకు నా అనేవాళ్ళు ఎవరూ లేకపోయినా అవసరానికి వుపయోగపడటానికి చిన్న మెదడు మాత్రం వుంది మీ బాస్ కూడా తెగ వర్రీ అయిపోయాడు యిందాక ఆ విషయం చెప్తూ ఆ ఆ ఆగండి" నా నోరు మూయించింది కట్టిపడేసే కొంటెచూపులతో

"మీరేం చెప్పక్కర్లేదు నాకు అంతా తెలుసు ఓ కె ఆపరేషన్ అంటే చాలా పెద్ద విషయమే అందులో గుండెలమీద ఆపరేషన్ అంటే చావు బ్రతుకులతో చెలగాటమే, అదీ కాదనటంలేదు అయితే మాత్రం తల బాదుకుని ఏడిస్తే ఎవరికి మాత్రం వరిగేది ఏముంటుంది చెప్పండి చూడండి నేను పుట్టగానే తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్నాను నా తల్లి నవమాసాలు నా భారాన్ని కడుపులో ఎలా మోసిందో ఆ భగవంతుడికే తెలియాలికాని నా శరీరాన్ని మాత్రం ఓ చర్చి గుమ్మంలో కనిపారేసి కోట్లాది జీవుల్లో కలిసిపోయింది నోరులేని జంతువులా ఆ వుత్తమ యిల్లాలు ఎక్కడుందో ఏమిటో ఆ పరమాత్ముడికి కూడా తెలిసివుండదు దేముడికి మాత్రం యింకో పని లేదా ఏమిటి యిలాంటివన్నీ పట్టించుకుంటూ కూర్చోటానికి పుట్టినప్పుడే నాకు నోరు వుండివుంటే ఏంచేసి వుండేదాన్నో తెలుసా నువ్వు నా తల్లివేనా ? నువ్వు చేస్తున్న పని క్షమించరానిది, ప్లీజ్ అలాంటి పాపానికి తలపెట్టి, నన్ను అనాథను చేయకు అని అందరికీ వినిపించేలా అరిచి చెప్పివుండేదాన్నేమో అంతటి మహాత్మురాలు బ్రతిమలాడితే మాత్రం మనసు మార్చుకుని వుండేదంటారా ఏమైతేనేమి నా బ్రతుకు మాత్రం గూడులో వదిలిన గ్రుడ్డులా అయ్యింది


చట్టూ వున్నవాళ్ళు జాలితో చూస్తుంటే ఈ తనువు వంచకి వానకీ తట్టుకుని యింతవరకూ నిలబడగలిగింది అందుకే ఈ శరీరంమీద నాకు ఏ మాత్రం మోజులేదు ప్రాణభీతి అంతకంటే లేదు



కోల్గేట్ తాలూకు నమ్మకమైన ఫార్ములా మీ నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా వుండేలా చేస్తుంది..
మీ పళ్లు ఆరోగ్యంగా, దృఢంగా వుండేలా చేస్తుంది.

ఎలాగో చూడండి:


మీ పళ్లలో ఇరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి


కోల్గేట్‌లోని అద్వితీయమైన శక్తి గల నురుగు లోతుగా చొచ్చుకుపోయి, హానికరమైన ఆహారపు తునకలనీ, సూక్ష్మజీవులనీ తొలగిస్తుంది


ఫలితం ఆత్మవిశ్వాసాన్నిచ్చే తాజా శ్వాస, దంతక్షయం నుంచి రక్షణ, ఆరోగ్యమైన గట్టి పళ్లు

గుర్తుంచుకోండి, ప్రతిసారీ భోజనం కాగానే కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో పళ్లు బ్రష్ చేసుకోండి నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీ కెంతో నచ్చుతుంది!

GK&E B82 86 TL

నేను చచ్చిపోతే బాధపడేవారు ఎవరూ లేరు కాని నేను బ్రతికినంత కాలం నన్నుచూసి సంబరపడే వాళ్ళు మాత్రం చాలామంది వున్నారు మరి మీకు తెలుసుగా ఆ సంగతి సారీ ఈ స్వీయచరిత్రతో మీకు తలనొప్పి తెప్పిస్తున్నట్లున్నాను కదూ ''

''నో నో ''

వున్నట్టుండి ఎవరో తలుపు తోసుకుని రూమ్‌లోకి వచ్చిన శబ్దం అయింది

నేను వులిక్కిపడ్డాను

నర్స్ పార్కర్ మా వైపు పట్టిపట్టిచూస్తూ ''హల్లో డాక్టర్ ఈ రోజు ఓవర్ టైమ్ చేస్తున్నావా ఏమిటి కొంపతీసి టైమ్ అయిదు దాటింది మరి'' అంది వెటకారంగా నవ్వుతూ

''వృత్తిరీత్యా డబ్బులు యివ్వకపోయినా ఒకోసారి ఓవర్‌టైమ్ చేయాల్సివస్తుంది మరి మనిషి బాగోగులు చూసేవాళ్ళకి అదేమీ కొత్తకాదు తప్పు అంతకంటే కాదనుకుంటాను'' అన్నాను కాస్త కటువుగా ముఖంమీద రవ్వంత చిరునవ్వు అద్దు పెట్టుకుంటూ

''అంతేకదా అయితే ఫర్వాలేదు యిఫ్ యు డోంట్ మైండ్ తెరీసా పల్స్, బి పి చూడాలి '' పదునైన మాటల్లో ఏదో తెలియని ఓర్వలేనితనం వెళ్ళగక్కుకుంటూ తన పని చేసుకు పోయింది నర్స్ పార్కర్

అలాంటి పరిస్థితుల్లో మనిషి ఏ దేశానికి చెందినా మనసులో అనుమానం కలగటంలో ఆశ్చర్యం వుండదేమో ?

''అయితే ఏమనుకుంటున్నారు మీరు నా గురించి ముఖమాట పడక్కర్లేదు మహాశయా వున్నమాట చెప్పండి సంతోషిస్తాను'' మళ్లీ మొదలు పెట్టింది తెరీసా తన చిలిపి ధోరణిలో

''సారీ మీ వెనుక యింత విషాద గాథ వుందంటే నేనేకాదు ఎవరూ నమ్మరు రియల్లీ'' అన్నాను

''కమాన్ డోంట్ బి సిల్లీ డాక్టర్ విషాదమా పాడా జీవితాన్ని మచ్చిక చేసుకుంటూ ఆనందాన్ని ఆస్వాదించడం ఒక్కటే నాకు తెలుసు పిరికి మంత్రాలు పిచ్చి సానుభూతులూ ఈ వంటికి పడవు అవంటే ఎలర్జీ మహాశయా ఏం చేయమంటారు ''

తెరీసా మాటలు ఆలకించటం నా వంతు అయింది

'వోంట్ యు కిస్ మి ''

కదిలేముందు మాటల్తో మళ్ళీ కట్టిపారేసింది

''మనసులోని భీతికి మనిషి బాధలకీ మంచి మందు ఏమిటో తెలుసా ?'' అంటూ కవ్వింపు చూపులతో మనసుని చిత్తుచేసింది ఆ వయ్యారిభామ

''నాకు తెలుసు ''

ఎవరో మంత్రించినట్లు యాంత్రికంగా ముందుకు వంగి మృదువుగా చుంబించాను విచ్చిన మందారంలా ఆకర్షిస్తున్న ఆ చూడామణి పెదవుల్ని తెరీసా తన్మయత్వంతో కళ్ళు మూసుకుంటే సిగ్గు పడటం నా వంతు అయింది

* * *

మర్నాడు ఆపరేషన్‌కి వెళ్తుందనగా వార్డ్ రౌండ్స్ చేస్తూ తెరీసా రూమ్‌కి వచ్చాం

''డోంట్ గెట్ స్కేర్డ్ ఆపరేషన్ అంతా బాగా జరుగుతుంది అయ్ ప్రామిస్'' అంటూ చేయి పట్టుకుని నిమిరాడు డాక్టర్ హెండర్‌సన్

''భయమా ! భయం ఎందుకు మీలాంటి డాక్టర్ల చేతుల్లోపడ్డాక ఎలాంటి ప్రాణికయినా వున్న భయం పోతుందనుకుంటాను'' అంది హుషారుగా

''ఎందుకట ''

''మీరంతా గుప్పిటలో ప్రాణాన్ని కూడా గట్టిగా బిగించి పట్టుకోగల సమర్థులు కాబట్టి '


''మై గుడ్‌నెస్ '' హెండర్‌సన్ కొట్టి పారేసినట్లు నవ్వాడు బిగ్గరగా


''రియల్లీ యు ఆర్ ఎ గ్రేట్ డాక్టర్ ''

ఆమె కంఠం వణికింది

''కమాన్ మై డియర్ ఈ మాత్రం దానికే నువ్వు మమ్మల్ని అంతగా పొగడాల్సిన పనిలేదు టేక్ యిట్ ఈజీ విత్ యు'' అన్నాడు డాక్టర్ హెండర్‌సన్, తెరీసా రెండు భుజాలమీద చేతులు వేసి ఆప్యాయంగా నొక్కుతూ

''మనిషికి కావలసింది మందు ఒక్కటేకాదు మమత మమకారం కూడా ఎంతో అవసరం సానుభూతి చూపిస్తే సరిపోదు బాధని అర్థం చేసుకొనే సహృదయం కూడా వుండాలి మందులిచ్చేవాడు ఒక్కడే డాక్టర్ కాదు అభిమానం అనురాగం పంచేవాడుకూడా డాక్టరే మీ మందులు తగ్గించలేని ఎన్నో బాధల్ని ఓ మంచి మనసు ఓ మంచిమాట యిట్టే తగ్గించగలవు ''





ఆ మాటలంటూ తెరీసా ఘాటిగా నావైపు చూడటం డాక్టర్ హెండర్‌సన్ కంట పడకపోలేదు

"దేర్ యు ఆర్ ఆ పొగడ్తలన్నీ నీకే అనుకుంటాను" హెండర్‌సన్ తన మాటలకి విలువ లేని నవ్వు ఒకటి పల్చటి కాగితంమీద పేపర్ వెయిట్‌లా బరువు పెట్టాడు

ఆ అనుకోని మలుపులో నన్ను నేను నిల(దొక్కుకోలేక చైతన్యంలేని శిల్పమే అయ్యాను

* * *

తెరీసా గుండెలమీద ఆపరేషన్ సవ్యంగానే జరిగింది

"అదృష్టవంతురాలు" అంది సిస్టర్ జోన్స్

"మనం చేయవలసింది చేశాం ఎవరి అదృష్టం ఎలా వుందో ఎవరికి తెలుసు " డాక్టర్ హెండర్‌సన్ గంభీరంగా అన్నాడు

నేను కించిత్తు ఆశ్చర్యపడ్డాను అతని వాలకం చూసి

హెండర్‌సన్ అంతవరకూ ఎప్పుడూ ఏ విషయం లోనూ ఎవరినీ నిరుత్సాహపరచటంగాని చిన్నబుచ్చటం గాని నేను చూడలేదుమరి

"ఈ ఆపరేషన్ అంటే మీకు అంత నమ్మకం లేనట్లుందే" సిస్టర్ జోన్స్ మాటలు విసిరింది

"ఒకరి నమ్మకాల గురించి యింకొకరు పట్టించుకోటం పిచ్చితనం ఆలోచించటం అంత కంటే అవివేకం ఏమైనా ఫలితం కోసం ఎదురు చూడటం తప్పించి (పాకులాడితే లాభంలేదు సిస్టర్" అన్నాడు డాక్టర్ హెండర్‌సన్ ఆవేశంగా

"అలా అని వున్న ఆశ చంపుకోటంలో అర్థం వుండదనుకుంటాను " సిస్టర్ జోన్స్ పౌరుషంతో మాటలు పొడిగించింది

"(ప్రస్తుతానికి అంతా బాగానే వుందికదా వై షుడ్ వుయ్ వ(రీ" అన్నాను కలగజేసుకుంటూ

"ఒన్ థింగ్ యు మస్ట్ రిమెంబర్ డాక్టర్ తెలివితో గుండెల్లో పరుగెట్టే రక్త (ప్రవాహానికి కాల్వలు (త్వ్వి లోతులు పెంచగలుగుతున్నాడేమో కాని ఈ నొసట రాసిన గీతలకి వంకరలు మా(త్రం దిద్దలేకపోతున్నాడు మనిషి, నువ్వు ఎంత పెద్ద వైద్యుడివయినా చావు దగ్గరకివచ్చి భుజం తట్టితే ఏంచేయగలవు చెప్పు "

డాక్టర్ హెండర్‌సన్ ఆ మాటలు అని చటుక్కున అక్కడ నుంచి వెళ్ళిపోయాడు సిస్టర్ జోన్స్ నేను ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ క్షణకాలం అచేతనంగా వుండిపోయాం

"ఎందుకలా రుసరుసలాడుతున్నారు ఈవేళ" తెప్పరిల్లి దెప్పిపొడిచింది సిస్టర్ జోన్స్ పౌరుషం చంపుకోలేక

* * *

ఆ తరువాత ఒకటి రెండుసార్లు తెరీసాని హాస్పిటల్ ఓ పి లో చూశాను పూర్వమంత చనువుగా మీదపడి ముద్దులాడక పోయినా చిరు నవ్వుతో ఆప్యాయంగా పలకరించింది చాలాసేపు మాట్లాడింది హుషారుగా

రెండు మూడు నెలల తరువాత ఒకసారి వార్డ్‌లో వూసులాటల మధ్య సిస్టర్ జోన్స్ వున్న ట్లుండి అడిగింది

"నీకు తెలుసా ఈ విషయం డాక్టర్ హెండర్‌సన్ భార్యకి విడాకులు యిస్తున్నాడంట " అని

"నిజమా చాలా చి(త్రంగా వుందే" అన్నాను ఆశ్చర్యపడూ

"ఈ దేశంలో మా (ప్రజలకి అది బాగా అలవాటే మరి విడాకులు యిచ్చేవాళ్ళని చూసి ఆశ్చర్య పడాల్సిన పనిలేదు" అంది కించిత్తు కోపంగా

"ఏది అలవాటైనా ఏది పొరపాటైనా అను కోనిది జరిగితే చూడటానికి చి(త్రంగానే వుంటుం దనుకుంటాను సిస్టర్ డియర్ ఇంతకీ కారణం ఏమిటంట" తెలివిగా మాటలు అంటించాను

"ఏముంది (ప్రతి మగాడిలాగే ఈయనగారికి కూడా ఆ మోజు కాస్తా తీరిపోయి వుంటుంది " అంది రుసరుసలాడుతూ

"మోజు తీరిపోటానికి హెండర్‌సన్ వయసులో వున్న కు(రవాడు ఏమీ కాదుగా పిల్లలూ, పరువూ వాటిమాట ఏమిటి ?"

"అయితే నీకేమీ తెలీదన్నమాట హెండర్‌సన్ భార్య యిక్కడ స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తుండేది ఓ పది పదిహేను సంవత్సరాల (క్రితం అందరితో తిరిగినట్లే ఆమెతో కూడా తిరిగాడు (ప్రేమలో పడ్డాడో, పొరపాటే జరిగిందో తెలీదుకాని ఫలితం ఆమెగారికి కడుపు అయ్యింది హెండర్‌సన్ చిక్కుల్లో పడ్డాడు. పెళ్ళంటే చిక్కులు కాదా మరి వయసులోవున్న కు(రవాడికి ఏమైతేనేం అందరిలా ఆమెను వదిలించుకోలేక కట్టుకున్నాడు కాని ఆ పుట్టిన పిల్లవాడు హెండర్‌సన్‌కి పుట్టలేదనీ, అతనికి అసలు పిల్లలే పుట్టరనీ ఒక వదంతి ఏర్పడింది ఈ తతంగమంతా చూస్తుంటే అదంతా నిజమే అయివుంటుంది అనిపిస్తోంది" అంది

"వెల్ (ప్రతిమనిషీ స్వేచ్ఛా జీవే మీ దేశంలో ఏమంటావ్ సిస్టర్ ఎవరు ఏం చేసినా ఎవరూ కాదనలేరుగా మరి" అన్నాను

సిస్టర్ జోన్స్ చిరునవ్వు నవ్వింది కళ్ళల్లో చిందులు (తొక్కుతున్న చిరుకోపాన్ని కప్పిపుచ్చు కుంటూ

* * *

మరో ఆరునెలల కాలం తెరచాప ఎత్తిన పడవలా సునాయాసంగా సాగిపోయి కాలగర్భంలో కలిసిపోయింది

ఆ రోజు యథా(ప్రకారం తొమ్మిదిగంటలకే హాస్పిటల్‌కి చేరుకున్నాను

ఎప్పుడో శలవు రోజుల్లో తప్పించి ఉదయం వేళలో వార్డ్‌లో వాతావరణం అంత నిశ్శబ్దంగా, నిర్మానుష్యంగా వుండటం నేను అంతవరకూ చూడ లేదుమరి ఏముంది? (బిటిష్ (ప్రజలంతా యింకేపనీ లేక జబ్బుల జోలికి పోమని గట్టిగా సత్యా(గహం చేస్తున్నారేమో అనిపించింది

సిస్టర్ రూమ్‌లోంచి చిన్నగా మాటలు వినిపిస్తున్నాయి

"లోపల ఎవరున్నారు" ఎదురుగా కనిపించిన స్టూడెంట్ నర్స్‌ని అడిగాను

"మిసెస్ హెండర్‌సన్ నీకు తెలీదుకదూ డాక్టర్ హెండర్‌సన్‌ని రా(త్రి ఎడ్మిట్ చేశారు కరొనరీ కేర్ యూనిట్‌లో"అంది కంగారు కంగారుగా

"వాట్ "

"లిసన్ హి డైడ్ దిస్ మార్నింగ్ "

"మైగాడ్ ఏమిటి నువ్వంటోంది ?"

"బిలీవ్ మి యిటీజ్ (ట్రూ డాక్టర్ రాజేష్ "

నాకు తల తిరిగింది వున్న పళంగా తలుపు తోసుకుని సిస్టర్ రూమ్‌లోకి వెళ్ళాను ఆ దృశ్యం చూసి వున్న మతిపోయింది.

"మిస్ పామర్ మీరేం చేస్తున్నారు ఇక్కడ" పిచ్చిగా పలకరించాను తెరీసా పామర్‌ని

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎమ్ ఎస్ ఎస్ - రాయివరం

విజ్ఞానం నాగరికత పెంపొందిన నేటి సమాజంలో అమాయకులైన కొందరు వరకట్న పిశాచ కబంధ హస్తాల్లో యిరుక్కుని జీవశ్చవాల్లాగా మారటానికి కారకులు ఎవరు? వరకట్నం యిచ్చే వాళ్లా? పుచ్చుకునే వాళ్లా? లేక కళ్లుండీ అంధులుగా చూసే సమాజమా!

★ బాగుంది వివాహ బంధాన్ని డబ్బుకి ముడిపెట్టి ఇచ్చి పుచ్చుకునే వాళ్ల బాగానేవున్నారు మధ్య సమాజం గుడ్డిదయిందా? వ్యక్తి సమస్య ముదిరి దాని దుష్ట ఫలితాలు బయటకి పాక్కి సమాజాన్ని కలుషితం చేస్తున్నప్పుడే ఆ సమస్య సమాజ సమస్యగా తయారవుతుంది ఇప్పుడీ కట్న సమస్య భయంకర రూపం దాల్చి మనిషిని నైతికంగా పతనం చేసి, రాక్షసులుగా మార్చేస్తోంది కనుకనే సంఘ సంస్కర్తలు పాటుపడుతున్నారు కాని ఒక్కటి గుర్తుంచుకోవాలి ఇచ్చేవాళ్ల, పుచ్చుకునే వాళ్ల దృక్పథం మారితే తప్పించి కట్న సమస్య అడుగంటిపోదు పెళ్లి మాటలని సంత బేరంగా మార్చిన ఘనత— అమ్మాయి అబ్బాయి తల్లి తండ్రులకే కాదు సంధానకర్తలకి కూడా దక్కు తుంది అలాగే చదువు సంస్కారం వుండీ గంగి రెద్దుల్లా తలూపే దౌర్భాగ్యపు స్థితికి దిగజారిన— అమ్మాయి అబ్బాయిలకీ దక్కుతుంది స్వంతంగా పెళ్లాన్ని పోషించలేనివాడు పెళ్లికి సిద్ధపడితేనే యీ డబ్బు బేరాలు

ఆర్. ఆర్ జి — కరీంనగరు

నేను పది సంవత్సరాలనుంచి పని చేస్తున్నాను వెయ్యి రూపాయలు వస్తుంది ప్రస్తుతానికి ముగ్గురు పిల్లలు నాకు అన్నీ పోగా ఐదొందలు చేతికి వస్తుంది నేను ఒక అమ్మాయిని పెళ్లాడా లనుకుంటున్నాను ఆమె ద్వారా ఆస్తి వస్తే లక్షాధికారి కావాలని వుంది లేక ఉద్యోగస్తురాలిని చేసుకోనా?

★ మీరు చాలా లేటుగా సలహాకి వచ్చారు కాలాన్ని వెనక్కి తిప్పి బ్రతుకు కొత్త మలుపుతో ప్రారంభించకల్గితే బాగానే వుంటుందిగాని — సాధ్యం మటుకు కాదు ముగ్గురు పిల్లల తండ్రి చేతికొచ్చేవి ఐదొందలు — మళ్లీ పెళ్లి చేసుకోవాలని ఆశ! ఇంతకంటే అత్యాశ వేరొకటి వుండదు ఉన్నదాంతో తృప్తిగా కాలం గడపడానికి ముందు ప్రయత్నించండి, లక్షాధికారి కాడానికి పెళ్లాన్ని మోసం చేయక్కర లేదు లక్షాధికారి అమ్మాయి — మిమ్మల్ని చేసుకో డానికి సిద్ధపడవలసిన స్థితిలోనూ వుండదు!!

ఆర్ ఆర్ జి. — మాబాపూర్

కొందరినిచూస్తే ప్రేమా, గౌరవంకల్గుతాయి మరి కొందరిని చూస్తే అసహ్యం, యీర్ష్య కల్గుతాయి ఎందువల్ల?

★ మానవ బలహీనతలవల్ల

బి. వి కె - బొంబాయి

ఆరుద్రగారి 'రాముడికి సీతేమౌతుంది' వ్యాస సంపుటి ప్రజలలో కల భక్తి భావన విరిచేసిన వారైనారని అభిప్రాయం?

★ నేను చదవలేదు పరిశోధన విషయాలు నాకంత కొరుకుడు పడవు

వి వి ఆర్ — హైదరాబాదు

జీవితంలో స్తబ్దతకి కారణం ఏమిటి?

★ దేనిలోనూ కుతూహలం లేకపోవడం కనపర్చకపోవడం!

యు. యు యు. — ఎమ్మిగనూరు

అక్కయ్యగారూ నా రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టింది మీరే ఎలాగంటారా? మొదట నా ప్రశ్నకు జవాబు యిచ్చింది మీరు ఇప్పుడు ప్రశ్నలు, ఉత్తరాలనుంచి చిన్నచిన్న కధలు వ్రాయడం వరకు ఎదిగాను?

★ గుడ్ చాలామంది పాపులర్ రైటర్సి నాడు మాలతికి ప్రశ్నలు రాసి ఎదిగి రచయితలయిన వాళ్లే ఎక్కడో — నాంది పల్కాలికద

టి కె ఆర్. — మహాదేవిపురం

నేటి దీన, హీన స్థితిలోకి దిగిన విద్యా విధానాన్ని మళ్లీ పాత బాణీలోకి దించితే?

★ ఎలా? కాలాన్ని వెనక్కి పరుగెట్టించ కలరా? నాశనమైపోయిన కొన్ని తరాలవారిని ఉద్ధరించకలరా?!

డి. ఎస్ బి ఆర్. - అనంతపురం

అక్కయ్యా మీరు బ్రాహ్మణులా?

★ అవును ఇదే ప్రశ్న కొన్నేళ్ల క్రిందట ఎవరేనా అడిగితే చిందులు తొక్కేదాన్ని — బుద్ధి లేదా కులం, గోత్రంతో మీకేం పని అని — కాని కాలం చాలా మారింది ఇలాంటి విషయాల్లో — నేనింకా కన్నుమూయక ముందే — ఆటవిక స్థితి చూసేస్తానన్న ధైర్యం వుంది!

వి జె — దొనకొండ

ప్రపంచపు అందాన్ని గురించి ఏ కవీ చెప్పనంత గొప్ప కలవి కళ్ల— స్త్రీ కళ్ల నిజమా?

★ నిజమే అయివుంటుంది ఎందుకంటే ఆడవారి కళ్ల మాటల కందని భావాలని సహితం పల్కిస్తాయి

ఎస్. వి వి - గద్వాల

మన రాజ్యాంగంలో పొందుపరచిన సెక్యుల రిజానికి నిర్వచనం?

★ ఏం లేదు— ఎవరి 'సెక్టు' అభివృద్ధికి వారు పాటుపడే హక్కు అని అర్థం! ★

"మిస్ పామర్ కాదు మిసెస్ హెండర్సన్" అంది సిస్టర్ జోన్స్ చురుకుగా

"వాట్ "

'డాక్టర్ హెండర్సన్ తెరీసా, పెళ్ళి చేసుకుని మూడు నాల్గు నెలలు అవుతోంది నీకు తెలీదా?" అంది సిస్టర్ జోన్స్ నేనేదో తప్పు చేసినట్లు చూపులతో మందలిస్తూ

కలవరపాటు, నివ్వెరపాటు, కంగారు, ఏదో తెలియని కోపం అన్నీ ఒకదాని కొకటి తోడునీడై నన్ను నిలువెల్లా కంపింపజేశాయి

"ఏం లాభం అనుకోకూడనిది జరగరానిది జరిగిపోయింది" అంది సిస్టర్ జోన్స్

"నాకూ యిప్పుడే తెలిసింది సిస్టర్ అయామ్ రియల్లీ షాక్డ్ "

ఆపైన యింకేమనాలో యింకేంచేయాలో తోచక తెరీసా వైపు, సిస్టర్ జోన్స్‌వైపు పట్టి పట్టి చూస్తూ వుండిపోయాను

కలలో కూడా వూహించనిది నిజంగా జరిగితే

భేతాళుడు మరచిన మరో కథ

మనిషి పరిస్థితి ఎలా వుంటుందో బాగా అర్థమయ్యింది ఆ చిత్రమైన సంఘటన చవిచూశాక!

* * *

ఆ తరువాత తెరీసా నా కంట పడకపోయినా ఆమె వదిలిపోయిన చిత్రమైన అనుభూతి, చిత్రాతి చిత్రమైన అనుభవాలు మదిలో మెదులుతూ ఎప్పటి కప్పుడు కంటిముందు కదలాడుతూనే వున్నాయి

తనవలన సంతానం కలగదని తెలిసికూడా ఆ వయసులో డాక్టర్ హెండర్సన్ మళ్ళీ పెళ్ళి ఎందుకు చేసుకున్నట్లు?

తెరీసాకి నిజంగా ఆ సంగతి తెలీదా?

డబ్బుకీ, హోదాకీ ఆశపడిందా? గతాన్ని మర్చిపోటానికి అనుభవం విజ్ఞానం వున్న ఆ పెద్ద మనిషి నీడ కోరుకుందా?

ఏ వయసులోవున్నా మగవాడికి ఆడదానిమీద మోజు పుట్టటంలో ఆశ్చర్యం వుండదు కాని అంత చిన్నవయసులో వయ్యారిభామ తెరీసాకి ఆ వయసు మీరిన పెద్దమనిషిమీద మోజు ఎందుకు పుట్టాలి? అవసరానికి ఆ పని చేసిందా? లేక నిజంగానే ఆయన మీద ప్రేమపుట్టి పెళ్ళి చేసుకుందా?

ఇత్యాది ప్రశ్నలన్నింటికీ జవాబులు వున్నాయో లేవో నాకు తెలీదు తెలిసినా చెప్పకపోతే నా తల బ్రద్దలుకాదు కాని లేనిపోని ఆలోచనలతో జరిగింది వూహించటానికి ప్రయత్నిస్తే నా తలనొప్పితో బ్రద్దలు కావొచ్చు అందుకే జరిగిందంతా ఒక కల అనుకుని ఈ కథను మాత్రం గుర్తుంచుకున్నాను ఎప్పుడైనా పొరపాటున భేతాళుడు ఎదురుపడి ఏమిటి నీ సమాధానం అని నిలదీసి అడిగితే ఏదొకటి చెప్పాలిగా మరి?

"జీవితం మహా సముద్రం నాయనా ఎవరికి తెలుసు చావు అన్నది పెద్ద వుప్పెనై ఎప్పుడు వస్తుందో!"

భారీ ఆంగ్లేయుడు అన్న ఆ చివరి మాటల్ని శాస్త్రీయ జ్ఞానంతో పరీక్షించటానికి సమయం లేకుండా చేసింది మా రైలు లివర్‌పూల్ లైమ్‌స్ట్రీట్ స్టేషన్‌లో భారంగా ఆగుతూ!!!


(అయిపోయింది)

సీరియల్

జీవన్మృతులు

ఇంగ్లీషు మూలం: బ్రామ్ స్టోకర్

స్వేచ్ఛానువాదం: కొలను వెంకట దుర్గాప్రసాద్



(గత సంచిక తరువాయి)

ఆ దయ్యం రూపం మెల్ల, మెల్లగా ఆరోజు నేను చూసిన ఆడవాళ్ళ రూపం దాల్చాయి నాకు మతిపోయింది గబగబా పారిపోయి నా పడక గది చేరాను అక్కడ దీపం వెలుగుతోంది వెన్నెల వెలుగుకూడా గదిలో పడుతోంది,

దాదాపు రెండు గంటల తర్వాత డ్రాకులా గదిలో ఏదో కదులుతూ వుండడం గమనించాను ఏదో రోదన వినిపించిందిగానీ, వెంటనే దాన్ని నొక్కి వేసినట్టు అనిపించింది తర్వాత నిశ్శబ్దం, చచ్చేంత నిశ్శబ్దంగా వుంది నా గుండె వేగంగా కొట్టుకో సాగింది మళ్ళా బయటకువెళదామని ప్రయత్నించాను నా గది తాళం వేయబడింది ఏం చెయ్యాలో తెలీక క్రింద కూలబడి మెల్లగా రోదించసాగాను

కూర్చున్న నాకు ఆవరణలో ఏదో శబ్దం వినవచ్చింది అది ఒక స్త్రీయొక్క బాధతోకూడిన అరుపు గబగబా కిటికీ దగ్గరకు వెళ్ళాను కిటికీ వూచలగుండా తొంగి చూసాను ఓ స్త్రీ కనిపించింది జుట్టు విరబోసుకునివుంది గుండెలమీద చేతులు వేసుకుని పరుగెడుతోంది ముఖద్వారం మూలగా నిలబడి తొంగిచూస్తోంది ఆమెకు నా మొహం కనిపించింది ఆమె గొంతు బెదిరింపుగావుంది

'రాక్షసుడా ! నా బిడ్డనివ్వు !'

ఆమె మోకాళ్ళమీద కూర్చుని చేతులు రెండూ పైకెత్తి అరిచింది ఆమె రోదన నా గుండెల్లో ప్రతిధ్వనించింది జుట్టు పీక్కుంది రొమ్ముమీద కొట్టుకుంది ఆవేశంతో తనకు తాను విపరీతంగా బాధపెట్టుకుంది ఇంకా ముందుకు వచ్చింది నేను ఆమెను చూడలేకపోయాను కానీ ఆమె తలుపును బాదడం మాత్రం వినపడుతోంది

ఎక్కడో పై అంతస్తునుంచి డ్రాకులా గొంతు వినిపించింది అది గంభీరంతో కూడిన గుసగుస లాంటి పిలుపు అది విని జవాబుగా ఎక్కడో దూరంగా వున్న తోడేళ్ళు అరిచాయి కోట ఆవరణలోకి కొద్ది నిముషాల్లో కొన్ని తోడేళ్ళు వూడిపడ్డాయి

తర్వాత స్త్రీ రోదన వినిపించలేదు, తోడేళ్ళ మెల్లని అరుపు తప్ప కొద్దిసేపట్లో అవి మూతులు నాక్కుంటూ వెళ్ళిపోయాయి

ఆమెమీద జాలి కలగలేదు ఆమె బిడ్డకు ఏమయిందో తెలుసుకునేకన్నా, ఆమె చచ్చిపోవడమే మంచిదనిపించింది

నేను ఏం చెయ్యాలి ? అసలు ఏం చెయ్య గలను ? ఇట్లాంటి భయంకర కాళరాత్రి నుండి నేనెట్లా తప్పించుకోవాలి ?

జూన్, 25 ఉదయం రాత్రి అంతా బాధతో గడిపినవాడికి, పగలు ఎంత హాయిగా వుంటుందో చెప్పలేదు సూర్యుడు బాగా పైకివచ్చాడు కిరణాలు నా కిటికీ ఎదురుగుండా వున్న ముఖద్వారంపైన పడుతున్నాయి

నేను రాసిన ఉత్తరాల్లో ఒకటి రాత్రి పోస్టు చేయబడి వుంటుంది ఇక నా పని అయిపోయినట్టే ఇక ఆలోచించకుండా కార్యరంగంలోకి దూకాలి

రాత్రిపూటలు మాత్రమే, నేను భయాలతోను, బాధలతోనూ గడుపుతూ వచ్చాను నేను డ్రాకులాను పగటివేళ చూడలేదు మిగతావాళ్ళంతా మెలుకువతో వున్నప్పుడు అతను నిద్రపోతాడా ? అతను మెలుకువతో ఉన్నప్పుడు మిగతావాళ్ళు నిద్రలోవుంటారా ? అతని గదిలోకి చొరబడితేగానీ తెలీదు కానీ దానికి మార్గం ఏవిటి ? గది తలుపు ఎప్పుడూ వేసే వుంటున్నాయి, మరెలా ?

కానీ ఒక మార్గం వుంది ధైర్యం కావాలి అంతే ! అతను వెళ్ళినట్టుగా నేను ఎందుకు వెళ్ళ కూడదూ ? అతను కిటికీలోంచి పాకుతూ వెళ్ళడం నేను చూసాను అతని కిటికీగుండా అట్లాగే నేనూ ఎందుకు వెళ్ళకూడదు ? వెళ్ళే అవకాశం లేదన్న నిరాశ కలిగింది కానీ అంతకంటే గత్యంతరంలేదు మరి ప్రాణాంతకమైనా ధైర్యం చెయ్యాల్సిందే ! పోతే ప్రాణం పోతుంది, అంతే కదా ! అది కాస్త పోతే, ఇక భయాలు ఏవీ వుండవు ఓ దేవుడా ! నా ప్రయత్నాలు సాగేట్టు చూడు మీనా ! నేను గనక అపజయం పొందితే, ఇదే నా వీడ్కోలు అందరికీ నా వీడ్కోలు మీనా ! నీక్కూడా !

అదేరోజు, తర్వాత దేవుడు నాకు సాయ పడ్డాడు నా ప్రయత్నం ఫలించింది నా గదిలోకి క్షేమంగా తిరిగి వచ్చాను ఇప్పుడన్నీ వివరంగా రాయాలి గుండెల్లో ధైర్యం మొదలవుతుండగా, దక్షిణ కిటికీ దగ్గరకు వెళ్ళాను కిటికీ బయటకు అడుగుపెట్టాను బయట అంతా రాళ్ళతో నిండిన కట్టడం చాలా చాలా పెద్దరాళ్ళు నునుపులేవు రాయి రాయికీ మధ్య వున్న అతుకులు, కొట్టుకు పోయినాయి ఒక్కసారి క్రిందికి చూసాను అలా చూస్తే, క్రింద ఎంత లోతుందో చూసి ధైర్యం తెచ్చుకోడానికి కానీ ఎంత లోతో చూడగానే వెంటనే కళ్ళు మూసుకుని దృష్టిని మరలించాను

డ్రాకులా గది ఎటువేపు వున్నది, ఎంత దూరంలో వున్నదీ తెలుసుగాబట్టి, మెల్లగా అక్కడక్కడా ఆసరా చేసుకుంటూ వెళ్ళసాగాను నాలో ఉద్రేకం పెరుగుతోంది కళ్ళు తిరుగుతాయేమో అనిపించిందిగాని, లేదు ఆ కిటికీ దగ్గరకు చేరుకుని దాని అద్దం తప్పించడానికి ప్రయత్నించాను నా మనసంతా ఆందోళనతో నిండిపోయింది మెల్లగా వంగి, కాళ్ళు కిటికీ లోపలికి వేసి దిగాను డ్రాకులా

జరిగిన కథ – 4 : జోనాధన్‌హార్‌కర్ తన డైరీలో వ్రాసుకొన్న కధనంరచయిత వివరిస్తున్నారు అతను "డ్రాకులా ప్రభువు"ను కలుసుకోవడానికి బండిలో బయలుదేరుతాడు అక్కడివారు చాలామంది ముఖ్యంగా ఆ ముసిలావిడ డ్రాకులా దగ్గరికి వెళ్ళవద్దని ప్రాధేయపడుతుంది కానీ అతని నిర్ణయం మార్చుకోడు కొంత దూరం ప్రయాణం అయ్యాక అతను డ్రాకులా పంపించిన బండిలోకి షిఫ్ట్ అవుతాడు ఆ బండి తోలేవాడు చాలా క్రూరంగా వున్నట్లు అతనికి అనిపిస్తుంది సరిగ్గా సమయం పన్నెండు గంటలు అవబోతున్న సమయంలో 'ఏం జరుగుతుందో' అనే సందేహం అతనిలోకూడా భయాన్ని కలిగిస్తుంది కానీ హార్‌కర్ అనుకున్నట్లు ఏమీ జరగకుండానే కోటకి చేరుకుంటాడు అక్కడ డ్రాకులా అతనికి ఘనస్వాగతం ఇస్తాడు హార్‌కర్ వకీలు హాకిన్స్ వంట్లో బాగోలేని కారణంగా అతన్ని తన దూతగా ఇక్కడికి పంపుతాడు డ్రాకులా ఆకారం, అతని ప్రవర్తన హార్‌కర్‌లో వింత భయాల్ని కలిగిస్తుంటాయి 'పర్‌ఫ్లీట్'లో తను కొనబోయే ఎస్టేట్ గురించిన వివరాలన్నీ హార్‌కర్ ద్వారా తెలుసుకొంటాడు డ్రాకులా అతనికి కావల్సిన అన్ని వసతులు డ్రాకులానే సమకూరుస్తుంటాడు అంత పెద్ద కోటలో మరో మనిషి వున్న జాడలేదు 'తను ఇక్కడ బందీ' అని తెలుసుకొన్న హార్‌కర్‌లో భయంకరమైన ఆలోచనలు కల్గుతుంటాయి తనని తినబోయిన దెయ్యాల్ని అడ్డుకొని వాటిని సమాధాన పరచి పంపుతాడు డ్రాకులా అసలు డ్రాకులా మనిషి కాదేమో అనే అనుమానం హార్‌కర్‌లో కల్గుతుంది అతను ఇక్కడి విషయాల్ని ఉత్తరాల ద్వారా తనవారికి తెలియపర్చడానికి చేసిన ప్రయత్నాలను డ్రాకులా అడ్డుకొంటాడు

కోసం చుట్టూ చూసాను నాకు ఆశ్చర్యం, సంతోషం వేసాయి — డ్రాకులా అక్కడ లేనందుకు, గది అంతా ఖాళీగా వున్నందుకు ఆ గదిలో వస్తువులు చాలా తక్కువగా వున్నాయి అవికూడా ఎప్పుడూ ఉపయోగించినట్టు లేవు దక్షిణంవేపు వున్న గదుల్లో వున్న చెక్క సామానులు లాంటివే ఇక్కడా దుమ్ము కొట్టుకుపోయి వున్నాయి తాళం చెవి కోసం చూసాను ఎక్కడా కనపడలేదు ఆ గదిలో ఓ మూలకి బంగారపు నాణాలు రాశి పోసి వున్నాయి అవన్నీ రోము, బ్రిటీషు, ఆస్ట్రియా, హంగరీ, గ్రీకు, టర్కీ దేశాలకు సంబంధించినవి బాగా దుమ్ము కొట్టుకుపోయి వున్నాయి ఆ నాణాలలో ఏ ఒక్కటీ కూడా మూడు వందల సంవత్సరాల కంటే తక్కువ పాతది కాదు అక్కడ కొన్ని గొలుసులు, నగలు, కొన్ని రాళ్లతో పొదగబడినవి వున్నాయి అవికూడా పాతవి అవడంవల్ల మచ్చలు పడిపోయాయి

గదిలో ఓ మూల బరువైన తలుపు వుంది మామూలుగా తీయడానికి ప్రయత్నించాను, తాళం చెవి ఎక్కడా కంట పడనందువల్ల అసలు నేను వెతికేదే తాళంచెవి కోసం దానికోసం బాగా వెతకాలి, లేపోతే నా ప్రయత్నాలన్నీ బూడిదపాలయి నట్టే మొత్తానికి తలుపు తెరిచాను అక్కడ్నించి దారి కనపడింది ఆ దారి లతలా తిరిగివున్న మెట్ల దగ్గరకు వెళ్ళింది మెట్లమీదుగా క్రిందికి మార్గం అది ధైర్యంచేసి చీకట్లో క్రిందికి దిగడం మొదలెట్టాను మెట్ల దిగువలో, ఒక సొరంగం లాంటి మార్గం కనిపించింది ఆ మార్గంగుండా వెళ్లాను ఏదో దుర్గంధం ముక్కుకు సోకింది ఆ దారివెంబడే వెళుతున్నకొద్దీ దుర్గంధం ఎక్కువ కాసాగింది అట్లా వెళ్ళి వెళ్ళి అక్కడ తలుపు ఒకటి వుంటే, తెరిచాను అది సగమే తెరుచుకుంది అక్కడ వున్నది శిథిలమయిపోయిన చర్చి అని, దాన్నే శ్మశానంగా వాడుతున్నట్టు గమనించాను పై కప్పు పగిలిపోయి వుంది పైన దూలానికి చేరుకోవ డానికి రెండుచోట్ల మెట్లు కనిపించాయి నేల తవ్వినట్టుగా కనిపించింది అక్కడ మొన్న 'స్లొవాక్‌లు' తెచ్చిన పెట్టెల్ని పాతిపెట్టారు అక్కడ మనిషి అంటూ ఎవరూ కనపడలేదు అక్కడ్నించి బయటకు పోవడానికి వేరే మార్గం వెతికాను కానీ, కనిపించలేదు అక్కడ్నించి ప్రతి అంగుళం నేల పరిశీలించడం మొదలు పెట్టాను పైన అటకలున్నాయి రెండు అటకలు ఎక్కి చూశాను పేరుకుపోయిన దుమ్ము, శవపేటికలు తప్ప ఏం కనిపించలేదు మూడోచోట కనిపెట్టాను! అక్కడ దాదాపు యాభై పెద్ద పెట్టెలున్నాయి అందులో ఒకదానిలో డ్రాకులా పడుకొని వున్నాడు నిద్రపోతున్నాడో, చచ్చాడో తెలీదు ఎందుకంటే, అతని కళ్ళు తెరుచుకునే, కదలకుండా వున్నాయి పరీక్షగాచూస్తే చావుకళ కనపడలేదు అతని దవడలు కాంతివిహీనంగావున్నా, జీవం కనపడింది పెదాలు ఎప్పటిలాగేఎర్రగా వున్నాయి శరీరంలోఎక్కడాకదలిక లేదు నాడిగానీ, గుండె చప్పుడుగానీలేవు ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసాలు లేవు అతనిమీదకు వంగాను—ప్రాణం వున్నట్టుగా ఏమైనా తెలుస్తుందేమోనని కానీ ఫలితం లేకపోయింది అక్కడి దుర్గంధానికి ఎక్కువ సేపు పడుకొని వుండలేడనిపించింది అతను పడుకున్న పెట్టెపక్కన దానిమూత వుంది దానికి చాలాచోట్ల రంధ్రాలు వున్నాయి అతని వొంటిమీద తాళాలు దొరకవచ్చనిపించింది వాటికోసం వెతక బోతూ అతని కళ్ళల్లోకి చూసాను అవి నిర్జీవంగా కనిపించినా, అంతులేని ద్వేషంతో చూస్తున్నట్టు అనిపించింది ఇక అక్కడ వుండకుండా పరుగు లంకించుకున్నాను డ్రాకులా గది కిటికీలోంచి బయటకు వచ్చి కోటగోడమీద పాకుతూ వచ్చి నా గదిలోకి వచ్చాను రావడంతోటే మంచంమీద పడి జరిగింది ఆలోచించడానికి ప్రయత్నించాను


జూన్ 29 నేను మూడో ఉత్తరానికి ఏ తారీకు వేసానో ఆ రోజు ఇదే ఇవాళ రాత్రి కూడా డ్రాకులా నా దుస్తులు వేసుకుని కిటికీగుండా పాకుతూ కోటదాటి వెళ్లాడు, నా ఉత్తరాన్ని పోస్టు చేయడానికనుకుంటా అతను బల్లిలా పాకుతున్నాడు, నా చేతిలో తుపాకీగానీ లేక మరేదైనా మారణా యుధంగానీ వున్నట్టయితే, అతన్ని మట్టుబెట్టే వాడ్ని కానీ అది సాధ్యం కాదేమో ననిపించింది మళ్ళీ అతను తిరిగి వచ్చేదాకా కూర్చున్నానంటే, ఆ ముగ్గురు వస్తారు వాళ్ళంటే నాకు భయం అందుకే వేచి చూడకుండా పుస్తకాల గదిలోకి వచ్చి కూర్చుని నిద్ర వచ్చేదాకా చదివాను

డ్రాకులా నన్ను నిద్ర లేపాడు అతను అప్పుడు ఎంత భయంకరంగా కనపడాలో అంత భయంకరంగా కనిపించాడు 'మిత్రమా! రేపు మనం విడిపోతున్నాం! మీరు మీ అందాల ఇంగ్లాండుకు బయలుదేరు తున్నారు నేను చెయ్యవలసిన పని చాలావుంది బహుశా మనిద్దరం మళ్ళీ కలవకపోవచ్చు మీ ఇంటికి రాసిన ఉత్తరం పోస్టు చేయడం జరిగింది రేపు నేను ఇక్కడ వుండను అయినా మీ ప్రయాణానికి ఏర్పాట్లు జరుగుతాయి ఉదయం జ్గానీలు కొంతమంది స్లొవాక్‌లు వస్తారు వాళ్ళు వెళ్లిన తర్వాత బండి మీ కోసం వస్తుంది మిమ్మల్ని బోర్గోపాస్ తీసుకెళుతుంది' అన్నాడు అతని మాటలు నమ్మకం కలిగించలేదు పరీక్షించడానికి అడిగాను 'ఇవాళ్టి రాత్రికే నేను ఎందుకు వెళ్ల కూడదు ?'

'బండి లేదిప్పుడు వేరే పనిమీద వెళ్లింది' లన్నాడు

'నేను సంతోషంగా నడిచి వెళతాను! ఇక్కడ్నించి నాకు తక్షణం వెళ్ళిపోదామనిపిస్తోంది!' అన్నాను అతను నవ్వాడు అతని నవ్వు ఎంతో సున్నితంగా, నెమ్మదిగావున్నా దానివెనక కొంపతీసే గుణం వుందని నాకు తెలుసు

'మరి నీ సామాను సంగతేమిటి ?' అడిగాడు



జీవన్ మృతులు

'వాటిగురించి బెంగలేదు తర్వాత ఎవరినైనా పంపుతాను' అన్నాను

డ్రాకులా లేచాడు అతను చాలా సున్నితంగా చెప్పాడు. ఇంగ్లీషు సామెత ఒకటుంది 'వచ్చేవాడ్ని రానివ్వు పొయ్యేవాడ్ని పొమ్మను' అది నాకు బాగా నచ్చింది

'మిత్రమా, వాతోరా ! నీ కిష్టం లేకుండా ఒక్క గంటకూడా నువ్వు ఇక్కడ వుండక్కర్లేదు ఇంత తొందరగా నువ్వు వెళిపోతుంటే నాకు చాలా విచారంగా వుందనుకో ! సరే, రా !' అంటూ దీపం పుచ్చుకుని ముందుకు నడిచాడు, హాలుకు పక్కగా వున్న మెట్లు దిగుతూ హఠాత్తుగా ఆగాడు

''హార్క్ !' అన్నాడు

వెంటనే తోడేళ్ళు అరుచుకుంటూ అతని చేరువయ్యాయి అతను చెయ్యి ఎత్తి గాలిలో వూపుతూ వుంటే, దాని కనుగుణంగా అవి అరవ సాగాయి – సంగీత కార్యక్రమాన్ని నిర్వహించే విద్వాంసుడిలావున్నాడు అతను కొద్ది క్షణాలు తర్వాత అతను ముందు తలుపు దగ్గరకు నడిచాడు గంభీరంగా తలుపు గడియ దానంతటదే విడిపోయింది దానికున్న గొలుసూ విడిపోయింది తలుపు తెరుచుకోవడం మొదలెట్టింది

అట్లా తాళం వేసున్న తలుపు దానంతట అదే తెరుచుకునేసరికి ఆశ్చర్యంలో మునిగిపోయాను చుట్టూ చూసాను తలుపు తాళంచెవి కనపడు తుందేమోనని కానీ లేదు

తలుపు తెరుచుకుంటూ వుండగా, తోడేళ్ళ అరుపులు ఎక్కువయ్యాయి వాటి దవడలు ఎర్రగా వున్నాయి వాటికి పళ్ళల్లో ఏదో నమలాలన్న ఆత్రుత కనపడింది వాటి కాళ్ళగోళ్ళతో బరుకుతూ తలుపుకుండా వెళ్ళాయి ఆ సమయంలో డ్రాకులాకు వ్యతిరేకంగా ఏం చెయ్యలేననిపించింది తలుపు ఇంకా తెరుచుకుంటూనే వుంది తెరుచుకున్న ఖాళీ స్థలంలో డ్రాకులా నిలబడ్డాడు ఇదే నా అంతిమ యాత్ర అనిపించింది ఆ సమయంలో అతను నన్ను తోడేళ్ళకు వదిలిపెడతాడు అతని ఉద్దేశం నాకు అర్థమయింది ఇక చివరి అవకాశంగా అరిచాను –

'తలుపు వేసెయ్యి నేను రేపటిదాకా ఆగుతాను' అలా అంటూ నా మొహాన్ని రెండు చేతుల్తో కప్పుకున్నాను, నా నిరుత్సాహపు కన్నీళ్ళను దాచేందుకు వెంటనే డ్రాకులా తన ఒక్కచేత్తో తలుపును వేసేసాడు గడియ పడిపోయింది

ఇద్దరం మౌనంగా పుస్తకాల గదిలోకి తిరిగి వచ్చేశాం ఒకటి రెండు నిముషాల తర్వాత నేను గదిలోకి వెళ్ళి పడుకున్నాను డ్రాకులాను చివరిసారిగా, నా చేతిని ముద్దు పెట్టుకుంటున్నప్పుడు చూసాను అప్పుడు అతని కళ్ళలో విజయం పొందినట్టుగా, ఎర్రటి వెలుగును చూసాను

ఇక పడుకుందామనుకుంటూ వుండగా, తలుపు దగ్గర ఏదో గుసగుస వినపడింది మెల్లగా అక్కడికి వెళ్ళి వినసాగాను అది డ్రాకులా గొంతు అని చెప్పొచ్చు, నా చెవులు చెడిపోతే తప్ప

'వెళ్ళండి, వెళ్ళండి మీ చోటుకు ! ఇంకా మీదాకా రాలేదు కాస్త ఓపిక పట్టండి ఇవాళ

పొదుపు

పొదుపు చేసుకోండి
దుబారా చేయవద్దు
అని, పెద్దలు చెప్పడం
కద్దు !
పొదుపరితనం
పైసల విషయంలోనే కాదు
మాటల విషయంలోనూ
అవసరమే !
అప్పుడే ఉపన్యాసం
వ్యాసం, కవిత
అన్నీ రక్తి కడతై

– పైడిపాటి సుబ్బరామశాస్త్రి

రాత్రి నాది రేపు మీది !' తర్వాత నవ్వులు నేను కోపంతో తలుపు తెరిచాను భయంకరంగా వున్న ఆడదయ్యాలు, తమ పెదాలను చప్పరిస్తున్నాయి నన్ను చూడగానే మరింతగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాయి

నా గదిలోకి వచ్చి మోకాళ్ళమీద కూర్చున్నాను నా అంతం దగ్గర పడిందా ? రేపేనా ? ఓ దేవుడా, నన్ను కాపాడు !

జూన్ 30, ఉదయం డైరీలో ఇవి నా చివరి మాటలు కావచ్చు తెల్లవారక ముందువరకు నిద్రపోయాను మెలకువ రాగానే మళ్ళా మోకాళ్ళమీద కూర్చున్నాను ఇక నా ఆఖరి ఘడియ దగ్గర పడిందనుకున్నాను

తమాషాగా తెల్లవారిపోయింది కాకి అరుపు వినిపించింది నేను క్షేమంగానే వున్నట్టు తెలుసుకున్నాను హృదయం సంతోషంలో నిండిపోయింది తలుపు తీసి క్రింది హాలులోకి పరుగెత్తాను రాత్రి అక్కడి తలుపుకి తాళంవేసి లేదు ఇక నేను పారిపోవచ్చు ! వణుకుతున్న చేతులతో, తలుపుకున్న గొలుసుల్ని, గడియను తీసివేశాను

కానీ తలుపు రాలేదు మళ్ళీ వెంటనే నిరాశలో పడిపోయాను తలుపును లాగాను మళ్ళీ మళ్ళీ లాగాను అటూ ఇటూ వూపాను కానీ తలుపు రాలేదు దానికి తాళం వేయబడి వుందని తెలుసుకున్నాను నేను వెళ్ళిపోయిన తర్వాత డ్రాకులా దానికి తాళం వేసి వుంటాడు

ఎట్లాగయినా సరే, తాళంచెవి వెతికి పట్టుకోవాలనుకున్నాను వెంటనే డ్రాకులా గదికి పూర్వంలాగే, కిటికీ బయటనుండి పాక్కుంటూ చేరాలనుకున్నాను ఈసారి చంపుతాడేమో ? ఇట్లా భయంతో వుండేకన్నా, చావే నయం అనిపించింది వెంటనే ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా, తూర్పువైపున వున్న కిటికీ దగ్గరకు పరుగెత్తి, బయటకు దిగి, గోడమీద పాక్కుంటూ డ్రాకులా గది చేరుకున్నాను ఎప్పటిలాగే ఆ గది ఖాళీగావుంది తాళంచెవి ఎక్కడా కనపడలేదు బంగారు నాణేల పోగు మాత్రం

అలాగే వుంది గది మూలవున్న తలుపుగుండా వెళ్ళాను లతలా మెలికలు తిరిగిన మెట్లగుండా క్రిందికి దిగి చీకటిదారి చేరుకున్నాను అది పాత చర్చికి దారి డ్రాకులా ఎక్కడ వుంటాడో నాకు తెలుసు కదా

ఆ గదిలో గోడ మూలగా పెద్ద పెట్టె అక్కడే వుంది ఈసారి మూతపెట్టి వుంది కానీ బిగించిలేదు మేకులు దిగకొట్టడానికి అనువుగా వుంది డ్రాకులా దగ్గర తాళంచెవి వుంటుంది అది తీసుకుందామని పెట్టె మూతతీసి గోడవారకు పెట్టాను పెట్టెలోకి తొంగి చూసాను నా గుండె భయంతో నిండిపోయింది డ్రాకులా అందులో పడుకుని వున్నాడుగానీ, పడుచువానికిమల్లే వున్నాడు అతని తెల్లని జుట్టు, మీసం, చిక్కటి నల్లటి బూడిదరంగు దాల్చాయి దవడలు లోతుగా లేవు, తెల్లగావున్న శరీరం కెంపు రంగులో మారింది నోరు ఎప్పుడూ లేనంత ఎర్రగా వుంది! నోటి చివర్లనుండి తడి ఆరని రక్తం గడ్డం మీదుగా గొంతువరకు కారివుంది ఎర్రటి లోతైనకళ్ళు వుబ్బి వున్నాయి మొత్తం అతని శరీరం అంతా రక్తంతో నింపబడిందా! అనిపించింది బాగా రక్తం తాగి అలసి పడిపోయి రోతగా కనిపించే జలగలా వున్నాడు అతన్ని తాకుతున్నప్పుడు నాలో కాస్త వణుకు పుట్టింది అతన్ని తాకడానికి నా శరీరం ఒప్పుకో లేదు కానీ తాళం చెవికోసం అతన్ని ముట్టుకోక తప్పదు లేకపోతే నా పని అయినట్టే అతని శరీరం మొత్తం తడిమాను కానీ తాళం చెవి వున్నట్లు కనిపించలేదు అప్పుడు డ్రాకులా మొహంలోకి చూసాను వెక్కిరింతగా నవ్వుతున్నట్టు కనిపించే సరికి నాకు పిచ్చి ఎక్కినంత పని అయింది ఓరి! ఇటువంటి రక్తం తాగే రాక్షసుడి కోసం, రక్తం తాగేవాళ్ళని తయారుచేసి, నాలాంటి నిస్సహాయుల మీదకు వదిలే ఈ రాక్షసుడి కోసం నేను లండన్ నుంచి, వీడికి పనిచేసి పెట్టడానికి వచ్చాను. వాడ్ని చంపి ఈ ప్రపంచానికి వాడి పీడవదిలిద్దామన్న కోర్కె పుట్టింది అక్కడ మారణాయుధం ఏదీ కనిపించలేదు పనివాళ్ళు ఉపయోగించిన పొడుగాటి పార కనిపించింది దాన్ని పైకి ఎత్తి డ్రాకులా మొహంలో పొడిచాను అట్లా చేసేసరికి అతని తల కదిలింది అతని కళ్ళు పూర్తిగా నామీద కేంద్రీ కరించాయి అతని కళ్ళు మండుతున్నట్టు అనిపిం చాయి ఆ దృశ్యం చూసేసరికి పట్టుతప్పి పడిపోతా ననిపించింది అతని నుదుటి పైభాగం బాగా లోతుగా తెగింది పార నా చేతుల్లోంచి జారి పెట్టెకు అడ్డంగా పడింది పారను మళ్ళా చేతితో తీసుకుంటూ వుండగా దాని అంచు ప్రక్కనే గోడకు ఆనించివున్న పెట్టెమూతకు తగిలింది ఆ తాకిడికి మూత పెట్టెమీద పడింది — డ్రాకులా భయం కరమైన మొహం నా కంటపడనీయకుండా

తర్వాత ఏం చెయ్యాలా అని ఆలోచిస్తూ కూర్చున్నాను నా బుర్ర వేడెక్కిపోయింది నిరాశ నన్ను కృంగదీయడం మొదలెట్టింది ఆ సమయంలో దూరంగా జిప్సీలు సంతోషంగా పాడుతున్న గొంతు వినవచ్చింది దానితోపాటు బండిచక్రాలు చప్పుడు, కొరడా విసుర్ల చప్పుడు వినిపించింది అంటే డ్రాకులా



చెప్పినట్టు 'జ్గానీలు' 'స్లొవాక్‌లు' వస్తున్నారన్న మాట చివరిసారిగా చుట్టూ చూసి, పెట్టెను పరికించి, గబగబా డ్రాకులా వుండే గదిలోకివచ్చేశాను

వాళ్ళవచ్చినపుడు తలుపులు తెరుచుకునే సమయంలో నేను బయటపడదామని నిశ్చయించుకున్నాను తలుపు

కున్న తాళంలో తాళంచెవి పెట్టి తిప్పుతున్న శబ్దం చెవులు రిక్కరించి విన్నాను తలుపు తెరుచుకున్న శబ్దం కూడా విన్నాను లోపలికి రావడానికి మరో మార్గం వుందేమో లేదా ఎవరో ఒకడి దగ్గర ఏదో ఒక తలుపు తాళంచెవి దగ్గర పెట్టుకుని వుండాలి మనుషులు నడుస్తున్న అడుగుల సవ్వడి వినిపించింది నేను గబగబా బయటకు పరుగెత్తాను ఆ సమయంలో విపరీతమైన గాలి వచ్చింది ఆ గాలి విసురుకి అక్కడ మెట్లదగ్గర తలుపు మూసుకు పోయింది దుమ్మున రేపుతూ తలుపు మూసుకు పోకుండా చేద్దామని పరుగెత్తాను కానీ ప్రయోజనం లేకపోయింది ఆ తలుపు తీస్తే రాలేదు మళ్ళీ నేను బందీ నయ్యాను నా అంతం దగ్గర పడసాగింది

మళ్ళీ అడుగుల చప్పుడు వినిపించింది పెట్టెలు లాగుతున్న చప్పుడు కూడా వినిపించింది పెట్టెల్నీ మేకులు పెట్టి సుత్తితో కొడుతున్నట్టు న్నారు వాళ్ళు తలుపు వేసినట్టు, గొలుసు పెట్టినట్టు, తాళంచెవి తాళంలో పెట్టి తిప్పినట్టు, తర్వాత మరొక తలుపు తీసినట్టు, అది మూసి తాళం వేసినట్టు వినిపించింది


కోట బయట, బండి చక్రాల చప్పుడు, కొరడా విసుర్ల చప్పుడు వినపడింది జ్గానీల పాట కూడా దూరం కాజొచ్చింది

ఇప్పుడు కోటలో నేనొక్కడ్నే! — ఆ మూడు ఆడరాక్షసులతో మీనా కూడా ఆడదే కానీ ఎంత తేడా!

నేను వీళ్ళతో ఎలా వుండగలను? కిటికీలోంచి బయటకు దిగి, కోట గోడమీద పాక్కుంటూ వెళ్ళాల్సిందే వెళ్ళేటప్పుడు కొంత బంగారం కూడా తీసుకెళతాను తర్వాత దాని అవసరం వుంది ఇక్కడ్నించి పోయే మార్గం ఆలోచించాలి తొందరగా ఇల్లు చేరుకోవాలి ఇంటికి తొందరగా, దగ్గరదారిలో పోయే రైలు ఎక్కాలి! ఇక్కడ్నించి, ఈకోట నుంచి, ఈ ప్రాంతం నుంచి— దయ్యాలూ, దయ్యపు పిల్లలూ తిరిగే ఈ ప్రాంతం నుంచి బయటపడితే, నాకు శాపవిమోచనం కలిగినట్టే

ఇటువంటి రాక్షసులకన్నా దేవుడి దయవుంటే చాలు ఈ కొండలు నిలువుగా, చాలా ఎత్తుగా వున్నాయి ఈ కొండ మొదల్లో నేను నిద్ర పోతానేమో— ఒక మనిషిగా అందరికీ వీడ్కోలు! నీక్కూడా చెపుతున్నాను మీనా!

(ఇంకా వుంది)



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె కె ఆర్ — ఖరగ్‌పూర్

నేను నా జీవితంమీద అసంతృప్తితో జీవించుచున్నాను ఎదుటనున్నవారిని చూచి వారిలో నన్ను ఊహించుకొని జీవించుచున్నాను ఒంటరిగానున్న సమయాలలో ఎక్కువగా వచ్చుచున్నది ఇలా గత 8 సం॥లుగా ఉన్నది ఇవి వచ్చునప్పుడు మెదడులో వేడి ఎక్కువగా ఉంటుంది ఎదుటివారిమీద కోపం చాలా ఎక్కువగా వచ్చుచున్నది

★ మీరు సైకియాట్రిస్టులను సంప్రతించి షిజోఫ్రీనియా — డిప్రెషన్ మొదలయినవాటికి తగిన మందులు వాడటం అవసరం ఈ మందులను సైకియాట్రిస్టుల పర్యవేక్షణలో అడపాదడపా మోతాదుల మార్పుతో తీసుకోవలసి ఉంటుంది

కె బి పి. — గామాలపాడు

మా అబ్బాయి వయస్సు 15 సంవత్సరములు తెలియక ఊకలో దిగితే కాళ్ళు కాలినవి ఒక సంవత్సరమైనా కాలినచోట కండపైకి వచ్చి అసహ్యముగా వున్నది ఒకరిద్దరు డాక్టర్లకు చూపిస్తే ఆపరేషన్ చేయించమన్నారు మీ సలహా ఏమిటి ?

★ కొన్ని పెద్ద చికిత్సా కేంద్రాలలో స్కిన్ గ్రాఫ్టింగ్ మూలంగా చికిత్స చేయటం అవసరం ఈ పద్ధతిలో తొడమీది చర్మం తీసి కాలిపోయిన మడమ భాగానికి అంటించటం జరుగుతుంది దీనివల్ల తొడ భాగానికి ఏ ప్రమాదమూ లేదు మళ్ళీ మామూలుగా చర్మం వస్తుంది

టి. వి. — సిదిగోరా (జెంషెడ్‌పూర్)

మా అబ్బాయి వయస్సు మూడు సం॥లు 1981 నవంబర్‌లో జ్వరం, దగ్గు, జలుబూ వచ్చాయి అవి కాస్త తగ్గుతున్నాయనేసరికి నీరుడు చాలా తక్కువగా, పసుపుగా పోయటం మొదలు పెట్టాడు యూరిన్ టెస్టు చేసి నెఫ్రైటిస్ అని చెప్పారు మళ్ళీ ఫ్రీగా అవటానికి 40 రోజులు పట్టింది మళ్ళీ కొన్ని రోజులకి ఆల్బుమిన్ 4 + వచ్చింది

★ మీ అబ్బాయికి "నెఫ్రాటిక్ సిండ్రోమ్" అనే రోగం ఉన్నది ఇది నెఫ్రైటిస్ కాదు ఈ రోగం ఎందువల్ల వచ్చేదీ నిర్ధారణగా తెలియదు దీనికి వైద్యుల పర్యవేక్షణ క్రింద కార్టిసోన్ మొదలయిన మందులను, మూత్ర విసర్జనకి మాత్రలు వాడవలసి ఉంటుంది

జి. ఎస్. ఆర్ — బోధన్

నాకు అప్పుడప్పుడూ విరేచనంతోపాటు కొంత రక్తం కూడా పడుతుంది అందుకు కారణం ఏమిటి ? ఏ మందులు వాడాలి ?

★ మీరు మల పరీక్ష చేయించుకుని అందులో అమీబాగాని ఉన్నదీ లేనిదీ పరీక్ష చేయించుకోవాలి అలాగే మోషన్ కల్చర్ చేయించుకోవటంవల్ల బాసిల్లరీ డిసెంటరీ ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది ఈ రెండూ కానప్పుడు ప్రాక్టోస్కోపీ, సిగ్మాయిడోస్కోపీ చేయించుకోవలసి ఉంటుంది

ఈ ఫలితాలను ననుసరించి చికిత్స చేయించుకోవాలి

టి ఆర్. కె — చిలకలూరిపేట


నా వయస్సు 21 సంవత్సరములు నాకు అంగముమీద కురుపులులాగా లేచినవి అవి గనేరియా అని అనుమానముగా వున్నది ఈ వ్యాధికి నివారణోపాయము తెలుపప్రార్థన

★ గనేరియా రోగంలో అంగంమీద కురుపులు లేవటం జరుగదు అంగంమీద కురుపులు షాంక్రాయిడ్ అనే సుఖరోగంలోను, లింఫోగ్రాన్యులోమా ఇన్‌గ్వైనాలీ అనే సుఖరోగంలోను ఏర్పడతాయి రోగాన్ని నిర్ధారణ చేయటం ముఖ్యం రక్త పరీక్షవల్ల, ఆ కురుపులలోనుంచి కారే రసిని పరీక్షించటంవల్ల రోగ నిర్ధారణ చేయవచ్చును చికిత్స చేయటం దానిమీద ఆధారపడి ఉంటుంది

బి ఎం. కె. — బెండమూర్లంక

నా వయస్సు 18 సం॥లు చిన్నప్పట్నుంచీ చదువంటే పిచ్చి ఇష్టం — విపరీతంగా చదువుతాను చిన్నప్పటినుంచి పుస్తకాలు మరీ దగ్గరగా పెట్టి చదవటం అలవాటు దూరంగా పెడితే కనిపించవు దూరంగా ఉన్న మనుషులు, వస్తువులు, అక్షరాలు కనబడవు

★ మీకు ఉన్నది షార్టుసైట్ (మయోపియా) దీనికి నేత్ర వైద్యులు (ఆఫ్తాల్మాలజిస్టు) పరీక్ష చేసి కళ్ళజోడుగాని, కాన్‌టాక్టు లెన్సుగాని వ్రాసి ఇస్తారు ★



మాయింటి రామాయణం

భమిడి వెంకటేశ్వర్లు

రాత్రి పదకొండు గంటలు కొట్టింది, గోడ గడియారం

కాలింగ్ బెల్ శబ్దంతో వెంటనే మెలకువ వచ్చింది అనూరాధని లేపి, తలుపు తీయమన్నాను నాకు లేచేందుకు బద్ధకంగా వుంది తనకు అసలు నా మాట వినబడలేదులా వుంది

కాలింగ్ బెల్ మళ్ళీ మోగింది

నేను లేచి తలుపు తీసాను

ఎదురుగా అమ్మా! నాన్న! వాళ్ళ చేతుల్లో రెండు సూట్‌కేసులు వున్నాయి ఎక్కడనుంచి వస్తున్నట్లు? ఊరు వెడుతూ, నాతో చెప్పేందుకు వచ్చారేమో? అయితే మాత్రం యీ సమయంలో వస్తారా? వారం రోజుల క్రితం మల్కాజిగిరి వాళ్ళింటికి వెళ్ళివచ్చానే? ఆ తర్వాత జరిగిన విషయాలు నాకేమీ తెలియవు

మా పెద్దబావగాని, సోమేశంగాని ఈమధ్య ఫోను చేయడంలేదు

అమ్మ, నాన్న లోపలకు వచ్చి సోఫామీద కూర్చున్నారు ఇంతలో అనూరాధ లేచింది అమ్మ నాన్నతో కళ్ళతో ఏదో "వద్దు" అన్నట్లు సౌజ్ఞ చేయడం గమనించాను

"భోజనం చేసారా? అక్కడంతా బాగున్నారా? ఏవిటి, ఇంత రాత్రిపూట" అడుగుతోంది అనూరాధ

అన్నింటికి వాళ్ళు మౌనంగా తలూపారు

"అక్కడేదో గొడవయి వుంటుంది అందుకే ఇలా వచ్చేరు ఇప్పుడు కదిలిస్తే తీగంతా కదులుతుంది చుట్టుపక్కలవారికి నిద్రలుండవు నాన్న కోపం, ఆవేశం తెలిసిందే? ఆ కోపంతో ఏడు తరాల వాళ్ళందరూ బతికొస్తారు తెల్లారేక ఎటూ తెలుస్తుంది" అనుకొన్నాను

పావుగంట తర్వాత, అనూరాధ యిద్దరికీ వడ్డించింది ఈ లోపల మడతమంచాలు వేసి పక్కలు సిద్ధం చేసాను

వాళ్ళు పడుకొనేసరికి గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది

పడుకున్నానన్న మాటేగాని, నిద్ర రావటం లేదు ఏవో ఆలోచనలు జ్ఞాపకాలు తెరలు తెరలుగా గుర్తుకు రాసాగాయి

* * *

ముప్ఫై అయిదేళ్ళ వయసులో, పదహారేళ్ళ ఉద్యోగ అనుభవం వుంది పదకొండేళ్ళ క్రితం అనూరాధతో పెళ్ళయితే, ఇద్దరు కూతుళ్ళకు తండ్రి ననిపించుకొన్నాను

నాన్న తరచు అంటుంటాడు, "ఎంతసేపూ పనికిరాని ఆ పత్రికలు చదవకపోతే, డిపార్ట్‌మెంటల్ పరీక్షల కోసం పుస్తకాలు చదవకూడదురా? పోనీ ఎక్కడైనా "పార్ట్‌టైం" చేయకూడదూ? ఎంకాం ఎందుకు చదివినట్లు? ఇలా అయితే రేపు యిద్దరు కూతుళ్ళకు వేల కట్నం యిచ్చి పెళ్ళిళ్ళు ఎలా చేస్తావ్?" అని ఆయన మాటల్లో ముగ్గురు కూతుళ్ళకు తను పడ్డ శ్రమ కష్టం కనిపించింది

గౌరవంగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, జీతం చాలటం లేదని, అర్హతలున్నాయని, మన అవసరాలు తీర్చుకునేందుకు — మరో విధంగా సంపాదించి ప్రభుత్వాన్ని మోసం చేయడం నా కిష్టం వుండదు

పదేళ్ళ క్రితం, నాన్న నా కోరిక మీద హైదరాబాదు ట్రాన్స్‌ఫరు చేయించుకొన్నాడు

నాకు ఇద్దరు తమ్ముళ్ళు — సోమేశం, రామేశం

ముగ్గురు చెల్లెళ్ళు — పెద్దదానికి మాత్రం పెళ్ళి అయింది

సోమేశం ఢిల్లీలో పనిచేస్తున్నాడు వాడికి ఇద్దరు కొడుకులు

విజయవాడ అంటే నాకు వల్లమాలిన అభిమానం అక్కడ నేను ఎస్సెల్సీ, పియుసి, బికాం చదివాను డిగ్రీ చేతికి రాకుండానే, గుమాస్తాగా ఉద్యోగం వచ్చింది అక్కడ నాలుగేళ్ళు పనిచేసాక, యుడిసిగా ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం వస్తే, హైదరాబాదు చేరాను

అంతా కలిసే వుంటున్నాము నాన్న తరచు క్యాంపుల్లో తిరగటంవల్ల, ఇంటి బాధ్యత నామీదే పడింది ఉమ్మడి కుటుంబంలో ఖర్చు బాగానే అయేది అమ్మ దగ్గర, డబ్బు అవసరమయితే తీసుకోమని నాన్న చెప్పటం, తీరా అమ్మని అడిగితే "నా దగ్గిరేం వుందిరా నీకే యిచ్చారుగా మీ నాన్న!" అనేది

ఆ మాటల్లోని అర్థం అప్పట్లో తెలిసేది కాదు

మరో ఆరునెలలకు, సోమేశం కూడ హైదరాబాదు ట్రాన్స్‌ఫరై వచ్చాడు వాడినికూడా తనతోపాటే వుండమన్నారు, అమ్మ—నాన్న!

వాడు తనవాటా కింద వందరూపాయలిచ్చేవాడు నాన్న మూడొందలు నా వాటా కింద జీతం అంతా అయేది

క్యాంపునుంచి రాగానే యింటి ఖర్చుల గురించి అడిగేవాడు "ఇంత అయింది" అని చెప్పలేకపోయేవాడిని

నాన్నతో అయిన ఖర్చు గురించి చెప్పలేక, ప్రావిడెంటు ఫండు నుంచి అప్పు తీసుకొనేవాడిని

అందరూ ఏవో కబుర్లు చెప్పుకొనేవారు నేను చూస్తుంటే ఆపేసేవారు ఎందుకోమరి? అర్థమయేది కాదు

రామేశానికి ఎందుకో చదువు అబ్బలేదు దానికి కారణం నాన్నే అని చెప్పాలి అమ్మ వాడిని గారాబం చేసేది జీతం తెచ్చి నాన్న వాడి చేతిలో పెట్టేవాడు వాడు ఇంటిఖర్చులకు మూడొందలు నా ముఖాన పారేసేవాడు ఓ వంద దగ్గరుంచుకొనేవాడు మిగిలినదంతా సేవింగ్సు, రికరింగు అకౌంట్లలో



వేసేవాడు. ఏడ్చి మొత్తుకున్నా ఒక్కరూపాయి యిచ్చేవాడుకాదు. చిన్నప్పట్నుంచీ "పొదుపు" చేయడానికి అలవాటు పడటంతో చదువుపట్ల నిర్లక్ష్యం పెరిగింది. ఇంటరు రెండుసార్లు తప్పాడు.

అప్పుడప్పుడు నాకనిపించేది, "ఈ దేశానికి వీడు కనుక ఆర్థికమంత్రి అయితే ఉద్యోగులకు జీతాలు చచ్చినా పెంచడు" అని.

* * *

ఎందుకో, నాకు ఇంటిస్థలం కొనాలని, ఇల్లు కట్టాలని అనిపించేది. స్థలంకోసం దిల్‌షుక్‌నగరు వైపు దాదాపు రెండేళ్ళు ప్రయత్నించేను. ధర కుదరక, అమ్మేవాళ్ళు కలవక, ఇతర కారణాలవల్ల, నా వుద్దేశం నెరవేరలేదు.

ఇలావుండగా ఓరోజు ఆఫీసు హౌసింగుసొసైటీ వాళ్ళు ప్రస్తుతం కాకతీయ నగరుగా పిలువబడుతున్న ప్రాంతాన్ని, స్థలాలుగావేసి అమ్ముతున్నట్లుగా ప్రకటించారు.

నాన్నను ఓరోజు స్థలం చూపించేందుకు తీసుకువెళ్ళాను.

"ఇదంతా రేగితోట. ముళ్ళూ! ఇక్కడ కొనటం దండగ! అగ్గిపెట్టె కావాలంటే ఆమడ దూరం వెళ్ళాలి. అర్ధరాత్రి ఎవరైనా రోడ్డుమీద గొంతుపిసికి పారిపోయినా దిక్కుండదు." చెప్పాడు.

ఈరోజు ఆ కాలనీచూస్తే ఎంతో బాధ కలుగుతుంది.

ఆ తరువాత ఆఫీసులోనే సుబ్బారావు అనే ఆయన, మెహదీపట్నం బస్‌డిపో దగ్గర ఇళ్ళస్థలాలు అమ్ముతున్నట్లు తెలిసింది. వెంటనే చూసేందుకు బయలుదేరి, వెయ్యి రూపాయలు అడ్వాన్సుగా కట్టేసేను.

ఈసారి స్థలం చూపించేందుకు ఎవరినీ తీసుకెళ్ళలేదు. ఇదివరకటి అనుభవం హెచ్చరించటం వలన.

స్థలం కొనేందుకు నాన్న ఆరువేలు అప్పుగా యిచ్చేడు. ఆఫీసుద్వారా ఇంటి నిర్మాణానికి పాతికవేలు అప్పు దొరికింది. మరో పదివేలు స్నేహితులదగ్గర స్వంతపరపతి ఉపయోగించి పుచ్చుకున్నంతలో ఓమోస్తరు సౌకర్యాలతో ఇల్లు కట్టేను. నాలుగు నెలలకోసారి ప్రావిడెంట్‌ఫండు, బ్యాంకునుంచి తీరిన బాకీని తిరగతోడుతూ ఇంటిమీద పెట్టవలసివచ్చింది. ఆఫీసువారికి "కంప్లీషన్ రిపోర్టు" యివ్వకపోతే జీతంలో కొంత భాగం నిలుపుదలచేసే ప్రమాదం వుండటంవల్ల!

* * *

మరో సంవత్సరం గడిచింది.

ఆఫీసులో కోపరేటివ్ బ్యాంకు ఇంటి అవసరాలు సమకూర్చుకొనేందుకు, "పర్చేజ్ అడ్వాన్సు" పథకం ప్రవేశపెట్టింది. అందులో డబ్బు తీసుకొని కుక్కరు, సోఫా, కుట్టుమిషను, స్టీలుసామగ్రి కొనటం జరిగింది.

ఆ సామానులు యింట్లోవారికి అనుమానం కలిగించాయి. ఉమ్మడి కుటుంబ ఖర్చుల్లో మిగుల్చుకొని, అవన్నీ కొన్నానన్న అభియోగం ఓ రోజు బయటపడింది.

ఇంటి సంగతులేవీ నాన్నకు తెలిసేదికాదు.

మా ఇంటి రామాయణం

చెప్పినా పట్టించుకొనేవాడు కాదు.

ఆ మాటలు నా మనసును ఎంతో గాయపరిచాయి.

"మనస్పర్థలు రాకముందే ఎవరి ఖర్చులు వారు విడిగా పెట్టుకొంటే మంచిది. లేదా ఇంటి బాధ్యత రామేశంగాని, సోమేశంగాని తీసుకొంటే తెలుస్తుంది. లేకపోతే సోమేశాన్ని వేరే యిల్లు తీసుకోమని, అక్కడే అంతా వుండండి. బాగుంటుంది" అన్నాను.

ఎంతో బాధతో, ఆ మాటలు అనవలసి వచ్చింది.

కాలం మారకపోయినా, మనుషులు — వారి మనస్తత్వాలు ఎలా మారుతుంటాయో, ఆ సంఘటన ద్వారా తెలిసింది.

నాన్నతో ఈ విషయం చెప్తే, ఎంతో బాధపడ్డాడు.

సోమేశంతో మల్కాజిగిరిలో ఇల్లు చూడమని, తను వచ్చేసరికి మకాం అక్కడకు మార్చివుండాలని హెచ్చరించి నాన్న క్యాంపుకు వెళ్ళిపోయేడు.

* * *

వేరింటి కాపురంలో సోమేశం భార్య, అమ్మా తరచు ఘర్షణ పడేవారు. అత్తా కోడళ్ళ మధ్య తగవులు, గొడవులు యీనాటివి కాదు కదా? అయితే ప్రస్తుతం చదువుకొన్న కోడళ్ళు ఆ సాంప్రదాయాన్ని మరింత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉపయోగించుకొంటున్నారు.

కాలం ఎవరి ప్రమేయం లేకుండానే గడుస్తోంది.

అమ్మ రెండో కోడలు దగ్గర ఆరు నెలల కంటే ఎక్కువ కాలం వుండలేకపోయింది.

ఈసారి నాన్న విసుగుచెంది, వేరే యిల్లు చూసి, మకాం మార్చేసేడు. కుటుంబ బాధ్యత, ఖర్చులు రామేశం వహించాడు. వాడి ధాటికి ఎదురులేకుండాపోయింది.

* * *

మాకు విజయవాడలోను, స్వగ్రామంలోను రెండు యిళ్ళు వున్నాయి. స్వగ్రామంలోని ఇల్లు మా బాబాయి కొనబోతున్నట్లుగా ఎవరిద్వారానో తెలిసింది. ఆ విషయాన్ని అమ్మా—నాన్న ఎందుకో గోప్యంగా వుంచారు.

ఓ రోజు వాళ్ళని చూసేందుకు వెడితే, ఇంటి దస్తావేజులమీద సంతకం చేయమని నా ముందర వుంచాడు. కారణం అడగకుండానే సంతకంచేసి యిచ్చివేసాను.

ఆ డబ్బుతో రెండో చెల్లెలి వివాహం జరిగింది.

ఒకసారి పిల్లల స్కూలు ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం వగైరా ఖర్చులకోసం మూడొందలు అవసరం వచ్చి నాన్నను అడిగేందుకు వెళ్ళాను.

కాని ఆ రోజు నాన్న క్యాంపునుంచి రాలేదు.

వచ్చిన విషయంగురించి అమ్మతో చెప్పాను. ఆవిడపేర కూడా బ్యాంకులో డబ్బు వుంది.

"ఎప్పుడూ నీకు డబ్బుగురించేనే ఆలోచన? ఇక్కడేమైనా డబ్బురాశులు పెట్టుకొని కూర్చున్నామా?" అన్నాడు రామేశం.

అమ్మకూడా వాడినే సమర్థించింది.

డబ్బు అవసరమైతే, నాన్నని కాకపోతే ఎవరిని అడగాలి? నేను వారి కొడుకునుకానా? నాకామాత్రం హక్కులేదా? వాడెందుకలా అన్నాడో తెలియలేదు.

"ఇంటికోసం యిచ్చిన ఆరువేలు యివ్వలేదని కోకు. అయినా నీ సంపాదన ఏమీ అడగలేదు కదా?" అన్నాను కోపంతో.

"అవన్నీ యిప్పుడెందుకురా! ఇస్తే యివ్వచ్చు. నిన్ననే రెండువందలు తెచ్చాను. ఇంకోవంద వుంటు దేమో" అంది అమ్మ.

విజయవాడలో నేను నాలుగేళ్ళు పనిచేసినప్పుడు జీతం అంతా అమ్మ చేతిలోనే పెట్టేవాడి నా కారణంగానే సోమేశం వాల్తేరులో ఎం.ఎ. చదివాడు. అప్పటికింకా పెద్దచెల్లెలుకు పెళ్ళికాలేదు. నా జీతంలోంచి వేరే మిగుల్చుకొన్నదేదీలేదు. వంట గ్యాసు కొనేందుకు డబ్బుకోసం నాన్నకు రాస్తే,

"వంటగ్యాసు చాలా ప్రమాదం. గ్యాసువల్ల ఎన్నో యిబ్బందులున్నాయి, నేనందుకు యిష్ట పడను." అంటూ అమ్మ ఉత్తరం రాయించింది.

అయితే నా సరదాని ఓ స్నేహితుడు తీర్చాడు.

నన్ను వాళ్ళు అయిదువేల కట్నానికి అమ్మి నప్పుడు, మిగిలిన డబ్బుతో విజయవాడలో యిల్లు కొనేందుకుపయోగించారు. వాళ్ళు. కాని సోమేశం విషయంలో మరోలా ఎందుకు ప్రవర్తించేరు?

వాడి వివాహం ద్వారా ఎనిమిదివేలు కట్న వచ్చింది. ఖర్చులు పోగా మిగిలిన డబ్బు మూడువేలు అమ్మ వాడిపేరున బ్యాంకులో వేయించింది. ఇంటి సామానులు, వంట సామగ్రి వాడి సమకూర్చారు.

నాకేం యివ్వారని? ఇవన్నీ అమ్మకు గుర్తు చేయనవసరం లేదు. ఒక తల్లి కన్న సంతానంపట్ల, ఎందుకిన్ని తేడాలు?

ఎప్పుడైనా అనూరాధ ఆ ప్రస్తావన తెస్తే, "వాళ్ళు ఏమీ యివ్వలేదని మనం బాధపడకూడదు. ఎవరికెంత ప్రాప్తం, అంతే లభిస్తుంది" అంటూండే వాడిని.

ఒకరి పెట్టుపోతలపై ఆధారపడటం ఎందుకో నాకు యిష్టంలేదు.

నేను వచ్చిన విషయం నాన్నకు తెలిసి, ఆఫీసుకు ఓ రోజు వచ్చి "ఈ వెయ్యి రూపాయలు దగ్గరుంచుకో! ఇంట్లో ఎప్పుడూ డబ్బు అడక్కు!" అంటూ చెప్పాడు.

* * *

నేను ఇల్లు కట్టేనని అందరికీ ఈర్ష్యగా వుండేది. మొదట్లో అందరూ "హైదరాబాదులో ఇల్లు ఎందుకురా?" అన్నవారే!

సోమేశం ఆఫీసు సొసైటీ ద్వారా ఇంటి స్థలం కొన్నాడు. పెద్దబావచేత కూడా కొనిపించాడు.

మరో నాలుగు నెలలకు, నాన్న రామేశం పేరున పన్నెండువేలు పెట్టి స్థలం కొన్నాడు.

"వాడికి చదువులేదు. మీ కంటే చిన్న ఉద్యోగి. ఈ స్థలం వాడి పేరున కొన్నందుకు మీరేమీ బాధపడకూడదు" అన్నాడు నాన్న ఓసారి.

ఈ స్థలం కొన్న నెలకు, ఆ విషయం నాతో చెప్పేరు.

వారానికోసారయినా నేను మల్కాజిగిరి వె వాడిని. కాని తరచు అలా వెళ్ళటం వలన నన్నెంత తేలికగా చూడబడేవాడినో గ్రహించలేకపోయాను


వెన్నెల మోమును
మంగళకరమైన
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి
ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల పుష్ప
విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం
చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో
తయారుచేయబడు ఐటెక్స్ తిలకం
చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE ALUMINIUM
EYETEX
SHAKE WELL
EYETEX

మా ఇంటి రామాయణం

అయినా వెరుతూ వుండేవాడిని !

విజయవాడలో ఇల్లుపాతికవేలకు అమ్మేసినట్లు, దస్తావేజులమీద సోమేశం నా సంతకం చేసేసినట్లు తర్వాత తెలిసిన విషయం

''ఇది నిజమేనా ?'' అని అడిగితే, తలూపాడు వాడు

తను అమ్మాలనుకొంటున్న విషయం, ఓసారి ఎప్పుడో నాన్న చెప్పినట్టు గుర్తుంది దస్తావేజు కాగితాలు నా దగ్గరికి రాకపోయేసరికి, ఆ బేరం యింకా తేలలేదనుకొన్నాను

ఇంటి పెద్దకొడుకుగా నా పరిస్థితి అది !

*   *   *

''రేపు అయిదో తారీఖున నువ్వు శంకుస్థాపన చేసేందుకు రావాలి'' చెప్పాడు నాన్న ఓ రోజు ఆఫీసుకు వచ్చి

రామేశానికి ఉపనయనం కాలేదు తాతగారు పోయి ఏడాది కాలేదు కాబట్టి, అమ్మా — నాన్న పీటలమీద కూర్చోకూడదుట సోమేశం చేత చేయించడం అమ్మకు ఇష్టం లేదుట

పై కారణాల దృష్ట్యా అనూరాధ, నేను పీటలమీద కూర్చుని ఆ కార్యక్రమం పూర్తిచేశాం

కొద్దిగానైనా అమ్మకు మామీద సదభిప్రాయం వున్నందుకు నాకెంతో సంతోషంగా వుంది

మరో నెల తరువాత ఇంటి నిర్మాణం ప్రారంభమయింది

''ఆస్‌బెస్టాస్ రేకులతో, మూడు గదులు అవుట్ హవుస్‌లా వేద్దామనుకొంటున్నారు మీ నాన్న '' అమ్మ చెప్పింది

రామేశానికి ఆఫీసు ద్వారా లోను వచ్చాక కట్టుకుంటాడని, మాకు యీ మూడు గదులు చాలని ఆవిడ ఉద్దేశం

నెల తరువాత, కట్టుబడి ఎంతవరకూ వచ్చిందో చూద్దామని స్థలం దగ్గరికి వెళ్ళాను

ఆశ్చర్యం ! అందులో ఆరు గదులకు పునాది వేయబడివుంది అమ్మ నాతో అలా ఎందుకు చెప్పింది ? రామేశానికిగాని, సోమేశానికిగాని నాకీ విషయం చెప్పేందుకు యిష్టం లేదేమో ?

ఇంట్లో నాన్న పెత్తనం ఏమీలేదని మరోసారి ఋజువయింది

రామేశానికి ఎంతో ముందుచూపు జాగ్రత్త తన సంసారానికి కావలసిన వస్తువులు, సామగ్రి అంతా ఏర్పరచుకొంటున్నాడు తనకేమీ, వచ్చిన జీతం యివ్వడని నాన్న అంటుంటాడు అప్పట్లో నాకెందుకు అటువంటి ఆలోచన కలగలేదో మరి ? ఇప్పట్నుంచే వాడిలో ''నాది'' అన్న భావం ఏర్పడటం, నాకెంతో సంతోషాన్ని కలిగిస్తుంది

ఇంటి నిర్మాణం చురుకుగానే సాగుతోంది ఇంటికప్పు వేసేందుకు బ్లాకులో సిమెంటు వంద బస్తాలు కొన్నాడు నాన్న ! అవినీతిని, చీకటి బజారుని విమర్శించే నాన్న యిలా 'చీకట్లో' కొనటం ఆశ్చర్యాన్ని కలిగించింది

మూడో చెల్లెలు వివాహం విషయం రామేశం తీవ్రంగా ప్రయత్నించేవాడు మాకు గోత్రం, శాఖల పట్టింపులేదు తనకు పెళ్ళిచేసి పంపేస్తే, నాన్నకు మరీ చీకూ చింత, బరువు బాధ్యతలుండవని వాడి ఆలోచన ఏమో ?

అదీ నిజమే మరి ! హర్షించదగిన విషయం కాదా ?

మా అత్తయ్య (నాన్న చెల్లెలు)కు ఒక్కడే కొడుకు అతన్ని రెండో చెల్లెలు కోసం అడిగేం కాని వాళ్ళు అంగీకరించలేదు మూడోదానిని చేసుకోవాలను కొంటున్నారుట కాని అమ్మకు యిష్టం లేదు

కారణం అతను నిరుద్యోగి కావటమే !

నాన్న కోరిక నెరవేరేలా కనబడలేదు

*   *   *

జనవరి నెలలో నాన్న రిటైరవడం, రామేశం స్నేహితుల ద్వారా పోస్టల్ అకౌంట్సులో పనిచేసే ఓ కుర్రాడిని వరుడిగా ఎంచటం, పదివేల కట్నంతో అతను మూడో చెల్లెలుకు భర్త కావడం — అంతా కాకతాళీయంగా ఓ నెలరోజుల్లో జరిగిపోయింది

వివాహం మా యింట్లో జరిగింది రామేశం యింట్లో చేసేందుకు వీలుపడలేదు — కరెంటు, నీటి సౌకర్యం లేకపోవటంవల్ల, మగపెళ్ళివారు మా యింట్లో చేయమని కోరటంవల్ల

పేరుకు ఇల్లు రామేశంది శంకుస్థాపన, గృహప్రవేశం నేను, అనూరాధ చేశాం నాన్న అరవై వేల దాకా ఖర్చు చేసాడు అమ్మ మాత్రం ఇల్లు ''మాది'' అంటుంది ఇది ఎలా దారి తీస్తుందో మరి ?

పెళ్ళికి దాదాపుగా ఇరవైవేలు ఖర్చు అయిందట !

ఈ విషయమే వో రోజు అమ్మతో ప్రస్తావించాను

''విజయవాడలో ఇల్లు అమ్మేస్తే, మూడోదాని పెళ్ళి అయింది'' అని అయితే ఇంటిమీద పెట్టుబడి ఎక్కడిది ! ఇలా అడిగినందుకు అందరూ కలిసి నానా విధాలుగా అక్షింతలు వేశారు నిజంగా అది వూహించని సంఘటన మలుపు !

నాన్న మాట తీరులో కూడా మార్పు కనిపించేసరికి, నాకెంతో ఆశ్చర్యం కలిగింది ఆ యింట్లో నాన్న పెద్దకూతురు, సోమేశం కుటుంబాలని పెట్టుకొన్నాడు ఆ విధంగా వారికి బయట ఇచ్చుకోవలసిన అద్దె నూటఏభైరూపాయలదాకా మిగులుతుందన్నమాట !

నాన్నమాటవరసకు నాతో కూడా చెప్పాడు కాని నా సంగతి అందరికీ తెలిసిందే ! రాజకీయంలా మాట్లాడేవారికి దూరంగా వుంటేనే మంచిదని నా వుద్దేశం !

*   *   *

ఓరోజు పెద్దబావ ఫోనుచేసాడు

''రామేశానికి పెళ్ళిట తనని, సోమేశాన్ని యిల్లు ఖాళీచేయమని చెప్పాట్ట ! నాన్న అమ్మ యీ విషయంలో ఏమీ అనలేదుట!'' అని

రామేశానికి, మా అత్తయ్యకూతురు రాజేశ్వరి నివ్వాలని ఎప్పుడో నిర్ణయమయింది వాడు కూడ తనంటే సరదాపడేవాడు నాన్న మాత్రం చెల్లెలు కొడుక్కి కూతురు నివ్వకపోయినా వాళ్ళకూతురిని మూడోకోడలుగా చేసుకోవాలని ఎంతో వుబలాటపడేవాడు! మొదటి, రెండో కోడళ్ళు తమంటే యిష్టపడరుట తెలిసినవారు బంధువులు అయితే గౌరవిస్తారట, చెల్లెలు కూతురయితే కళ్ళకద్దుకొని పూజిస్తుందట అన్నయ్య, వదినలంటే తన చెల్లెలుకు ఎంతో అభిమానం, ప్రేమట !

ఈమధ్య వాళ్ళింటికెళ్ళటం తగ్గించాను వారి మాటల్లో హేళన అపహాస్యం తేలికభావం కనబడేది దూరంగావుంటే మంచిదనిపించింది అతి కొద్దికాలంలోనే ఎన్నోమార్పులు

*   *   *

రామేశానికి, రాజేశ్వరికి పెళ్ళయిపోయింది

కాని కట్నంతీసుకోకుండానే నాన్న తనముద్దుల మూడో కోడలుని తెచ్చుకున్నాడు పెళ్ళివిషయం రామేశం నాతో చెప్పనేలేదు

అమ్మ, నాన్నమాత్రం శుభలేఖ యిచ్చి రెండు నిముషాలు కూర్చుని వెళ్ళారు ఆఫీసులో సెలవు దొరక్కపోవటంతో, మేమెవరం పెళ్ళికి వెళ్ళలేకపోయాం ! పెళ్ళయ్యాక మా అత్తయ్య కూతురుని దిగబెట్టేందుకు హైదరాబాదు వచ్చింది మా యింటికి చుట్టం చూపుగా వచ్చింది ఓ రోజు !

''ఏరా ! నీ తమ్ముడు పెళ్ళికి రాలేదూ ?'' అని ప్రశ్నించింది ఆవిడ

నేనేమీ చెప్పలేకపోయాను ఆ పూట మా యింట్లో భోజనంచేసి అత్తయ్య వెళ్ళిపోయింది

అప్పుడప్పుడు కొందరు అడిగేవారు ''ఆ యిల్లు మీ తమ్ముడికేనా ? లేక మీ ముగ్గురికీనా ?'' అని

''నాకుమాత్రం అందులో భాగం వుండదు '' అని చెప్పేవాడిని సోమేశానికి ''వుండవచ్చునని'' నా అభిప్రాయం

నాన్న మాత్రం తరచు అనేవాడు ''ఈ యిల్లు అమ్మేసి, వాడికి ఓ చిన్న యిల్లు కొంటాను ముగ్గురికీ తలో పాతికవేలు యివ్వాలనుకొంటున్నాను నా కెటూ ఏడు వందలు పెన్షను వస్తుంది ఏ కొడుకు దగ్గరున్నా మాకు వెళ్ళిపోతుంది '' అని అవి కొత్తగా వుండేవి

రామేశం ఒప్పుకొంటాడా ? ఆ యింట్లో సీలింగు ఫాన్లు, ట్యూబులైట్లు, మరికొన్ని అలంకారాలు ఏర్పరచినవాడు, నాన్న కోరికని తీరుస్తాడా ?

రాజేశ్వరి కాపురానికి వచ్చాకకూడ, నాన్న నాలుగయిదుసార్లు ఆ విషయం అనేవాడు రామేశం మెత్తబడినా, రాజేశ్వరి చస్తే అలా జరగనీయదు ఆమె గురించి నాకు చిన్నప్పట్నుంచీ తెలుసు తెలివైనది, మాటకారి అవసరమయితే ఎదిరించే గుణం తనది ! అన్నీ తల్లి బుద్ధులే !

*   *   *

రాజేశ్వరి కాపురానికొచ్చిన ఆరు నెలల్లో, అనూరాధ రెండుసార్లు వాళ్ళింటి కెళ్ళినా, తను మాత్రం మా గడప తొక్కలేదు రామేశం సరేసరి సోమేశం ఆరు నెలలకో, ఏడాదికో వస్తాడు

వాడికెంతసేపూ ట్యూషన్లు ఓవర్ టైములు డబ్బు సంపాదన తప్పితే వేరే ఆలోచన లేదు

పెద్దచెల్లెలు, బావగారూ అంతే !

ఎంతసేపూ నేను, అందరూ కావాలి

చూడాలని తాపత్రయపడటమే కాని, వారెవ్వరికీ ఎందుకుండవో?

ఇలా వున్నాయి, మా అనుబంధాలు... ఏవిటో?

మా యింటికొస్తే వారికి, మనిషికి మూడు రూపాయల ఖర్చు, గంట శ్రమ అవుతుందట! మరి నెలకు నాలుగుసార్లు నేను వెడితే, ఎంతవుతుంది?

* * *

మరో రెండు నెలల తరువాత —

అనూరాధ, నేను వాళ్ళింటికెళ్ళాం! నాన్న, అమ్మ విడిగా ప్రక్క వాటాలో వుంటున్నారు. నాన్న నేనిచ్చిన, భగవద్గీత పారాయణం చేస్తున్నాడు. అమ్మ పెరట్లో ఏదో చెట్లు నాటుతోంది!

"నీ ముద్దుల కోడలు నిర్వాకం వాళ్ళకి చెప్పవే!" అన్నాడు నాన్న. పదిహేను రోజుల క్రిందట, రాజేశ్వరి వారిద్దరిని వేరే వుండమని చెప్పిందట... ఇంటి దస్తావేజులు హస్తగతం చేసుకొందిట... తనకు పెన్షను వస్తుంది కాబట్టి, బయటెక్కడైనా వుంటే అద్దె యివ్వాలి కనుక, వంద రూపాయలు అద్దెగా తన కివ్వాలిట... అలా యిష్టం లేకపోతే తనకింకా యిద్దరు కొడుకు లున్నారని గుర్తు చేసిందట!"

మరెన్నో సంఘటనలు ... మార్పులు ... జరిగాయి రాజేశ్వరి అటూ యిటూ తిరుగుతూ అన్నీ వింటూనే వుంది.

అమ్మ ఎంతో బాధపడుతూ చెప్పింది.

* * *

ఓ రోజు నాన్న ఆఫీసుకు వచ్చాడు. రామేశం, రాజేశ్వరిల ప్రవర్తన గురించి చెప్పసాగాడు.

ఇల్లు అమ్మేందుకు దస్తావేజులు యిమ్మంటే కేకలు, దీవాట్లు వేసిందట ... ఏరికోరి తెచ్చుకొన్న మేనకోడలు ఏకు మేకు అయి కూర్చుందిట! రెండో కోడలు సరేసరి! సోమేశం విషయం తెలిసిందేకదా?

కొడుకులు కోడళ్ళు యిలా తయారయ్యేరని ఆయనెంతో బాధపడ్డాడు.

క్రితంరోజు రాజేశ్వరికి, అమ్మకు పెద్దగా పోట్లాట జరిగిందట. ఇద్దరిమధ్య మాటలు జోరుగానే పెరిగాయిట. తను ఏదో పనిమీద సికింద్రాబాదు వెళ్ళాడుట ... ఓ వందరూపాయి లిమ్మని అమ్మని అడగటంతో తగవు ఆరంభ మయిందట ... రాగానే తనతో చెప్పే, నాన్నకూడా ఆమెను మందలించాడుట.

"మేనకోడలువని నిన్ను వాడికి కట్నంలేకుండా చేసుకొన్నాను ... అంతేకాని నువ్వో అందగత్తెవని... వాడికింక పెళ్ళికాదనికాదు ... నా చెల్లెలు మొహం చూసి నిన్ను యింకా యింట్లో వుండనిస్తున్నాను. జాగ్రత్తగా వుంటేసరి ... లేకపోతే నీ యింటికి పోవల్సివుంటుంది...." ఆయనలో ఆవేశం, కోపం తారాస్థాయికి చేరాయి.

"ఆ పని చేయవలసింది మీరేనని మరిచి పోతున్నారేమో? ఈ యిల్లు నా భర్తది ... ఇక్కడ మీకేం అధికారం లేదు ... ఏదో మా అమ్మకు అన్నగారివి కాబట్టి యీ మాత్రమైనా మర్యాదగా మాట్లాడవలసి వచ్చింది ... ఎవరితో ఎలా మాట్లాడాలో నాకు బాగా తెలుసు!" రాజేశ్వరి గొంతులో స్వరం పెరిగింది. ఆమెలో ఏదో అహం... గర్వం గుర్తించారాయన.

నాన్న ఇంకేమీ మాట్లాడలేకపోయాడు. రాజేశ్వరితో వాదించటం వలన ప్రయోజనం లేదు రామేశం పెళ్ళాం కొంగుకే తాళి కట్టినట్టుగా, ఏమీ మాట్లాడలేకపోయాడు. ఆఖరివాడు, చిన్న ఉద్యోగస్థుడని స్థలం వాడి పేరున కొని, అరవై వేలతో యిల్లు కట్టించి యిచ్చిన పొరపాటు నాన్న గుర్తించాడు. సోమేశం పదివేలు రాబట్టేవరకూ సౌమ్యంగా ప్రవర్తించి, వెళ్ళిపోయాడు. ఎటూ సహాయం పొందనివాడు, ఏమీ మాటలు అనకుండా గౌరవంగా వుంటున్నది పెద్దాడు మాత్రమే!

ఏ ముఖం పెట్టుకొని వాడి దగ్గరకెళ్ళాలి? చూస్తూ చూస్తూ వాళ్ళనిలా వదిలిపెట్టిపోవడానికి ఆయనకు మనసంగీకరించలేదు.

రాజేశ్వరి అన్నమాటలతో బాధతో అమ్మ వంట ప్రయత్నం చేయలేదు. జరిగిన విషయం పెద్దదే!

యూకలిప్టస్ కార్లు!

జపానులోని కాన్సె ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ, సుజికి మోటారు కంపెనీల వారు ఇటీవల ప్రయోగాత్మకంగా యూకలిప్టస్ ఆయిల్ ఇంధనంగా ఉపయోగించి కార్లను నడిపారు. ఈ యూకలిప్టస్ కార్లు గ్యాసోలిన్ కార్లను అధిగమించగలవని ఈ ప్రయోగాలలో తేలింది. ఇంజను వేగము, యాక్సిలిరేషన్లలో యూకలిప్టస్ కార్లు గ్యాసోలిన్ కార్లతో సమానంగానే వున్నప్పటికీ, ఇది నైట్రోజను ఆక్సైడును తక్కువగా విడుదల చేస్తాయి. ఇంధనంగా యూకలిప్టస్ ఆయిల్ గ్యాసోలిన్ కంటే పది శాతం ఎక్కువ సామర్థ్యాన్ని కలిగి వుంటుందని ఈ పరీక్షల్లో తేలింది. గ్యాసోలిన్ కార్లను కొద్ది మార్పులతో యూకలిప్టస్ కార్లుగా మార్చవచ్చు. అయితే యూకలిప్టస్ ఆయిల్ ఖరీదును మాత్రం తగ్గించవలసి ఉంటుంది.

దాన్ని నాన్న ఓ సవాల్‌గా తీసుకొన్నాడు కాని ఆయన అంతకన్నా ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలోవున్నాడు.

మరో పదిరోజులు గడిచాయి.

* * *

తెల్లవారుఝామున పాలవాడి కాలింగ్ బెల్ శబ్దంతో నిద్ర చెదిరిపోయింది. అప్పటికే నాన్న లేచి కూర్చుని, గెడ్డంకింద చేయి పెట్టుకొని ఏదో ఆలోచిస్తున్నాడు. అమ్మలేవబోతోంది.

అనూరాధ లేచి చీర సవరించుకొంటోంది. పిల్లలిద్దరూ నిద్రపోతున్నారు. వారికింకా తాత, నాయనమ్మ వచ్చినట్లు తెలియదు.

అమ్మలేచి వాకిలి తుడిచి, కళ్ళాపుచల్లి, ముగ్గు పెట్టింది. అనూరాధ కాఫీ ప్రయత్నం చేస్తోంది.

మరో అరగంట తరువాత క్రితంరోజు జరిగిన దంతా చెప్పాడు నాన్న! సూట్‌కేసు తీసి అందులో నుంచి ఓ చెక్ తీసి నా చేతిలో వుంచాడు.

అది పదిహేనువేల రూపాయలకు రాసిన చెక్

"ఒరేయ్! పెద్దాడా, దీన్ని నీ దగ్గర వుంచరా ఇది పాపాయికి యిచ్చే బహుమతి. కాదనకు నీక్కూడా నామీద కోపంవుందా?" అన్నాడు.

ఆయన కంటిలో కన్నీటి తెర గమనించాను.

"మేమిద్దరం నీదగ్గరే వుంటాం! మీరు పొమ్మన్నా ఎక్కడికీ వెళ్ళేదిలేదు... ఆ యింటితో మాకు రుణం తీరిపోయింది..." ఇంకా ఏదో చెప్ప బోతుంటే అనూరాధ కాఫీ తెచ్చిపెట్టింది.

మరికొంచెంసేపు రామేశం, రాజేశ్వరిలగురించి చెప్పాడు.

ఆయన కళ్ళల్లోను, మాటల్లోను—విచారం పశ్చాత్తాపం! అమ్మలో కూడా మార్పు కనబడింది నాకేం మాట్లాడేందుకు తోచలేదు.

"చిన్నవాళ్ళు ... వాళ్ళేదో తెలివితక్కువగా ప్రవర్తించేరని మీరు సీరియస్ అయిపోతే ఎలా చెప్పండి! వాళ్ళని మీరు క్షమించాలి" అన్నాను, అంతకన్నా ఏం మాట్లాడాలో తెలియక.

"చిన్నవాళ్ళు అయితే జాగ్రత్తగా మాట్లాడాలి. పెద్దవాళ్ళు అన్న గౌరవం వుండాలి...ఆ రామేశం గాడికేం రోగం!...పెళ్ళాన్ని సమర్థిస్తూ మాట్లాడతాడా! పెళ్ళయ్యేవరకు అమ్మ, నాన్న చుట్టూరా తిరిగి, ఆవిడ రాగానే ఆ కొంగుకింద దూరుతాడా? వెధవ! కనిపెంచిన తల్లిదండ్రులకంటే ఈరోజు వచ్చిన పెళ్ళాం ఎక్కువయిందా?" ఆయన యింకా మాట్లాడబోతుంటే, మరో టాపిక్‌లోకి దింపాను.

నేను వెళ్ళి రామేశాన్ని, రాజేశ్వరిని మందలించా లనుకొన్నాను. రాజేశ్వరిని చిన్నతనంనుంచి నేను ఎరుగుదును... ఎందుకో, తను నా మాట వింటుం దనే నమ్మకం నాకు ఏర్పడింది... అయినా పెద్దవాళ్ళ పెద్దరికాన్నే తోసిపారేసేక, నన్ను ఏమని లెక్క చేస్తారు?

నాకు జన్మనిచ్చి, పెంచి, పెద్దజేసిన నాన్న — అమ్మ నాకేం బరువు? వారిని చూడవలసిన కనీస బాధ్యత నాకుంది. ఒకరితో నాకేం పని? వారి పోషణకు నేనెటువంటి ప్రతిఫలం ఆశించకూడదు.

ఎవరో సినీ కవి అన్నట్లు "అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకం" అట! నిజమే నేమో! ఈ రోజుల్లో అన్న, తమ్ముడు, చెల్లెలు, తల్లి, తండ్రి అన్నవేవీ లేవు... అంతా డబ్బు, స్వార్థంతో నిండిపోయింది. రక్తసంబంధాలు, గౌరవాభిమానాలు అన్నీ డబ్బుకు దాసోహం అవుతున్నాయి.

రామేశం, రాజేశ్వరి, సోమేశం నాకు పరాయి వాళ్ళుకాదు. వారు నన్ను ఆ విధంగా భావించినా, నాకా దృష్టి లేదు. వాళ్ళు తప్పచేస్తే, దండించి సరిదిద్దవలసిన బాధ్యత నాకుంది.

ఇంతలో నా రెండో కూతురు "దంకూ దమ్మెకా" (అది దాని ముద్దుపేరు) లేచి తాతగారిని ప్రహరిగోడ దగ్గరకు తీసుకెళ్ళి, వారం రోజుల క్రితం ఆ గోడకు తగిలించబడిన పాలరాతి "నేం ప్లేటు" చూపించింది.

దానిమీద నాన్న పేరు వ్రాయబడినది!

ఆయన ఎంతో సంతోషించడం, కన్నీటిని అద్దుకోవడం నేను గమనించాను. ★



"ఓ ఆడది — ఓ మగాడు"లో
ఓ రాక్షసి — ఓ మొగుడు



కూరగాయల సంచిని నేలమీద తిరగబోసి, సుగుణమ్మ, దాసు చతికిలబడ్డారు భార్య కూరగాయలను వేటికవి సపరేట్ చేస్తూ లెక్కబెడుతూంటే, భర్త మాత్రం — పాపం బెదురు బెదురుగా చూస్తున్నాడు భార్య హఠాత్తుగా ఉగ్రరూపం దాల్చేసింది "ఈ వంకాయలెన్నయ్యా ?"

నెత్తిన తాటికాయ పడ్డట్లయింది భర్తకు అయినా, అంత తేలిగ్గా లొంగిపోయే ఘటం కాదు అందుకే "అరకిలో !" దబాయింపుగా చెప్పేశాడు

"ఇంకా రెండుండాలే ?"

"వంకాయలు లెక్కపెట్టి తేలేదే ! తూయించి మరీ తెచ్చాను "

భార్య కళ్ళు మరిన్ని నిప్పులు కక్కాయి "తూకం సంగతి నాకు బాగా తెలుసు పాతికేళ్ళనుండీ కాపురం చేస్తున్నాను అర కిలోకి ఎన్ని తూగుతాయో తెలీదూ ? చెప్పు నిజం చెప్పు !"

ఇంకాసేపుంటే తాను తగలడిపోవడం తప్పదని మానసికంగా ఒప్పేసుకుని, "చెప్పేస్తున్నానే వెధవది రెండు నెలల్నుంచి ముక్కు ఒకటే దురదపెట్టి చంపేస్తూంటేనూ — రెండు వంకాయలు వెనక్కిచ్చేసి, పది పైసలు తీసుకొని, ముక్కుపొడుం కొనుక్కున్నానే," జరగబోయేది చెయ్యి సరసం అన్నట్లు కళ్ళు మూసేసుకున్నాడు భర్త

"ఈ ముక్కుపొడుం వెనక్కిచ్చేసి, ఆ రెండు వంకాయలూ పట్రా "

"అందులో ఓ పట్టు పట్టేశానే "

"ఆ వంకాయలు తేకపోతే — నిన్ను ఓ పట్టు పడతా "

"ఇదికాదే వాడిప్పుడివ్వడే " సత్యభామచేత నెత్తిన తన్నించుకోబోయే కృష్ణమూర్తిలా ప్రాధేయపడ్డాడు భర్త

"అయితే, ఈ రాత్రికి పస్తు పడుకో !"

తన్నక వదిలిందనుకొని తృప్తిగా నిశ్వాస వదిలి, "హమ్మయ్య ! ఆ మాటన్నావ్ బావుంది," అన్నాడు భర్త

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో మాతన నటీనటులతో కె భానుప్రసాద్ నిర్మించిన కవిరత్నా మూవీస్ "ఓ ఆడది — ఓ మగాడు" చిత్రంలో సుగుణమ్మగా షహీదా రసూల్, దాసుగా శ్రీహరిమూర్తి నటించారు అలేఖ్య, రవీంద్ర, బాలాజీ, పప్పు, శశిధర్, బలరాం, గోవిందరాజు ఇతర పాత్రధారులు కొసరాజు సమర్పించే ఈ చిత్రానికి ఎం ఎస్ విశ్వనాథం సంగీతం, కె ఎస్ హరి ఛాయ, భాస్కరరాజు శిల్పం ఇతర ఆకర్షణలు



"భక్త జ్ఞానదేవ్"లో జ్ఞానోదయం

సూర్యోదయమైంది నదీతీరాన రమానంద స్వామి సంధ్యావందనం చేస్తున్నారు తన భర్తకు సన్యాసాన్నిచ్చింది ఆయనే అని తెలుసుకున్న రుక్మిణి, ఆయన చెంతకు వచ్చి, పాదాభివందనం చేసింది

"హరే రామ హరే కృష్ణ సుపుత్రా ప్రాప్తిరస్తు సర్వమంగళానిభవంతు," అంటూ రమానందస్వామి ఆశీర్వదించాడు

రుక్మిణి దీనంగా చూసింది "తమ వాక్కు నెరవేరదు"

"ఫలించనేరని మాటలు మా నోటివెంట రావు, తల్లీ!"

"పతివ్రతనైన నన్ను విడిచి నా పతి సన్యాసి అయ్యారు తమ వాక్కు ఫలించుట ఎలా?"

"నేను ఇచ్చిన వరాన్ని తిరిగి తీసుకొనుటకు సాధ్యం కాదు నీ నాథునికి సన్యాసాన్నిచ్చిన వారెవరు?"

"తమరే"

"తరుణపత్నిని త్యాగమొనర్చి, సన్యాసిగా దీక్ష స్వీకరించుటకు అతనికి అధికారం లేదు వానికి దీక్ష నందించిన దోషము మాకు ప్రాప్తమైంది మేము రామేశ్వర తీర్థయాత్రను నేడే విడిచి, మా ఆశ్రమానికి — కాశీకి తిరిగి వెళ్తాం పదమ్మా!"

రుక్మిణి, విఠల్ దంపతులకు జన్మించిన నలుగురు పుత్రులలో జ్ఞానదేవ్ 'భగవద్గీత'ను మాతృభాషలో రాసిన జ్ఞాని అని ప్రవీణ్ ఆర్ట్ పిక్చర్స్ "భక్త జ్ఞానదేవ్" చిత్రాన్ని సమర్పించే వారుగుండ్ల వెంకటేశ్వరరావు తెలియజేశారు రాజశ్రీ రచన, జి కె వెంకటేశ్ ఛాయ, ఎస్ ఆర్ కె మూర్తి ఛాయ, హుణసూర్ కృష్ణమూర్తి దర్శకత్వంతో ఈ చిత్రాన్ని నిర్మించిన సి ఆర్ రాంబాబు "అస్పృశ్యతా నివారణను ప్రబోధించే చిత్రమిది," అన్నారు



"ఇట్లా అయితే జనానికి బోరుకొట్టదని చూపిస్తున్నారు!"

మద్రాసులో "తెలుగు నాటక అకాడమీ"

"మహోన్నతమైన ఆశయంతో టి వి కె శాస్త్రిగారు నెలకొల్పిన ఈ అకాడమీకి మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేను చేయగల సహాయ సహకారా లన్నిటినీ అందజేయగలను," అన్నారు పై అకాడమీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మన ఆర్థిక మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు సభకు అధ్యక్షత వహించిన మన రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ జె వి సోమయాజులు "ప్రేక్షక సభలను ఏర్పాటు చేయడంవల్ల మన నాటకాలు, అకాడమీలు సార్థకం చెందుతాయి" అన్నారు ఆంధ్రప్రదేశ్ తెలుగు నాటక అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి జమున, శ్రీ కాగడా శర్మ ఉపన్యసించాక ఆంధ్ర విశ్వవిద్యాలయపు 'కళాప్రపూర్ణ' బిరుదు గ్రహీత డాక్టర్ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిని ఈ అకాడమీ చైర్మన్ శ్రీ ఓబులరెడ్డి తరఫున ఆయన పుత్రుడు శ్రీ పి విజయకుమారరెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం తణుకు బాలాత్రిపురసుందరి నాట్యమండలిచే "శ్రీకృష్ణ రాయబారము" నాటకం రసవత్తరంగా ప్రదర్శింపబడింది

కృష్ణ త్రిపాత్రాభినయం

"వచ్చే జూలై 21 నుంచి 30, ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 10 వరకు — రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు విజయనిర్మల ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆదుర్తి భాస్కర్, ఎం ఎస్ ప్రసాద్ నిర్మించే రవి కళామందిర్ "త్యాగి" చిత్రంలో కృష్ణ త్రిపాత్రాభినయం విశేషాకర్షణ



సినిమా



విశాఖపట్నంలో ఇటీవల జరిగిన "రెండుజెళ్ల సీత" షూటింగ్ సందర్భంగా కదానాయిక మహాలక్ష్మి. కథానాయకులలో ఒకరైన రాజేష్‌కి సన్నివేశాన్ని వివరిస్తున్న దర్శకుడు జంధ్యాల.

ఇరుగు - పొరుగు

★ "ప్రేమ్‌రోగ్" హిట్ చిత్రం అనంతరం రాజ్‌కపూర్ మరో భారీ చిత్రాన్ని తయారు చేయడానికి నిశ్చయించాడు ఇండోపాక్ సమరానికి సంబంధించిన "పరమ్ వీర చక్ర" చిత్రం ఐదు కోట్ల రూపాయల వ్యయంతో రూపొందే ఈ చిత్రంలో రాజ్ కనిష్ట పుత్రుడు చింపు హీరో

★ మీన మేషాల మీద నమ్మకమున్నవారికి ఓ మీమాంస రాఖీ, కోమిలావిర్క్ ఇద్దరూ ఆగస్ట్ 18న పుట్టారు. కాని, మొదటివారు తారాపథాన్ని అందుకుంటే, రెండవవారి స్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది.

★ ట్వెంటీయత్ సెంచరీ ఫాక్స్ ఆంగ్ల చిత్రం "ది ఈవిల్ విథిన్"లో నటించడానికి చాలా కాలం క్రితం దేవానంద్, జీనత్ అమన్‌లు బుక్ అయ్యారు. ఇంతవరకు ఆ చిత్రం అతీ గతీ తెలీదు. ఒకవేళ ఆ చిత్రం రూపొంది ఉంటే, జీనత్ విశ్వవిఖ్యాత తార అయి ఉండేదేమో !

★ 1975లో రాజేష్‌ఖన్నా నిరుపేదలకు ఉచితంగా వైద్య సదుపాయాలు సమకూర్చే ఒక నర్సింగ్‌హోమ్‌ను నెలకొల్పుతానన్నాడు. దాని అజా పజా ఎవరికీ తెలీదు.

★ రచయిత ఖాదర్‌ఖాన్ సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా పొందాడు. సివిల్ ఇంజనీర్ అవుదామనుకున్నాడు. కాని, దారి తప్పి సినిమా రచయిత అయ్యాడు.

★ దివంగతురాలైన నటి శోభ చెల్లెలు ఇందిర "కాటు వెట్టె" అనే తమిళ చిత్రంలో నాయికగా నటిస్తోంది.

★ "నాగేశ్వరరావుగారి ద్విశత చిత్రోత్సవ సందర్భాన వారి చెంపమీద ఎందుకు ముద్దు పెట్టుకున్నానో తెలుసా ?" అంటూ శ్రీదేవి ఇలా వివరించింది : "ఆమధ్య శివాజీగణేశన్‌గారి ద్విశత చిత్రోత్సవమప్పుడు వారికి ముద్దిచ్చాను. అప్పట్నుంచి నాగేశ్వరరావుగారు నన్ను వేళాకోళం చేసేవారు. నాగేశ్వరరావుగారి ద్విశత చిత్రోత్సవమప్పుడు వీరికీ ముద్దివ్వాలనే తలంపు నాకు కలగలేదు. వేదిక ఎక్కిన తర్వాతే – వీరుకూడా నా తండ్రిలాంటివారు కదా ? వీరికి ముద్దివ్వడంలో తప్పేముంది అనిపించింది. ఇచ్చేశాను," అంది శ్రీదేవి చిరునవ్వుతో.

మద్రాసు ఫిలిమ్ ఫాన్స్ అవార్డుల బహూకరణోత్సవం

గత 31 ఏళ్ళుగా సినిమా రంగంలోని టాలెంట్స్‌ను ప్రోత్సహిస్తున్న మద్రాసు ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ 1981 సంవత్సరానికి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషా చిత్రాల్లో ఎన్నిక చేసిన ఉత్తమ కళాకారులకు అక్టోబర్ 31న అవార్డుల బహూకరణోత్సవాన్ని ఏర్పాటు చేసింది. ఉత్సవానికి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. ఎం. చందీ అధ్యక్షత వహించారు. తెలుగులో ఉత్తమ నటుడు– ఎ. ఎన్. ఆర్. ఉత్తమ చిత్ర నిర్మాత– భీమవరపు బుచ్చిరెడ్డి (సప్తపది). ప్రత్యేక ప్రశంసా చిత్ర నిర్మాతలు– ఎ. ఎన్. ఆర్. (ప్రేమాభిషేకం), శ్రీకాంత్ నహతా (గిరిజా కల్యాణం), ఎన్. అచ్యుతరామరాజు (త్యాగయ్య). నటీనటులు– సరిత, కవిత, ప్రభాకరరెడ్డి, మాస్టర్ దీపు. కథకుడు– ఎం. బాలయ్య. సంగీత దర్శకుడు చక్రవర్తి, ఛాయాగ్రాహకుడు– వెంకట్, గాయ గాయకులు– సుశీల, శైలజ, బాలు. "సప్తపది చిత్రానికి ఉత్తమ డైరెక్టర్‌గా ఎన్నికైన కె విశ్వనాథ్ విశాఖపట్నంలో ఔట్‌డోర్ షూటింగ్‌ ఉన్నందున ఈ వేడుకలకు హాజరుకాలేకపోయార తమిళంలో ఉత్తమ నటుగా కమలహాసన్, ఉత్త నటిగా సరిత, హిందీలో ఉత్తమ దర్శకుడుగా (ఏ దూజే కే లియే) కె బాలచందర్ అవార్డులు అంద కున్నారు

ప్రమోదం చేయబడిన చిత్రాల పేర్లు

గుణచిత్ర "బంధాలు–అనుబంధాలు," శారద మూవీ క్రియేషన్స్ "గానం," శ్రీ విజయకృష్ణ మూవీస్ "నల్లత్రాచు," శ్రీ లక్ష్మి ప్రస పిక్చర్స్ "వేరస్థుడు," రవి కళామందిర్ "త్యాగి" శ్రీ గజలక్ష్మి ఆర్ట్స్ "అందానికి వందనం, జయశ్రీ చిత్ర "భారతనారి జిందాబాద్" శబ ఆర్ట్ పిక్చర్స్ "దేశానికి మనమేం చేశాం ?. విజయ మాధవి కంబైన్స్ "కల్లు కొండయ్య, విజయ మాధవి సినీ ఎంటర్‌ప్రైసెస్ "మల్కా సింగ్"

విశ్వ చిత్ర కంబైన్స్

"యాక్షన్‌తోపాటు సెంటిమెంట్ మిళితమై ఉంటుంది," అన్నారు జి. ఆర్. కె. రాజు. ఈయ సమర్పణలో రవిశేఖరరాజు నిర్మించే పై సంస్థ చిత్రానికి అక్టోబర్ 23న ప్రారంభోత్సవం జరిగింది. మోహన్‌బాబు, సుమలత, గొల్లపూడి, రంగనాథ్, గిరిబాబు, పి. ఎల్. నారాయణ, సారథి ప్రభృత తారాసందోహం. గొల్లపూడి సంభాషణల కర్త. ఆత్రేయ, సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. డి. ప్రసాద్‌బాబు ఛాయ, కుదరవల్లి శిల్పం, సూర్యనారాయణ – మల్లి ప్రొడక్షన్, గమిడి కనకేశ్వరరావు – ప్రసాద్ సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కోడి రామకృష్ణ. సంగీతం : చక్రవర్తి.


మీకు మీరుగా గమనించండి!

300 గ్రాములు రూ. 3-40 (స్థానిక పన్నులు అదనం)

ఇతర డిటర్జెంట్ ఉతికే బిళ్ళలకన్నా బరువు రెండు రెట్లు ఎక్కువ. ధర కేవలం కొద్ది పైసలు ఎక్కువ!

టోటల్

నీలి డిటర్జెంట్ ఉతికే బార్



మొదటి "నిజమైన" డిటర్జెంట్ బార్!

టోటల్ - ఉతికే బార్ రీతిలో ఉన్నది.
మరియు అధికమైన శుభ్రపరిచే నీలి
డిటర్జెంట్ శక్తి ఉన్నది.
మరి ఇంకేమి? పొదుపుగ
ఉతికేందుకుగాను ఇది ఐదు చేతికనువైన
భాగాలు కలిగివుంది.

కేవలం కొద్దిపైసల హెచ్చుకే రెండు రెట్లు బరువు!


ఒక నిర్దిష్టమయిన డిటర్జెంట్ కేక్ 125 గ్రాముల బరువు
కలదానికి మీరు ఎంత ఖర్చుపెడుతున్నారు?
250 గ్రాముల "టోటల్" ధర కేవలం రూ. 2.67.
(300 గ్రాములకి రూ. 3.40). అదీను మామూలు డిటర్జెంట్ కేక్‌లకన్న
రెండు రెట్లు బరువు ఎక్కువ. కేవలం కొద్ది పైసల హెచ్చుకే!

ఉతుకుటకు
చేతికనువుగా
ఐదు భాగాలు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తమిళనాడులలో దొరుకును.

కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్ బెంగుళూరు వారి ఒక నాణ్యమయిన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు: మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు-560 052

MCA-TDB-51TEL R





[illegible] షూటింగ్ సందర్భంగా దర్శకుడు వల్లభనేని జనార్ధనరావు హీరో చంద్రమోహన్‌కు, హీరోయిన్ విజయశాంతికి సూచనలిస్తున్న దృశ్యం.

పల్లెటూరి మొనగాడు

ఓ ఆడది, ఓ మగాడు కాస్త చనువుగా మాట్లాడుకున్నా, స్నేహంగా మసలుకున్నా—వరసలు కడుతుందీ సమాజం. నిజానిజాలు విచారించాలన్న విచక్షణా జ్ఞానం ఉండదు. చాలా తేలిగ్గా నీలాప నిందలు వేస్తుంది. కాని, లోకం ఎన్నయినా అనుకోనీ, మనం తప్పు చేయనప్పుడు భయమెందుకు — అని సరిపెట్టుకుపోతూంటారు ఇలాంటి నిందితులు కొందరు; నోటికొచ్చినట్లల్లా పిచ్చికూతలు కూసే వాళ్ళ నోళ్ళు మూయించాలని అక్కడికక్కడే విజృంభిస్తారు మరికొందరు.

రాజు (చిరంజీవి) ఆ పల్లెలోని వారందరికీ కావాల్సినవాడు. మంచి మనిషీ, మాట తప్పని మనిషీనూ. ఆ ఊరికి కొత్తగా వస్తుంది శాంతి (రాధిక) అనే ఓ డాక్టరమ్మ. రాజు మంచి మనసు, తీరు ఆమెను ఆకట్టుకున్నాయి. ఆమె తన ఊరి ప్రజలకు చేసే వైద్య సేవకు మురిసిపోయిన రాజు, ఆమెకు కలకాలం కృతజ్ఞుడుగా ఉండాలని నిశ్చయించుకుంటాడు.

ఓ రోజు శాంతి, రాజు ఓ ఇరుకైన వీధంట నడుచుకు వస్తున్నారు. "రాజా! నీ గురించి నాకింకా పూర్తిగా అర్థంకాలేదు," అంది శాంతి.

"ఆ మాటకొస్తే, నా గురించి నాకే అర్థం కాలేదు. ఇక నీకేం అర్థమవుతుంది?" అన్నాడు రాజు.

వీళ్ళను కాస్త దూరం నుంచి ఇద్దరు తాగుబోతులు చూశారు. వాళ్ళలో ఒకడు "నాయాల్ది — డాకిటేరమ్మకు వైద్యం చెయ్యడమే తెలుసనుకున్నాను. రాజన్నగాడ్ని వెంట తిప్పుకోడం చూస్తే, ఇంకా చాలా చాలా విద్యలు తెలిశాయని పించిందిరా! మనకీ నేర్పుద్దేమో కనుక్కుందామేమిటీ?" అన్న మాటలు రాజు చెవిన పడ్డాయి.

ముంచుకొచ్చిన కోపంతో "ఒరేయ్, తాగుబోతు నా కొడకా! యేంట్రా కూశావ్ — నీయబ్బ — నీ ప్రాణాలు తీసేత్తాను," అంటూ ఆ తాగుబోతు మీద పడ్డాడు.

"రాజా! ఆగు! ఏమిటా కొట్టడం? అతని ప్రాణాలు పోతాయి. రాజా! నే చెప్పేది వింటావా—నవా? అతన్ని వదిలేయ్. కాలు తియ్యి," అని ఎంత చెప్పినా రాజు వినిపించుకోకపోయేసరికి శాంతి చాచి, రాజుకి ఒక్క లెంపకాయవేసింది. రాజు నిర్ఘాంతపోయాడు.

మిద్దె రామారావు సమర్పణలో దాసిశెట్టి నళిని నిరంజనరావు నిర్మించే రాజలక్ష్మి ఆర్ట్ మూవీస్ "పల్లెటూరి మొనగాడు" చిత్రానికి ఎస్. ఎ. చంద్రశేఖర్ దర్శకుడు.

ఇది కాదు ముగింపులో
ఏది కాదు మువ్వ ?

కాలేజ్ గేటు ముందు నిలుచొని శేషు 'ఇడ్లీ ధర...'' అని అందిస్తే, ''తగ్గించాలి'' అని తోటి విద్యార్థులు అతనితో గొంతు కలుపుతున్నారు. ఇంతలో శంకరం సైకిల్ గేటు దగ్గరికి వచ్చింది. వాళ్ళు తప్పుకోకపోవడంతో శంకరం సైకిల్ బ్రేక్ వేశాడు. ''తప్పుకోండి. నేను లోపలికెళ్ళాలి.''

''వీల్లేదు. ఈరోజు నుంచి కాలేజ్ స్టూడెంట్స్ నిరవధిక సమ్మె,'' అన్నాడు శేషు.

''ఎప్పటివరకు ?''

''హోటల్‌వాళ్ళు ఇడ్లీ రేటు తగ్గించేవరకూ.''

''మినప్పప్పు కిలో ఎంత ?... ఉప్పుడురవ్వ కిలో ఎంత ?... పోనీ— ఒక కిలోకి ఎన్ని ఇడ్లీలు అవుతాయో తెలుసా ? హోటల్ వాళ్ళు రేట్లు పెంచడం మూలంగా మనకి వచ్చే నష్టమెంత ? ఇన్‌డెఫినెట్ స్ట్రయిక్ చెయ్యడం మూలంగా మనకి వచ్చే నష్టమెంత ?''

''అంటే స్టూడెంట్స్ స్ట్రయిక్ చెయ్యడం తప్పంటావా ?''

''విద్యార్థుల సమస్యల కోసం సమ్మె చేయటానికి నేను వ్యతిరేకిని కాదు. కాని... నువ్వు



'ఓ ఆడది—ఓ మగాడు'లో అలేఖ్య

ఎవరో రాజకీయ నాయకుల ప్రలోభంలో పడి ఈ సమ్మె మొదలుపెట్టావ్. ఒక పార్టీ వాళ్ళు రైళ్ళు లేటుగా వస్తున్నందుకు సమ్మె చేయమంటారు. ఇంకో పార్టీ వాళ్ళు ఆర్. టి. సి. బస్సులు మధ్యలో చెడిపోతున్నందుకు సమ్మె చెయ్యమంటారు. అసలా సమస్యలకూ— మనకూ సంబంధ మేమిటి? రాజకీయ నాయకులా— మనల్ని అడ్డు పెట్టుకొని వాళ్ళ అవసరాలు తీర్చుకుంటున్నారు. అందుకే నేను సమ్మెను వ్యతిరేకిస్తున్నాను,''

''కాలేజ్ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా నేనీ నిర్ణయం తీసుకున్నాను.''

''ఎన్నికైన నాయకుడుగా నీకు కాలేజీ సమస్యల్ని పరిష్కరించే వరకే హక్కుంది.''

''కాలేజీ విద్యార్థిగా నువ్వు నా మాట విని తీరాలి.''

''ఇదే సమస్యమీద ఇంతకు ముందు సమ్మె చేయించావ్. కారణం చెప్పకుండా నే సమ్మె విరమించావ్. నీ ఇష్టం వచ్చినట్లు ఆడించటానికి తోలుబొమ్మలు కాదు విద్యార్థులు... అడ్డులే !''

''కాదని లోపలికెళ్తే, రక్తపాతం జరుగుతుంది.''

''రక్తాన్ని చూసి భయపడేజాతి కాదు నాది.''

''అలాగా !'' అంటూ శేషు ఎత్తిన చెయ్యిని



'పల్లెటూరి మొనగాడు'లో రాధిక

శంకర్ పట్టుకుని, ఒక్క విసురు విసిరాడు. శేషు వెళ్ళి దూరంగా పడ్డాడు. తన మీదికి రాబోయిన నలుగురి మీదకు సైకిల్ ఎత్తి విసిరాడు శంకర్. వాళ్ళు పారిపోయాక "స్ట్రయిక్ ఇష్టం లేని వాళ్ళంతా లోపలికి వెళ్ళొచ్చు," అన్నాడు శంకర్.

బిలబిలమంటూ విద్యార్థినీ విద్యార్థులంతా లోపలికి వెళ్ళిపోయారు. రాణి మెచ్చుకోలుగా శంకరాన్ని చూస్తూ లోనికి వెళ్ళింది.

శేషుగా రాజ్‌వర్మ, శంకర్‌గా శివకృష్ణ నటించిన యురేకా సినీ ఎంటర్‌ప్రైసెస్ "ఇది కాదు ముగింపు" చిత్రాన్ని వేజెళ్ళ సత్యనారాయణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. సాంబశివరావు, పి. వి. వి. ప్రసాద్ నిర్మిస్తున్నారు. పరుచూరి, గోపాలకృష్ణ సంభాషణలు, శివాజీరాజా సంగీతం, ఆర్. కె. రాజు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, బాబూరావు కూర్పులో అన్నమరెడ్డి కృష్ణకుమార్ సమర్పిస్తున్నారీ చిత్రాన్ని.


గోపీ మూవీస్ 2వ చిత్రం

"కొత్త సంవత్సరం మొదటి రోజున షూటింగ్ మొదలెట్టాం," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో "ఊరుకి మొనగాడు" అనంతరం ఎ. గోపాలకృష్ణ నిర్మింస్తే ద్వితీయ చిత్రంలో కృష్ణ, జయసుధ, రాధ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య ప్రభృతులు పాల్గొంటారు. సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్ వగైరా సాంకేతికవర్గం. "చిత్రమంతా మన రాష్ట్రంలో తయారవుతుంది," అన్నారు నిర్మాత.

స్నేహాభిషేకం

"పూర్తిగా సిమ్లా ఔట్‌డోర్‌లో తయారైన చిత్రం," అన్నారు రాఘవేంద్ర ఆర్ట్ మూవీస్‌వారిపై చిత్రాన్ని సమర్పించే కె. సత్యనారాయణ. కమలహాసన్, శ్రీప్రియ, శాంతికృష్ణ, వనిత, పుష్పలత ముఖ్య పాత్రధారులు. వసంతకుమార్ మాటలు, రాజశ్రీ గీతాలు, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, ముక్తా శ్రీనివాస్ దర్శకత్వంలో కె. వి. వి. సత్యనారాయణ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

'రఘురాముడు'లో సుమలత, నూతన్ ప్రసాద్




'ప్రళయ గర్జన'లో మోహన్‌బాబు, స్వప్న




మీ జీవితంలో ఎంతో కష్టపడి పైకి వచ్చారు మీరు.




అందుకే మేము మీ కోసమే డిజైను చేశాం ఇదివరకు మీరెన్నడూ తొక్కనటువంటి అతిసులభంగా, హాయిగా తొక్కగలిగే సైకిల్ క్రొత్త బిఎస్ ఎ డీలక్స్.



బిఎస్ఎ డీలక్స్ యొక్క సొగసైన సన్నటి బ్యారల్డ్ హబ్ ఇవి అత్యంత నాణ్యమైన, దృఢమైన కేస్ కప్స్ కలిగి సైకిల్ మెత్తగా, హాయిగా నడిచేలా చేస్తాయి.



ఎక్కువ సులభంగా తిరగడానికి వీలునిచ్చే చక్కటి గొట్టపు ఫోర్క్. దీనితో బిఎస్ఎ డీలక్స్ తొక్కడం నిజంగా సుఖకరం



మీ వీపు మరియు పాదాలకు తక్కువ కష్టం కల్గించి ఎక్కువ హాయి నివ్వడానికై బిఎస్ఎ డీలక్స్ ఫ్రేము యొక్క కోణం ప్రత్యేకంగి డిజైను వేయబడినది.



మీరు జీవితంలో ఎంతో దూరం వచ్చారు. ఎంతో కష్టపడి మరీ పైకి వచ్చారు. అందుకే మీకు కావాలి అత్యుత్తమమైనది అదే బిఎస్ఎ డీలక్స్. మీరు పనికి వెళ్ళడానికోసం ప్రత్యేకంగా డిజైను వేయబడి అతి సులభంగా, హాయిగా తొక్కగలిగే సైకిల్ ఇదివరకు మీరెన్నడూ తొక్కనటువంటిది. ఇంతకుమునుపు ఎన్నో ఇతర సైకిళ్ళను తొక్కవుంటారు మీరు. అందుకే వ్యత్యాసం స్పష్టంగా అనుభవించగలరు. మీ పాదాలు, మీ చేతులు, మీ వీపు.... మీ శరీరపు ప్రతి భాగం చెపుతుంది....ఇంత సులభమైన, సుఖకరమైన సైకిల్‌ను మీరు ఇదివరకు ఎప్పుడూ తొక్కలేదని.

పచ్చ మరియు నలుపు రంగులలో లభ్యం

క్రొత్త బిఎస్ఎ డీలక్స్– సఫలత-మార్గంలో మీకు సుఖకరమైన తోడు.

Rediffusion-TI-1911 TL



'రఘురాముడు'లో శారద, శోభన్‌బాబు

గీతా ఆర్ట్ పిక్చర్స్

"సెంటిమెంట్‌తోపాటు యాక్షన్ మిళితమైన ఇతివృత్తం," అన్నారు కె. మహేంద్ర. ఈయన "ఆరని మంటలు, ఏది పాపం—ఏది పుణ్యం, తోడుదొంగలు, పట్నం మొగుడు—పల్లెటూరి పెళ్ళాం" అనంతరం ప్రారంభించిన పై సంస్థ తాజా చిత్రానికి అక్టోబర్ 10న తొలిగీతం ధ్వనిముద్రితమైంది. సుమలత, కవిత, నరసింహరాజు, సత్యేంద్ర కుమార్, వీరభద్రరావు, జీవా ప్రభృతులు నటిస్తారు. కథ, మాటలు పేరాల రాశారు. సత్యం సంగీతం, విజయ్ ఛాయ, బి. ఎన్. కృష్ణ శిల్పం, నాయని మహేశ్వరరావు కూర్పు, కె. బాబూరావు నిర్వహణ బాధ్యతలు వహిస్తారు. "నవంబర్ రెండవ వారం నుంచి విజయవాడ, గుంటూరు, పుత్తూరు, కార్వేటినగరం, కల్యాణి డామ్ ప్రాంతాల్లో డిసెంబర్ 31 కల్లా నిర్విరామంగా షూటింగ్ ముగుస్తుంది," అన్నారు ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కె. ఎస్. రెడ్డి.

"గర్జన"

"నవంబర్ 21 నుంచి 30 వరకు, డిసెంబర్ 7 నుంచి జనవరి వరకు జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు శ్రీ లలితా మూవీస్ అధినేత జి. జగదీశ్ చంద్రప్రసాద్. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించే ఈ చిత్రానికి విజయదశమి పర్వదినాన ప్రారంభోత్సవం జరిగింది. చిరంజీవి, సుమలత, సత్యనారాయణ, గొల్లపూడి, పి. ఎల్. నారాయణ, రాజా ప్రభృత తారాగణం. గొల్లపూడి సంభాషణలు రాశారు. ఉప్పద్రష్ట శాయి, ఆత్రేయ, సి. నారాయణరెడ్డి గీతాలు, సత్యం సంగీతం, మణి ఛాయ, బాలు కూర్పు, కె. ఎల్. ధర్ శిల్పం, కె. రామారావు ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు.

సినిమా

సంక్షిప్త వార్తలు

★ ఢిల్లీలో జనవరి 3 నుంచి 17 వరకు జరిగే తొమ్మిదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఓ భాగమైన ఇండియన్ పెనోరమాలో ప్రదర్శనకు దాసరి చిత్రం "మేఘ సందేశం" ఎన్నికైంది.

★ డైరెక్టర్ పి. చంద్రశేఖరరెడ్డి వచ్చేఏడు కృష్ణ హీరోగా ఒక చిత్రాన్ని, మాదాల రంగారావు హీరోగా ఒక చిత్రాన్ని స్వయంగా నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

★ మన అధికార భాషా సంఘం అధ్యక్షుడు, సుప్రసిద్ధ కవి డాక్టర్ సి. నారాయణరెడ్డి రచించిన "విశ్వంభర"కు కలకత్తాలోని భారతీయ భాషా సంస్థ 11 వేల రూపాయల బిల్వారా అవార్డును డిసెంబర్ మొదటివారంలో అందజేస్తుంది.

★ "బెజవాడ బెబ్బులి" అనంతరం ఎస్. మోషే సమర్పణలో అట్లూరి తులసీదాస్ నిర్మించే తదుపరి చిత్రంలో కూడా కృష్ణ హీరో, విజయనిర్మల డైరెక్టరు.

★ పద్మాలయా, నవభారత్ పిక్చర్స్ వగైరా సంస్థలలో ప్రముఖ దర్శకుల వద్ద శిష్యరికం చేసిన రచయిత మహారథి పుత్రుడు త్రిపురనేని ప్రసాద్ తొలిసారిగా శాఖమూరు వెంకటనారాయణ నిర్మించే తిరుమలగిరి పిక్చర్స్ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.

★ "మనుషులంతా ఒక్కటే, మహాపురుషుడు" అనంతరం ఆదిత్య ఆర్ట్స్ నిర్మించే చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు.

★ ప్రస్తుతం కె. బాలచందర్ దర్శకత్వంలో "ఏక్ నయా పహేలి" హిందీ చిత్రాన్ని నిర్మిస్తున్న పింజల సుబ్బారావు జనవరిలో విఖ్యాత దర్శకుడు వి. శాంతారాం దర్శకత్వంలో మరో చిత్రాన్ని ప్రారంభిస్తారు.

★ "ఇంట్లో రామయ్య — వీధిలో కృష్ణయ్య" చిత్రాన్ని ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత కె. రాఘవ హిందీలో కోడి రామకృష్ణ దర్శకత్వంలోనే నిర్మిస్తారు. ఇందులో చిరంజీవి పాత్రను జితేంద్ర, గొల్లపూడి పాత్రను సంజీవ్‌కుమార్ ధరిస్తారు.

★ శోభన్‌బాబు, లక్ష్మి నాయకా నాయికులుగా భార్గవ దర్శకత్వంలో మోహన్ నిర్మించే గుణ చిత్ర సంస్థ చిత్రం పేరును "బంధాలు—అనుబంధాలు"గా మార్చారు.



'మనిషికో చరిత్ర'లో సుహాసిని, మురళీమోహన్

కోడలు కావాలి

"విజయదశమినాడు విశాఖపట్టణంలో షూటింగ్ మొదలెట్టాం. అక్కడే నవంబర్ నెలాఖరు వరకు షూటింగ్ జరిపి, ఆ తర్వాత డిసెంబర్ నెలాఖరు వరకు అరకులోయలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించడంతో షూటింగ్ పూర్తయిపోతుంది," అన్నారు వై. వి. రావ్. ఈయన సారథ్యంలో శ్రీమతి వై. వసంతీరావు నిర్మించే గౌరీ ఆర్ట్ క్రియేషన్స్ "కోడలు కావాలి" చిత్రంలో పూర్ణిమ, సుమన్, నూతన్ ప్రసాద్, త్యాగరాజు, కె. కె. శర్మ, పెమ్మసాని రామకృష్ణ, రూపాచక్రవర్తి, రమాప్రభ, నిర్మల పాత్రధారులు. గణేశ్‌పాత్రో సంభాషణలకర్త. సత్యం స్వరకల్పనలో సి. నారాయణరెడ్డి, వేటూరి, రాజశ్రీ గీతాలు రాశారు. విజయ్ ఛాయ, డి. రాజగోపాల్ కూర్పు, నిర్వహణ బాధ్యతలను వి. సుందరం, ఆర్. పి. ఎస్. మణి, ఆర్. సి. దొరై వహిస్తున్నారు.

షిర్డీ సాయి ఫిలిమ్స్

"సుజాత, శరత్‌బాబు నాయికా నాయకులు. నవంబర్ నెలాఖరున హైదరాబాద్‌లో షూటింగ్ మొదలవుతుంది," అన్నారు ఆర్. జి. గోపు. ఈయన లోగడ ఏ. వి. ఎం. సంస్థలో పలుచిత్రాలకు సంకలనకర్తగా పని చేశారు. ఇప్పుడీయన కథ, కూర్పు, దర్శకత్వంలో ఆర్. శివరామరెడ్డి నిర్మించే చిత్రానికి స్క్రీన్‌ప్లే, మాటలు ఎన్. ఆర్. నంది రాస్తున్నారు. కె. వి. మహాదేవన్ సంగీతం, ముత్తు ఛాయతో బి. సి. సుబ్బారాయుడు సమర్పిస్తారు పై సంస్థ చిత్రాన్ని. ★


ఓ సినిమా కథ
BS Raju
నమస్కారం సార్! ప్రొడ్యూసర్ ధనంజయ్యగారూ! లో బడ్జెట్ సినిమా తీయడానికి మీరు కథ కోసం చూస్తున్నారని తెలిసి - తీసుకొచ్చాను!
అలాగా?... రండి... కూర్చోండి మీపేరు?
నాపేరు.. కొమ్మూరి పిచ్చేశ్వర్రావండి.. అందరూ కొ.పి.రావంటారు. సినిమా కథలు చెప్పడం నా హాబీ! ఓ బ్రహ్మాండమయిన జానపద కథ మీకోసం కొట్టుకొచ్చా... సారీ.. పట్టుకొచ్చాను!
ఓ..కే... ముందో డ్రింకు తీస్కోండి
థేంక్స్!... మనకథ ఆంధ్ర దేశంలో అనాదిగా ఎంతో ప్రాచుర్యం పొందినది.. పుట్టిన ప్రతి బిడ్డా దాన్ని ఎంతో ఆసక్తితో విని గాని పెరగడంటే.... నమ్మండి!!!
ఆ..లా...గా..!
రామాయణ.. భారత.. భాగవతాలన్నీ సినిమాలుగా తీస్సేరుగాని.. మనదృష్టం కొద్దీ ఈ కథ నెవడూ ముట్టుకోలేదు..
ఓహో... అ..లా...గా!?
జానపద కథంటే... మరి. ఈ కథలో.. గుర్రాలుండవ్! యుద్ధాలుండవ్!.. కత్తులూ, కటార్లూ అసలే వుండవ్.. మనకి బోలెడ్డబ్బు మిగులు..
అలా తీస్తే... ఇలా హిట్టయి కూచుంటుంది... ఆఁ!
ఓ..హో...అలాగా?
ప్రామిస్సండి! మన కథలోని హీరోయిన్ కలికం వేసినా కనిపించదు.. అంటే హీరోయిన్ పేచీ వుండదన్నమాట! ఇంకో బంపర బెనిఫిట్ ఏవిటంటే... చూశారా.. ఈ కథకి కలంకింటో మనం కొనుక్కో నక్కర్లేదు. ఎంచేతనంటే దాన్ని రాసిన వాడెవడో ఇంతవరకూ ఎవడికీ తెలీదు గాబట్టి!!....
శభాష్..శభాష్...!!.. కొ.పి.రావ్గారూ నాక్కావాల్సిందా కథే.. వీలుంటే దానికి మాటలూ.. పాటలూ.. మీరే రాద్దురు గాని... ఇప్పుడు చెప్పండి ఏంటో కథ??..
అయ్యో తమకు తెల్సిన కథే....
ఒకరాజు...ఏడుచేపల కథ!!

విద్యార్థిలోకం వ్యాస రచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు పొందిన వ్యాసం

మా విద్యార్థిలోకం ఆశయాలు

ఆశయం అనేది వ్యక్తి జీవితంలో వెలుగురేఖ. ఆశయంలేని జీవితం గమ్యంలేని మార్గం. ప్రతి వ్యక్తి తన ఆశయాలను వెల్లడి పరచనప్పటికీ అతని హృదయాంతరాళాలలో ఎక్కడో ఒక ప్రక్క ఆశయాలు అవేవి దాగి ఉంటాయనేది వాస్తవము. ప్రస్తుత ఆధునిక సమాజంలో ఆశయాలు కల్గి ఉండటం కొందరు తప్పుని సరిగా, ఆధునికతను సూచించేవిగా భావిస్తే, చాలామంది తమకున్న ఆశయాల గురించి మాట్లాడటానికే భయపడతారు. కారణం ఆశయాలు 'ఎండమావుల'ని భావించడం. అయితే ఆశయాలు ఉండడం తప్పా? అందులో విద్యార్థులకు ఆశయాలనేవి అసలే ఉండకూడదా? ఒకవేళ ఆశయాలంటూ ఉంటే అవి ప్రకటించుకోకూడదా? ఆశయాలనేవి జీవితంలో సాధించడం అసాధ్యమా? చివరకు అవి ఆశయాలుగానే మిగిలిపోతాయా? ఇవన్నీ మనకు ఎదురయ్యే ప్రశ్నలు విద్యార్థిలోకంలో విభిన్న దృక్పధాలు ఉన్న విద్యార్థినీ విద్యార్థులు మనకు ఎదురౌతారు. కొందరు 'మాకు అసలు ఆశయాలే లేవు' అంటారు. మరికొందరు అవి నెరవేరవేమోనన్న భయంతో నోరు విప్పరు. కొందరు స్పష్టంగా జీవితంలో ఆచరించ దలుచుకున్నవి, సాధించ దల్చుకున్నవి విస్పష్టంగా చెప్పేస్తారు. కాని వీళ్ళు సంఘంలోగాని, పాఠశాలలోగాని, కళాశాలలోగాని ప్రోత్సాహం లేకపోగా విమర్శలకు గురౌతారు.

విద్యార్థిగా 'కులతత్వాన్ని' సమూలధ్వంసం చేయాలనే ఆశయం నాకుంది. 'మనమంతా ఒక్కటే' అన్న భావంతో కళాశాలలో ప్రవేశించిన దగ్గరనుండి మర్చిపోదామన్నా మర్చిపోనీయకుండా 'కులం' అనేది ప్రముఖ పాత్ర వహిస్తుంది. ప్రభుత్వం విద్యార్థికి చేసే ఆర్థిక సహాయం అందుకునే సమయంలో విద్యార్థుల మధ్య కులం తీవ్రమైన అసమానతలు రేకెత్తించడం నాకు తెలుసు. ఉద్యోగార్హతలలో కూడా ఈ కులం పాత్ర తక్కువేమీ కానప్పుడు ఈ కుల వ్యవస్థను కూలద్రోయడమెలా?

విద్యకు పరమోత్కృష్టమైన ప్రయోజనం ఉంది. కాని విద్యార్థి కేవలం 'ఉద్యోగం కొరకే చదువు' అన్న దృష్టితో విద్య ప్రయోజనాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడని చాలామంది అంటారు. కాని నేటి విద్యా విధానం విద్యార్థి ఆశయాలను అంతకు పరిమితం చేస్తుందని ఎందుకు గ్రహించరు? కేవలం 'బట్టీ' ద్వారా విద్యార్థి విజ్ఞానాన్ని కొలుస్తున్నవారికి విద్యార్థికి ఉన్న అసలు తెలివితేటలు ఎలా అర్థమౌతాయి? నేడు విద్యాధికారులు నిర్ణయిస్తున్న పాఠ్యాంశాల వల్ల విద్యార్థికి ప్రత్యేకంగా వచ్చే జ్ఞానమేమీ లేదు. భవిష్యత్తులో అతను చేయబోయే పనికి, ఈ చదువుకు అసలు సంబంధమే లేదు.

నేటి చదువు 'ఉద్యోగం కొరకు' కొందరికి కాకపోవచ్చు. కాని సగటు విద్యార్థి లక్ష్యం ఉద్యోగార్జనే. అతని ఆర్థిక పరిస్థితి ఆ విధంగా అతని ఆశయాన్ని అక్కడితో నిలిపివేస్తుంది. విద్యార్థిగా ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకున్నప్పటికీ అవకాశాలెక్కడున్నాయి? అతని మార్కులు, ఆర్థిక పరిస్థితి సరైన స్థితిలో లేకపోతే ఆశయాన్ని అవతలపెట్టి ఊరుకోవడమే. అదే విద్యార్థినులనైతే వారి ఆశలను నిర్దాక్షిణ్యంగా త్రుంచి వేయడం చూస్తాము. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్న ఆమె 'వివాహ సమస్య' ఆమెకంటే ఎక్కువ చదివిన వ్యక్తిని వరునిగా తేలేమన్న భయం, విద్యార్థినులకు స్వంత ఆశయాలంటూ లేకుండా, ఉన్నా ఊహలుగా మిగిలిపోతున్నాయి. అదే విద్యార్థికి 'చదువు' అనేది వివాహ విషయంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. అతనికి 'కట్నం' తీసుకోకూడదు అనే సదాశయము ఉన్నా పరిస్థితులు అనుకూలించవు. ఈ విషయాలలో విద్యార్థుల సమస్యలు సంఘంలో ప్రతి ఒక్కరి సమస్యలుగా కన్పిస్తాయి.

విద్యార్థిలో తీవ్రమైన అశాంతికి కారణం తను అభ్యసిస్తున్న విద్యవల్ల తనకు సరైన 'జీవనోపాధి' లభిస్తుందన్న నమ్మకం లేకపోవడంతో అతని ఆశయాలు ఆవిరిలా మాయమౌతున్నాయి. సరైన విద్యా విధానం ఉన్న పక్షంలో, అది జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలి అని విద్యార్థిగా ఆశించడం తప్పుకాదుగా? కాని నేడు విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులుగా 'సిలబస్' తగ్గించడం, పెంచడం, లేదా పాఠ్యాంశాలను పూర్తిగా మార్చడం ఇవే చెప్పబడుతున్నాయి. రాను రాను విద్యావకాశాలను తగ్గించి, ఎక్కువమంది ఉన్నత విద్య అభ్యసించడానికి వ్యతిరేకంగా ప్రయత్నిస్తున్నప్పుడు విద్యార్థుల ఆశయాలు ఆకాశంలో అందని నక్షత్రాల్లాంటివే అవుతాయి. ప్రస్తుతం విద్యార్థిగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆశించే విద్యార్థికి ఎటువంటి బోధన జరుగుతోంది? ఉపాధ్యాయులు 'పక్షపాత ధోరణుల' ద్వారా విద్యార్థులలో విభేదాలు చెలరేగుతున్నాయా? అన్నింటికిమించి పరీక్షలలో తను ఊహించిన ఫలితం రానప్పుడు, ఆ పరీక్షా పత్రాన్ని తిరిగి తనిఖీ (రీవాల్యూ) చేయించుకోవడం వల్ల ఎంతమటుకు న్యాయం జరుగుతుంది? అలా పరీక్షాపత్రాన్ని ఎందరు తిరిగి దిద్దించుకోగలరు? అందుకూ ఆర్థిక స్థోమతు ఉండాలి కదా? కళాశాల ఎన్నికలలో రాజకీయ పక్షాల చేతిలో, కొందరు స్వార్థపరులైన అధ్యాపకుల చేతిలో కీలుబొమ్మలైన విద్యార్థుల ఆశయాలు ఇంకెక్కడ? ఇంకా కళాశాలల్లో జరిగే 'పోటీ'లలో వారి ప్రావీణ్యానికి తావు లేకుండా పక్షపాతాలకు గురయ్యే విద్యార్థి ఆశయాలు ఎన్ని అవరోధాల నెదుర్కొంటున్నాయో?

ఇన్ని సమస్యల మూలంగా ఆశయాలుండటం తప్పేమో అన్పించి, అవి ఎక్కడో మారుమూల మనస్సు చాటున దాక్కొని ఆశాకిరణం కొరకు ఎదురుచూస్తున్నవి. ★

రచయిత్రి పరిచయం



''నా పేరు — బి. రాజామణి. నా తల్లిదండ్రులు — గోపాలక్రిష్ణమూర్తి, సత్యవతి. జన్మస్థలము — బందరు. నివాసం, విద్యాభ్యాసం — మంగళగిరిలోనే. ఈ సంవత్సరము (1979–82) బి. ఏ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలనయ్యాను. నాగార్జున యూనివర్శిటీలో ఎం. ఏ. (ఎకనమిక్స్) చదవాలన్న ఉద్దేశ్యముతో అప్లయి చేశాను.

నేను ఏ దిన, వార పత్రికలకు ఏమీ ఇంతమటుకూ వ్రాయలేదు. పోటీలలో పాల్గొనలేదు. ప్రథమంగా మీ పత్రికకు వ్రాయడం, మీరిచ్చిన ప్రోత్సాహం నాకు చాలా సంతోషాన్ని కల్గించింది. మీకు నా కృతజ్ఞతలు.''

— బి. రాజామణి

త్రివిధచర్యగల ట్రైలో నీలి డిటర్జెంట్ బిళ్ళ

మరే ఇతర పేరెన్నికగన్న డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ



ట్రిలో వలన ఎంతో బాగుగా నురుగు—గనక మీరు మరెన్నో బట్టలను ఉతికేవీలు. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళ కన్న ఎక్కువగా!

ట్రిలో మరెంతో బాగా ఉతుకుతుంది—బాగా మురికి పట్టేసిన మీ బట్టల్ని కూడా ఉతికే శక్తి గలది. మీ బట్టలు తెల్లగా, తాజాదనం చిందేలా చేసేందుకుగాను నీలి మందు ఇముడ్చబడింది.



ట్రిలో ఎంతోకాలం అరి వస్తుంది—
ఇది ముద్దగా అయిపోదు గనక పూర్తిగా అరిగిపోయేదాకా వాడే వీలు.

త్రివిధ చర్యగల కొత్త ట్రిలో మరెంత మేలైనదో చూడండి!

గోద్రెజ్
ఉత్పాదన

నీలాకాశం

సీరియల్ — శ్యామల

(గత సంచిక తరువాయి)

వాద్య సంగీతం స్థాయి, లయ హెచ్చుతున్నాయి.

అప్రయత్నంగానే ఆ సంగీతానికి అనుగుణంగా ఇందిర కాలితో తాళం వేయసాగింది. మధు గురించిన ఆలోచనలు మనసంతా నింపుకొని చుట్టూ కలయ జూస్తుంటే, సడెన్‌గా మధు కనిపించాడు! ఎదురుగా ఉన్న ద్వారం వద్ద ఒక్కడే నిలబడి ఉన్నాడు!

సంభ్రమంగా చూసింది ఇందిర.

మధు ఈ పెళ్ళికొడుకుకి స్నేహితుడు కావచ్చు. అందుకనే వచ్చాడు! ఈరోజు తనకు ఇక్కడ డ్యూటీ వేయటం ఎంత అదృష్టం. ఉష జబ్బు విషయం గురించి తెలిసినప్పటినించి, మధుకి చెప్పకొని సలహా తీసుకోవాలని మనసు ఆత్రుత పడుతున్నది. ఫోన్ చేయటానికి కాని, అతని ఇంటికి వెళ్ళటానికి కాని జంకుగా ఉంది. ఇప్పుడు ఇలా కలుసుకోవటం నిజంగా లక్. ఏదో ఇంతకు ముందు మొండిగా ఉన్నాడు కాని, అన్నీ వివరిస్తే అర్థం చేసుకోలేని మూర్ఖుడేం కాదు మధు! కొద్దిగా చిక్కినట్లు న్నాడు — తన గురించి పాపం అతనికి మాత్రం లేదూ దిగులు? చాలారోజుల తర్వాత అతనిని చూస్తున్నట్లు అపురూపంగా చూస్తూ నిలుచుంది ఇందిర.

తనను చూడడేమిటి అతను ఎంతకీ? ఐదు నిమిషాలు తను సీటు వదిలి వెళ్తే ఏమీ కాదుకాని, ఈ డాన్స్ జంటల మధ్యనుంచి పోవటం బాగుండదు. అంతలోనే అతను ఇందిరవైపు తిరిగాడు. విప్పారిన ముఖంతో, చిరునవ్వుతో అతనివైపు చేయి ఊపింది రమ్మన్నట్లు.

అతను ఇంకా అలాగే నిలబడి ఉన్నాడు. ''ప్లీజ్, రా'' అన్నట్లు మరోసారి చేయి ఊపి పిలిచింది. అతను అప్పటికీ కదలలేదు. ఓ మారు చుట్టూ చూసింది. మరెవరూ తనవైపు చూడటం లేదని స్థిరపరుచుకున్నాక, అరచేయి పెదవులపైన ఉంచుకొని, అతనివైపు గాలిలోకి ఓ ముద్దు విసిరింది.

అతనిలో అప్పటికి కదలిక వచ్చింది. డాన్స్‌ని డిస్టర్బ్ చేయకుండా గోడవారగా నడిచి ఇందిరవైపు రాసాగాడు. సంతోషంగా అతనినే చూస్తున్నది ఇందిర. అంత పెద్దహాల్లో అతను దగ్గరగా వస్తుంటే ఇందిర ముఖకవళికలు మారసాగాయి. సంతోషం స్థానే ఏదో అనుమానం, ఆపైన భయం, కంగారు ముఖంలోకి తొంగిచూశాయి.

అతను మధు కాదు! దూరాన ఉండటంతో సరిగా గుర్తించలేకపోయింది. మధు అంతే ఒడ్డు, పొడుగు ఉన్న మరొక వ్యక్తి అతను—అపరిచితుడు.

ఇందిరకు నాలుక తడారిపోయింది. అచేతనంగా అలా చూస్తూ ఉండిపోయింది. తను రమ్మని పిలవటం— గాలిలోకి ముద్దు విసరటం— అతనేమను కున్నాడో?! ముఖం పాలిపోయింది ఆమెకి. అకస్మాత్తుగా కాళ్ళు నిలబడే శక్తిని కోల్పోయాయి. కుర్చీలో కూలబడి రెండు చేతులతో తల పట్టుకుంది.

అతను దగ్గరకు వచ్చాడు. తనను ఎంత చవకగా అంచనా వేశాడో! తలెత్తి చూసింది. అతని చూపుల్లో ఏదో విసుగు, అసహనం. ఆ చూపులతో తన చూపులు కలపలేక కళ్ళు దించుకుంది.

''ఎందుకో పిలిచారు?'' అతని స్వరంలో రవంత హేళన ఉన్నట్లు తోచింది ఇందిరకి.

గొంతు పెగల్చుకొని అంది ''ఐయామ్ సారీ.. దూరంనించి మిమ్మల్ని చూసి నాకు తెలిసిన మరొక వ్యక్తి అని పొరబడ్డాను.''

అతను నమ్మినట్లు లేదు. ''ఐ సీ!'' అని అక్కడే నిలుచున్నాడు.

రెండు నిమిషాలు దుర్భరంగా గడిచాయి. ఇక్కడినించి వెళ్ళిపోవాలి! మెల్లగా లేచి రామన్ వద్దకు వెళ్ళింది. ''నాకు కళ్ళు తిరుగుతున్నాయి... సారీ... కూర్చోలేకుండా వున్నాను...'' అంది.

పాలిపోయిన ముఖం, వణుకుతున్న చేతులు చూసి రామన్ ''ఏమయిందమ్మా? ఇలారా'' అంటూ హాలుదాటి, నాలుగు గదుల అవతల ఉన్న తన గదిలోకి తీసుకువెళ్ళాడు. సర్వర్‌ని పిలిచి ఇందిరకు కాఫీ తెమ్మని పంపించాడు. ''ఆ రిసెప్షన్‌లో గెస్ట్స్ అంతా వచ్చేసినట్లే. అక్కడి వర్క్ నేను చూసుకో గలను. నీవు ఇక్కడే రెస్ట్ తీసుకోమ్మా'' అన్నాడు.

ఇందిర సోఫాలో కూర్చొని కళ్ళుమూసుకుంది. ''డాక్టరుని పిలిపించమంటావా?'' అంటే వద్దన్నట్లు తలూపింది. ''కొంతసేపు విశ్రాంతి తీసుకున్నాక అవసరమయితే ఇంటికి వెళ్దువుగాని! నేనొక పావుగంటలో మళ్ళీ వస్తాను'' అని ఆయన వెళ్ళిపోయాడు.

సర్వర్ కాఫీ తీసుకువచ్చేలోపల ఇందిరకు కళ్ళు చీకట్లు క్రమ్మినట్లయినాయి. తిన్నగా కూర్చోలేక ఓ ప్రక్కకి ఒరిగిపోయింది. దిగులుతో గతం రాత్రి నిద్ర పోలేక పోవటం, ప్రొద్దున భోజనం తినలేక పోవటం, మధు గురించిన ఆలోచనలు, కొద్ది నిమిషాల క్రితం జరిగిన సంఘటన—అన్నీ కలవటంతో శారీరకంగా, మానసికంగా కూడా పూర్తిగా అలసి పోయింది.

సర్వర్ కాఫీ తీసుకువచ్చి, ''మేడమ్'' అని పిలుస్తే, మగతగా ''ఊఁ'' అంటున్నదేకాని, తలెత్తి చూడటం లేదు. ముఖమంతా చెమట. అతను కంగారుగా వెళ్ళి రామన్‌ని పిల్చుకువచ్చాడు. నీలిమని తీసుకువెళ్ళి ఇందిరవద్ద కూర్చోబెట్టమని సర్వర్‌కి చెప్పి, హాల్లో తనపని మరొకరికి అప్పగించి, అతను వెళ్ళి చూశాడు. పిలిస్తే పలకలేదు. నీలిమ ఐస్ వాటర్ ముఖంమీద జల్లితే కళ్ళు తెరిచి చూసింది కాని లేచి కూర్చోలేకపోయింది.

''భయం ఏమీలేదు. మనిషి నీరసంగా పాలిపోయి ఉన్నది'' అన్నాడు రామన్.


అతను తిరిగి డాన్స్ హాలు వద్దకు వెళ్ళేసరికి డాన్స్ అయిపోయినట్లున్నది. అందరూ కూర్చొని కబుర్లు చెప్పకుంటూ రిలాక్స్ అవుతున్నారు. వెయిటర్స్ డ్రింక్స్, చిప్స్ మొదలయినవి అందిస్తున్నారు. చుట్టూ చూస్తున్న రామన్‌కి పరిచితుడయిన ఒక డాక్టరు కనిపించాడు. అతను ఒక్కడే ఐస్ వాటర్ సిప్‌చేస్తూ నిలబడి ఉన్నాడు.

''మీరు డాక్టర్ సుధాకర్ కదూ?'' అడిగాడు రామన్.

''అవును.''

''నాపేరు రామన్. నేను ఈ హోటల్‌లోనే జాబ్ చేస్తున్నాను. మిమ్మల్ని ఒకసారి ఏదో పార్టీలో కలుసుకున్నాను. అప్పుడు డాక్టరుగా పరిచయమయినట్లు గుర్తు. అందుకనే పలకరించాను.''

జరిగిన కథ — 6 ఆ రోజు రామారావ్ సుభద్రల సిల్వర్ జూబిలీ సెలిబ్రేషన్స్‌కి అన్ని ఏర్పాట్లు చేస్తారు వారి సంతానం ఇందిర, రమేష్, సురేష్, ఉష. దానిలో భాగంగా రామారావ్, సుభద్రలను సినిమాకి పంపుతారు పిల్లలు. సినిమా చూసి స్కూటర్‌మీద వస్తూ యాక్సిడెంట్‌లో మరణిస్తారు ఆ దంపతులు. మధుతో ఇందిర పెళ్లి గతంలోనే ఖాయం చేయడం జరుగుతుంది. తన తమ్ముళ్ల, చెల్లి భవిష్యత్తు తీర్చిదిద్దడానికి మధుకి యిష్టం లేకపోయినా ఉద్యోగంలో చేరాలనుకుంటుంది ఇందిర. తన స్నేహితురాలు వీణ సహాయంతో ఓ ఫైవ్ స్టార్ హోటల్లో టెంపరరీ పోస్ట్‌లో ఇందిర టైపిస్ట్‌గా జేరుతుంది. తన కుటుంబాన్ని పైకి తీసుకువచ్చేవరకు ఆగమని ఇందిర ఎన్ని విధాల నచ్చజెప్పినా వినని మధు ఆమెతో తెగతెంపులు చేసుకోవడానికే నిశ్చయించుకొంటాడు. డాక్టర్ జాక్సన్‌తో ఇందిరకు పరిచయం కల్గుతుంది. ఆయన వివరాలు తెలుసుకొని ఆశ్చర్యపోతుంది. అక్కడ జాబ్ పూర్తికాగానే తన దగ్గర టైపిస్ట్‌గా జేరమని జాక్సన్ ఇందిరను ఆహ్వానిస్తాడు.



విషయం ఏమిటన్నట్లు చూశాడు డాక్టర్ సుధాకర్.

''మా హోటల్‌లో ఒక టైపిస్ట్ ఎందుకో కళ్ళు తిరిగి పడిపోయింది. అటువైపున గదిలో పడుకొని ఉంది. మీరు ఒకసారి వచ్చి చూస్తారేమోనని ... పెళ్ళిపార్టీకి వచ్చిన మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నందుకు ఏమీ అనుకోవద్దు. మా హోటల్ డాక్టరుని ఫోన్‌చేసి పిలిపించాలంటే టైము పడుతుంది ... ''

''ఇంతగా చెప్పాలా, పదండి, చూస్తాను.''

ఇందిర కళ్ళు తెరిచేసరికి ఎదురుగా కనిపించిన వ్యక్తిని చూసి తెల్లబోయింది. ఇందాక తను మధుగా పొరబడిన వ్యక్తి అక్కడ నిలబడి ఉన్నాడు. చిన్నగా ముఖం త్రిప్పుకొని లేచి కూర్చుంది.

''వర్రీ అవవలసినదేమీలేదు. బాగానే ఉన్నారు ఆవిడ'' అన్నాడతను.

అప్పుడు గుర్తొచ్చింది ఇందిర అతనిని డాక్టరుగా. ప్రక్కనే నిలబడి ఉన్న రాణిని, రామన్‌ని చూసింది. తనకు ఏమయింది? కళ్ళు తిరుగుతున్నట్లు అనిపిస్తే రామన్‌ని అడిగి ఈ గదిలోకి వచ్చి కూర్చోవటం, వెంటనే చీకట్లు క్రమ్మి పడిపోవటం గుర్తువచ్చింది. అతనివైపు చూసింది. అతని కళ్ళలో ఆశ్చర్యం కనిపించింది. తనకు తెలివితప్పి పడిపోతే తిరిగి ఇతనే ఎదురవాలా ?

''ఇందిరా, కొంచెం తేలిక అనిపించగానే ఇంటికి వెళ్తే మంచిది. ప్యూన్‌ని పంపించి ఆటో తెప్పించుకో. అవసరమయితే నీలిమను వెంట తీసుకువెళ్ళు'' అని ఇందిరతోచెప్పి, డాక్టర్ సుధాకర్‌కు థాంక్స్‌చెప్పి, రామన్ వెళ్ళిపోయాడు.

కాఫీ తెప్పించి ఇందిరకు ఇచ్చింది నీలిమ. అది త్రాగాక ''ఇప్పుడు తేలికగా ఉందా ?'' అని అడిగితే ''బాగానే ఉన్నాను. థాంక్యూ !'' అని జవాబిచ్చింది ఇందిర.


''అయితే నేను వెళ్తాను. ఇక్కడే రెస్ట్‌గా కూర్చో. అరగంటలో మళ్ళీ వస్తాను. అప్పుడు ఇంటికి వెళ్దువుగాని. ఈ లోపల అవసరమయితే కబురు పంపించు'' అని చెప్పి నీలిమ వెళ్ళిపోయింది.


ఆ గదిలో ఇందిర, డాక్టర్ సుధాకర్ మాత్రం మిగిలారు.

''ఇప్పుడు చెప్పండి, మీరు ఎందుకు ఇంత నీరసంగా వున్నారు ? శరీరంలో రక్తమే లేనట్లు పాలిపోయి ఉన్నారు !'' అడిగాడు సుధాకర్.

ఒడ్డు, పొడుగులో అతను మధులాగే ఉన్నా, స్వరంలో అసలు పోలికే లేదు. మధుది మృదువైన మాటతీరు. ఇతనిది కొంచెం ఆజ్ఞాపిస్తున్న తీరులో, కాస్త పదునుగా ఉంది.

ఇందిర ఏమీ మాట్లాడలేదు.





"కారణం ఏమిటి? మెంటల్ వర్రీస్ ఉన్నాయా?"

ఇందిర అప్పటికీ మాట్లాడలేదు.

"ఆర్థిక ఇబ్బందులా?" నిర్మొహమాటంగా ప్రశ్నించాడు.

బెల్లంకొట్టిన రాయిలాగా ఉండిపోయింది ఇందిర. ఏం మాట్లాడాలో తెలియటం లేదు. ఇందాక అతనివైపు గాలిలో ముద్దు విసరటం గుర్తువస్తే శరీరం సిగ్గుతో, అభిమానంతో చితికిపోతున్నది. అయినా తను పదిమందీ ఉన్న హాల్లో ఆ విధంగా ఎట్లా చేయగలిగింది? నిజం చెప్పాలంటే మధు కనిపించాడనే ఆనందంతో ఒళ్ళు తెలియలేదు తనకు. అదీకాక, ఆ డాన్సింగ్ హడావిడిలో ఎవరూ తనను చూడని మాట నిజం— అది రూఢి పరుచుకున్నాకనే ఆ విధంగా చేసింది.

ఇందిర మౌనంతో అతని సహనం నశిస్తున్నది. మౌనం అర్థాంగీకారం అనుకున్నాడో ఏమిటో, "మీరు ఇందాక నన్ను ఆ విధంగా ఆహ్వానించటానికి కారణం ఆర్థిక ఇబ్బందులే కావచ్చును" అంటూ జేబులో చేయి పెట్టాడు.

తెల్లబోయి చూసింది ఇందిర.

జేబులోనించి పర్స్‌తీసి ఏభై రూపాయల నోటు ఒకటి సోఫా ప్రక్కనున్న చిన్న బల్లపైన పెట్టాడు "మీకు తెలిసిన డాక్టరుకి చూపించుకొని మంచి టానిక్స్ తీసుకోవాలి మీరు. నాకు మీ కంపెనీ అక్కర్లేదు ... కాని ఈ డబ్బు తీసుకోండి" అని వెనుదిరిగాడు.

అతని మాటల భావం అర్థమయేసరికి ఆగ్రహంతో, అవమానంతో ఇందిరకు శరీరం భగభగ మండినట్లే అయింది. ఆ నోటు నేలకేసి విసిరి కొట్టింది. ఆ విసురుకి చేయి తగిలి చిన్నబల్ల క్రింద పడింది. చప్పుడుకి వెనక్కి తిరిగి ఆశ్చర్యంగా చూశాడతను.

"యూ ఫూల్!" పళ్ళ బిగువున అంది. కోపం ఆపుకోవటానికి చేస్తున్న ప్రయత్నంలో పైపళ్ళు క్రింది పెదవిని అదిమిపట్టాయి. పెదవి పైన కొద్దిగా రక్తం చిమ్మింది.

"మిమ్మల్ని చూసి మధు అనుకొని పొరబడ్డానంటే నమ్మరేం?" కళ్ళవెంట జలజలా నీళ్ళు రాలాయి. చేతుల్లో ముఖం దాచుకొని ఆ గదిలోనించి వెళ్ళిపోయింది.

అతనికి ఏం పాలుపోలేదు. తలుపు దగ్గరకు వెళ్ళి ఆమెకోసం వరండాలో ఇటు, అటు చూశాడు. ఆమె కనబడలేదు. భుజాలు ఎగరేసి, క్రిందపడిన నోటు తిరిగి పర్స్‌లో పెట్టుకొని వెళ్ళిపోయాడు.

ఇందిర వెళ్ళి గార్డెన్‌లో ఒక మూలన చెట్టు క్రింద కూర్చుంది. మనసు మొద్దుబారినట్లయి, ఏమీ ఆలోచించనని మొండికేసింది.

చాలాసేపు అలాగే కూర్చున్నాక, మెల్లిగా లేచి లేడీస్ రూమ్‌లోకి వెళ్ళి ముఖం కడుక్కొని, పౌడరు అద్దుకుంది. తర్వాత రిసెప్షనిస్ట్ వద్దకు వెళ్ళి డాక్టర్ జాక్సన్ గదికి ఫోన్ చేసింది.

"నేను, ఇందిరని. మీతో మాట్లాడాలి" అంది.

ఆయన తన గది నెంబరు యిచ్చి రమ్మన్నాడు.

వెంటనే లిఫ్ట్‌లో నాలుగవ అంతస్థుకి వెళ్ళి ఆయన గది తలుపు తట్టింది. "కమిన్ ప్లీజ్" అని లోపలినించి వినవచ్చింది.

చిన్నగా తలుపు నెట్టుకొని లోపలకు వెళ్ళింది. తెల్లని దుస్తులలో హుందాగా ఉన్నాడు ఆయన. బల్లవద్ద కూర్చొని ఏదో రాసుకుంటున్నాడు.

కూర్చోమని ఇందిరకు కుర్చీ చూపించాడు. మరొక అయిదు నిమిషాల్లో రాస్తున్నది పూర్తిచేసి "ఏమిటమ్మా విషయం?" అని అడిగాడు ఇందిర వైపు తిరిగి.

"మీరు ఆఫర్ చేసిన టైపిస్ట్ జాబ్‌గురించి... నేను పల్లెకి వస్తాను."

"వెరీ గుడ్! నాకు, నీకు కూడా కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. నా పుస్తకాలు టైప్ చేయటానికి వ్యక్తి నాకు దొరికింది. నీవు వెతుక్కుంటున్న ఉద్యోగం నీకు దొరికింది. మీ చెల్లెలికి అవసరమయిన పల్లెగాలి తనకూ దొరుకుతుంది!"

ఇందిర నవ్వింది "నేను పుట్టింది, పెరిగింది కూడా ఈ హైదరాబాదులోనే! పల్లెటూరిలో నేను ఎక్కడ ఉండాలి, ఏమిటి అన్నీ మీరే చెప్పాలి."

"అన్నీ ఆలోచించాను ఇందిరా!" చిరునవ్వుతో అన్నాడాయన. "చంద్రాపురం అనేది నేను ఉండే పల్లెటూరి పేరు. కాస్త ఊరికి బయటగా ఉన్న ఒక పెద్ద మేడలో పైన నా నివాసం, క్రింద నా క్లినిక్ పెట్టుకొని ఉంటున్నాను. ఆ మేడ ఆ ఊరిలోని జమీందారు రాఘవరావుది. ఆయన, నేను స్నేహితులం. ఆయన చనిపోయేటప్పుడు ఆ భవంతిని క్లినిక్ పెట్టుకోవటానికి ఇచ్చాడు. ఆ యింటి ప్రక్కనే సుదర్శనంగారనే స్కూలు మాస్టరుగారి యిల్లు ఉంది. ఆయన, ఆయన భార్య వరలక్ష్మి చాలా మంచివాళ్ళు. నాకు దగ్గిర స్నేహితులు. మామూలుగా నేను నా యింట్లోనే భోజనం చేస్తాను కాని, పండగలు మొదలైనవి అయినపుడు మాస్టరుగారి యింటికి పిలుస్తారు నన్ను. ఆయన కూతురు పద్మ చురుకైన అమ్మాయి. తీరిక అయినపుడు నా క్లినిక్‌కి వచ్చి సాయం చేస్తూంటుంది. వాళ్ళది పాతకాలం పెంకుటిల్లే అయినా, బాగా పెద్ద యిల్లు. వాళ్ళ యింట్లో నీకు ఒక గది ఇమ్మని అడుగుతాను. పేయింగ్ గెస్ట్‌గా ఉంటూ భోజనం అదీ అక్కడే చూస్తే సరిపోతుంది. వాళ్ళ యింటి చుట్టూ, నా యింటి చుట్టూ కూడా చాలా ఖాళీ స్థలం, చెట్లు ఉన్నాయి. మీ చెల్లెలికి హాయిగా ఉంటుంది. నేను రేపు రాత్రి మా ఊరికి వెళ్తున్నాను. మీకు ఏర్పాట్లు చేసి లెటర్ రాస్తాను. తర్వాత మీరు యిద్దరూ రావచ్చును..."

"చాలా థాంక్సండీ!" ఇంత ఆప్యాయంగా, ఆదరంగా ఉండే వ్యక్తి పరిచయం కావటం తన అదృష్టం అనిపించింది ఇందిరకి. "ఎట్లా కృతజ్ఞతలు తెలుపుకోవాలో అర్థం కావటం లేదు." రెండు చేతులూ జోడించి మరీ చెప్పింది.

5

మనోహరమైన సంధ్యా సమయం— గులాబి రంగు నింపుకున్న ఆకాశం— హాయిగా మేనుని స్పృశిస్తున్న చల్లనిగాలి, సందడిచేస్తూ గూళ్ళకు చేరుకుంటున్న పక్షులు — అన్నీ — తనకు ఏదో ధైర్యం చెప్తున్నట్లే ఉన్నాయి, అనుకుంది ఇందిర. అయినా గుండెల్లో ఏదో గుబులు, మనసంతా ఏదో అలజడి.



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నవంబర్ 19 న
ఆసియా క్రీడా జ్యోతిని వెలిగించినప్పటి ఫోటో.

భయం భయంగా ఉంది. అయినా ఏదో ఉత్సాహం గానూ ఉంది.

రైలు వేగం తగ్గింది. చిన్నగా లక్ష్మీపురం స్టేషన్‌లో ఆగింది. రైలు దిగింది ఇందిర. చేతిలోని సూట్‌కేస్ ప్రక్కన పెట్టి చుట్టూ కలయజూసింది. అది చాలా చిన్న స్టేషన్. దూరాన ఒక పోర్టరు ఏదో సర్దుతున్నాడు. గార్డు పచ్చజెండా ఊపాడు. రైలు వెళ్ళిపోయింది. పోర్టరు, గార్డు తప్ప ఆ స్టేషన్‌లో ఇంకెవరూ లేరు. అంతా నిశ్శబ్దంగా ఉంది.

స్టేషన్ చుట్టూరా పొలాలు, తాటిచెట్ల వరుసలు ఉన్నాయి. ప్రతిదీ పచ్చగా, అందంగా కనిపిస్తున్నది. చుట్టు ప్రక్కల ఇళ్ళు ఏవీ లేవు.

తను ఈ రైలుకి వస్తున్నట్లు టెలిగ్రాం పంపించింది. డాక్టర్ జాక్సన్ టెలిగ్రాం అందగానే కారు తీసుకొని స్టేషన్‌కి వస్తానని, అంతకుముందే ఉత్తరంలో రాశారు. ఒకవేళ తను రాలేకపోయినా, ఎవరికయినా ఇచ్చి కారు పంపిస్తారు. బెంచీమీద కూర్చుంది ఎదురుచూస్తూ.

ఐదు నిమిషాలు...పది నిమిషాలు...పావుగంట... గడిచింది. ఎవరూ రాలేదు.

పోర్టరు కాస్సేపు ఇందిరను ఆశ్చర్యంగా చూసి, ఒక గది లోపలికి వెళ్ళి గార్డుని పిలుచుకువచ్చాడు. ఆయన ఇందిర వద్దకు వచ్చి పలకరించాడు.

నీ లా కా శ ం

"ఎవరి యింటికి వెళ్ళాలండీ ?"

"చంద్రాపురం వెళ్ళాలి. ఈ స్టేషన్‌లో దిగాలని చెప్పారు." అంది ఇందిర.

"అవును, చంద్రాపురంకి స్టేషన్ లేదు. ఇక్కడే దిగాలి. మూడు మైళ్ళ దూరం ఉంది. ఎవరయినా బండి పంపిస్తున్నారా ?"

"చంద్రాపురంలో డాక్టర్ జాక్సన్ తెలుసునా? ఆయన కారు పంపిస్తానన్నారు."

"డాక్టరు బాబుగారా ? ఆయన తెలియక పోవటమేమిటి ? మా అబ్బాయి చావుబ్రతుకుల్లో ఉంటే ఆయనే ప్రాణం పోశారు." కంఠంలో అభిమానం, కృతజ్ఞత తొణికిసలాడాయి. "కారు వచ్చేదాకా లోపలికి వచ్చి కూర్చోండి."

"వద్దండీ ! ఇక్కడ చల్లగా బాగుంది."

అరగంట గడిచినా ఇందిర కోసం ఎవరూ రాలేదు. ఇందిరకు భయం అనిపించసాగింది. ఏమిటి, తన క్రొత్త ఉద్యోగం ఇట్లా ప్రారంభం అవుతున్నది !? ఒకవైపు ప్రొద్దు వాలిపోతున్నది. ఎందుకు డాక్టర్ జాక్సన్ రావటంలేదు ? తను వెతుక్కుంటూ మూడు మైళ్ళు నడిచి వెళ్ళగలదా ? నెర్వస్‌గా అనిపించింది.

ఇంకొక పావుగంట గడిచినా ఎవరూ రాలేదు. గార్డు తన గదిలో టీ చేసి, తీసుకువచ్చి ఇచ్చాడు.

"థాంక్స్" అని తీసుకుంది ఇందిర.

ఇంకా కొంతసేపు గడిచాక పోర్టరు అన్నాడు, "అమ్మగారూ, చీకటి పడుతున్నది. నేను వెంట వస్తాను. మీరు బయల్దేరితే మంచిదేమో !"

గార్డు కూడా అదే మాట అన్నాడు. "మూడు మైళ్ళు నడవటం కష్టమే కాని చీకటి పడ్తున్నది కదమ్మా ! వెంకయ్య వెంట వస్తాడు. ప్రొద్దు ఉండగానే వెళ్ళిపోవటం మంచిది."

ఇందిర లేచి నిలబడింది. ఉత్సాహంగా మొదలు కావలసిన ఈ క్రొత్త జీవితం ప్రారంభంలోనే ఇలా అయిందేమిటి ? నిట్టూరుస్తూ, ఓ మారు చుట్టూ కలయజూసింది. ప్రొద్దు వాలిపోతున్నమాట నిజం. గార్డుకి థాంక్స్ చెప్పి వెంకయ్య వెంట బయల్దేరింది. అసలు డాక్టర్ జాక్సన్ ఎందుకు కారు పంపించలేదు ? ఏమయి ఉంటుంది ? తీరా తను వెళ్ళేసరికి, ఆయన ఊళ్ళోలేక, యింటికి తాళం ఉంటే ఏం చేయాలి ? ఈ ఆలోచన రాగానే శరీరం జలదరించింది. తమ్ముళ్ళకు ప్రస్తుతం ఏవో క్లాసు పరీక్షలు జరుగుతున్నాయి. అవి అవగానే వెంట వస్తామని ఎంత చెప్పినా వినకుండా బయల్దేరటం తనదే తప్పు ! "పరీక్షలు అయినాక మీరు ఉషని తీసుకొని రండి. ఈ లోపల నేను వెళ్ళి కొంతయినా సెటిల్ అవుతాను" అంది.

ఆలోచిస్తూ చుట్టూ కలయజూసింది. తాము నడుస్తున్న బాటకు ఇరువైపులా పొలాలు, పొలం గట్ల వెంబడే దట్టమైన పొదలు, బారుగా తాటిచెట్లు — ప్రకృతి చాలా ఆహ్లాదకరంగా ఉంది. పల్లెసీమల అందం అంటే ఇదే, అనుకొని ఉత్సాహం తెచ్చుకొని నడవసాగింది.

సూర్యుడు అస్తమించటానికి సిద్ధపడుతున్నాడు. గులాబీరంగు కుంచెతో ఆకాశంలో రంగులు పూస్తున్నది ఏదో అదృశ్య హస్తం. మబ్బులచాటుగా ప్రకాశిస్తున్న సూర్యకిరణాల కాంతిలో మిలమిలా మెరుస్తున్నాయి చెట్లన్నీ. ఆకాశం రంగులోనే మెరుస్తున్నాయి అల్లంత దూరాన ఉన్న నీళ్ళు.

"ఆ వాగు పేరేమిటి ? చాలా పెద్దదిగా ఉన్నదే !" అంది వెంకయ్యతో.

"అది వాగు కాదమ్మా, చెరువు. చంద్రోల చెరువు అంటారు."

'చెరువుకి, వాగుకి ఏమిటో భేదం ?' అనుకుంది ఇందిర. 'బహుశా చెరువు అంటే స్థిరంగా నిలిచి ఉండే నీరు, వాగు అంటే ఎక్కడినించో వస్తూ మరెక్కడికో పోతూ ఉండే ప్రవాహం కావచ్చు.'

గాలిలో చల్లదనం ఎక్కువయింది. కొంగు భుజాల చుట్టూ కప్పుకొని వడివడిగా అడుగులు వేసింది ఇందిర.

కొద్దిసేపయాక వెంకయ్యతో అంది "కాళ్ళు నెప్పిగా ఉన్నాయి. దాహంగా కూడా ఉంది" చల్లగానే ఉన్నా, రైలు ప్రయాణం, ఆపైన నడక అన్నీ అలసట, దాహం కలిగించాయి.

త్రోవకి ఇరువైపులా చెట్లు, పొలాలే కాని, ఇళ్ళు కనిపించటంలేదు. "ఆ మలుపు తిరగగానే, చిన్న బాబుగారి ఇల్లు ఉందమ్మా, అక్కడ ఆగుదాం" అన్నాడు వెంకయ్య.

(ఇ ం కా ఉ ం ది)

ఘాటక్షుని డైరీ

చీపురుకట్ట మొక్కు!

పాలఘాట్‌కు చెందిన స్వామి అనే ఓ కుర్రాడు నిద్రలో కన్నీరుమున్నీరుగా వదిలేవాడట. ఇది చూసి భయపడిన అతని తల్లి తన కొడుక్కు ఈ జబ్బు నయమయితే కొడుక్కు బరువుకు తూగిన చీపురు కట్టలు గురువాయూరప్పన్‌కు సమర్పించుకొంటానని మొక్కుకున్నదట. కుర్రాడి జబ్బు మాని, సద్రున ముప్పయ్యేళ్లవాడయ్యాడట. కొడుకంతవాడయినా అలనాటి మొక్కు మొక్కేనని గురువాయూరు అప్పన్నకు తనకొడుకుబరువు సరితూగిన డెబ్బయి చీపురు కట్టలు యథాశక్తి సమర్పించుకున్నదట. గుడిపుట్టాక ఇలాటి కానుక రాడం ఇదే మొదలు బాబోయ్ అన్నారటా గుడి అధికారులు.

రామరాజ్య రహస్యం!

రాయపూరు జిల్లా గద్వా అనే గ్రామం గతవంద సంవత్సరాలుగా అలనాటి రామరాజ్యంగా వెలుగొందుతూందట. ఆ వూళ్లో గత వందేళ్ల కాలంలో ఒక దొంగతనంగానీ, దొమ్మీ గాని, స్త్రీ బలాత్కారంగాని లేకపోవడమే గాక, ఆ వూళ్లో మద్యపానాలు మచ్చుకయినా లేవట. వాటిని ఆ గ్రామవాసులు సరదాకయినా ముట్టరట. ఆ వూళ్లో ఆరు వందల మంది జనాభాయేనటుండేది. అద్గదీ అట్లు చెప్పుము.

మన్ను తినిపించిన పంతులమ్మ!

బెంగుళూరుకు చెందిన దేవనారాయణపాలయ అనే వూరిలోని స్కూలులో ఓ టీచరమ్మ హోంవర్క్ చేయని ఇద్దరు పిల్లలచేత మన్ను తినిపించిందట. 14 ఏళ్ల శ్రీనివాసమూర్తి అనే కుర్రాడు, 13 ఏళ్ల శ్రీనివాస్ అనే కుర్రాడూ హోంవర్క్ చేయలేదని ఆ టీచరమ్మగారు బురద తినిపించిందట. ఆ రాత్రికి పిల్లలిద్దరూ కడుపు నొప్పితో ఆసుపత్రిపాలయితే వీరికడుపులోనిమట్టిన్ని ఎక్స్‌రే బయటపెట్టిందట. ఆ టీచరమ్మను సస్పెండ్ చేయించారట. శిక్ష చాలదనిపిస్తుంది.

పశువాంఛ!

ఢిల్లీ మాలవ్యానగరుకు చెందిన ఓ లక్షాధికారి చమన్‌లాల్ తనఇళ్లలోని ఓ ఇంట్లో అద్దెకుండే మన్‌జీత్‌సింగ్ అనే ఓ ఆటోరిక్షా డ్రయివరుకూతురు అయిదేళ్ల మీనా అనే పిల్లను బిస్కట్ ప్యాకెట్ చూపించి పిలిచి, ఆ పసిపిల్లతో తన కామదాహం తీర్చుకున్నాడట. ఈ విషయం పోలీసు రిపోర్టు ఇవ్వబోయిన ఆ తండ్రిని మాలవ్యానగర్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ రన్‌ధావా వేళాకోళం చేసి, తాగిన మైకములో నీ కూతుర్ని నువ్వే చెరిచి, ఆ డబ్బు కలవాని మీద కేసు పెడ్తావా అన్నాడట. దాంతో సింగుకు కోపం వచ్చి ఆటో స్ట్రయికు రూపొందించేసరికి పై అధికారులు జోక్యం కలుగజేసుకుని రన్‌ధావాను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసి, ఆ సింగు కేసు నమోదు చేసుకున్నారట. మీనా ఆసుపత్రిలో కోలుకొంటోందట. అదే ఢిల్లీ పటేల్‌నగర్‌కు చెందిన 22 ఏళ్ల ప్రేమ్‌లాల్ అనే కామరాజు ఓ పబ్లిక్ పాయిఖానాలో నాలుగేళ్ల మమత అనే పసికందును బలాత్కరించి తన పశు కామవాంఛ తీర్చుకున్నాడట. స్పృహ తప్పిన స్థితిలో రక్తపు మడుగులో పడుంటే చూసిన పిల్లలు ఇంటికి చేరిస్తే, భోరున విలపిస్తూ ఆసుపత్రిలో చేర్చారటా పిల్ల తలిదండ్రులు. ఛిన్నాభిన్నమైపోయిన ఆ పిల్ల మర్మాంగానికి డాక్టర్లు ఇరవై కుట్లు వేశారట. ఆ పసిపిల్ల ఉన్నట్లుండి కెవ్వున కేక వేసి, నిలువునా వణికిపోతోందట. ఏ విధమైన మానసిక రోగమూ రాకుండా ఉంటే అదే భగవంతుడు మా బిడ్డకు చేసే మేలు అని ఆ తలిదండ్రులు ఇదై పోతున్నారట. భారతదేశమా! ఏమని చెప్పుదుము నీ స్థితి, గతి.

పిరుదల కమిటీ!


పారిస్ నగరంలోని ఓ క్లబ్‌లో క్యాబరె డ్యాన్సు చేసే నర్తకి సుసాన్‌కిన్స్ అనే ఆమె తన పిరుదుల మీద గులాబీ పువ్వు బొమ్మను పచ్చబొట్టు పొడిపించుకున్నదట. అనక అది అవుటాఫ్ ఫ్యాషనయిపోయి, ఆ పువ్వులు పోయేలా ప్లాస్టిక్ సర్జరీ చేసి, పారిస్ ఈఫిల్ టవరును చెక్కాలసిందిగా ఓ డాక్టరును కోరితే ఆయనంత పనీ చేశాక ఆ సుందరి తన రెండు పిరుదులూ చూసుకుని ఛీ అని ఎగిరి గంతేసిందట తాళయుక్తంగా. ప్లాస్టిక్ సర్జరీ చేయటంలో పారిస్ నగర అతి ప్రఖ్యాతులైన తన పిరుదుల అందాన్ని పాడుచేశాడీ డాక్టరని ఆయన మీద కేసు పెట్టిందట. కేసు విచారించిన జడ్జిగారు ఆమె పిరుదులు ఎంత అందమైనవో, ఆపరేషనువల్ల ఎంత పాడయిపోయాయో పరిశీలించేందుకు ఓ కమిటీ ఏర్పాటుచేశారట.

ఆస్తి కోసం హత్య!

పూత్తంగరైకు చెందిన కూళైయ్యన్ అనే వ్యవసాయదారుడు తన పొలం అమ్మకంకు పెట్టేసరికాతని నాలుగో భార్య అందరో కొడుకు 26 ఏళ్ల వెళ్లప్పన్ అదివీల్లేదని, పొలమూ ఆస్తి అంతా తనకు చెందాలని కీచులాట పెట్టాడట. దానికి తండ్రి లొంగకపోయేసరికి కొడవలితీసుకు వెళ్లి తన తండ్రి మెడ దాంతో నాలుగుపార్లు నరికాడట.

నగ్న నర్తకి ప్రేమలో పడ్డ రాకుమారుడు!

ఎలిజబెత్ రాణి రెండో సుపుత్రుడు ఆండ్రూస్ ఓ నగ్న నాట్యసుందరిని ప్రేమించాడట. ఆనక వివాహం చేసుకోనిశ్చయించుకున్నాడట. ఆ తార కూస్టార్క్ బోలెడు టి.వి. ప్రదర్శనలో తన సహజ సౌందర్యాన్ని నగ్నంగా చూపిందట.— సో వ్యాట్! ★



విద్యార్థిలోకం వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు

మా విద్యార్థిలోకం ఆశయాలు

క్షణక్షణానికి మారుతున్న లోకంలో విద్యార్థుల అసంఖ్యాకమైన ఆశయాలకు అవరోధాలుగా నిలిచి, విద్యార్థుల ప్రగతికి ప్రతిబంధకాలగుచున్న సమస్యలు కోకొల్లలుగానున్నాయి నిరుద్యోగ సమస్య, డొనేషన్లు, రిజర్వేషన్లు, ట్యూషన్స్, ప్రభుత్వ పాఠ్య పుస్తకాల పంపిణీలో జాప్యం, లక్ష్యశుద్ధి లేని విద్యావిధానం, గమ్యాన్ని విస్మరించిన పాఠ్య ప్రణాళికలు మున్నగునవి ఎన్నో విద్యార్థుల ఆశయాలు ఆచరణలో ఫలింపుకు రాలేకపోవుటకు కారణభూతములగుచున్నాయి

నిరుద్యోగ సమస్య పరిష్కారం

విద్యార్థి లేక విద్యార్థిని తన భావిజీవితాన్ని గురించి బంగారు కలలు కంటూ అనేక వ్యయ ప్రయాసలకోర్చి విద్యనభ్యసించి డిగ్రీలు చేత పట్టుకొని పత్రికల్లో కనిపించే ప్రతి ఉద్యోగ ప్రకటనకు దరఖాస్తు చేసి, ఇంటర్వ్యూలకు కాళ్ళరిగేలా తిరిగి తిరిగి, చివరికి ఎక్కడా ఉద్యోగం దొరకకపోవుటతో మానసిక ఆందోళనకు గురై కొన్ని కొన్ని సందర్భాలలో జీవితంపై ఏవగింపుతో ఆత్మహత్యలకు కూడ దిగేటంత దారుణ పరిస్థితి ఏర్పడుచున్నది ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం చేయవలసినది ముఖ్యంగా పాఠశాలల్లో, కళాశాలల్లో ''నిర్బంధ వృత్తి విద్య''ను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టడమే! ప్రభుత్వమువారు ఆలోచించవలసినది 'ఏఏ కోర్సు ఎన్నెన్ని సంవత్సరాల వ్యవధితో నిర్ణయించాలి' అన్నదిగాదు 'ఎట్టి విద్య నభ్యసింపచేస్తే విద్యార్థి భవిష్యత్తులో ఉపాధికి ఉపయోగపడగలుగుతుంది' అన్నదే విద్యాలయాలలో వీలయితే పాఠశాల స్థాయిలోనే తక్కిన పాఠ్యాంశాల సిలబస్‌ను కొంతవరకు తగ్గించి, దానిస్థానంలో 'చేనేత, వడ్రంగము, ఫోటోగ్రఫీ, టైలరింగ్, పెయింటింగ్, రేడియో మెకానిజం' వంటి వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టి వీనిలో ఏదో ఒక వృత్తి విద్యను ప్రతి విద్యార్థీ లేక విద్యార్థినీ వారి వారి అభిరుచుల దృష్ట్యా ఎన్నిక చేసికొని అభ్యసించునట్లు విద్యావిధానంలో చైతన్యవంతమైన మార్పు తేవాలి అప్పుడు విద్య పూర్తిచేసిన ప్రతివారూ కేవలం ఉద్యోగాలకై ఎగబ్రాకక స్వతంత్ర జీవనము గడుపగలుగుదురు అంతేగాక వృత్తి విద్యా కళాశాలలకు, పరిశ్రమలకు అనుబంధం కల్పించుట ద్వారా, తర్ఫీదైన విద్యార్థులు ఆయా పరిశ్రమల్లో వెనువెంటనే ఉద్యోగాలు సంపాదించుటకు ఆస్కారముండుటేగాక విద్యార్థుల ఆశయాలు సిద్ధింపచేసుకొన వీలగును

రిజర్వేషన్లు

విద్యారంగంలో వృద్ధిని సాధించాలని ఆశయంగల విద్యార్థికి నేడు 'రిజర్వేషన్లు' అనేది అడ్డుగోడ అనిచెప్పక తప్పదు ప్రభుత్వం ఒకవైపు 'కులమత రహిత సమాజ వ్యవస్థ'కు నాందిపలకాలని బాకా ఊదుతూ, వెనుకబడిన కులాలవారికి ఉద్యోగాలలోనూ, కాలేజీసీట్లలోనూ, ఉచిత విద్యా సదుపాయాలు, ఉపకారవేతనాలు మున్నగువాని నొసంగుటలోనూ ప్రాధాన్యమిచ్చి, అర్హత కలిగి అత్యుత్తమ శ్రేణిలో కృతార్థులై ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులను అణగద్రొక్కి, ప్రతిభలేకపోయినా కులమత ప్రసక్తితో షెడ్యూల్డు కులాల పేరిట వారిని అందల మెక్కించటం సమర్థనీయంగాదు ఇలా అనేక ప్రతిభావంతులైన విద్యార్థులు అగ్రవర్ణానికి చెందిన వారైనందున ఆర్థిక స్తోమత లేకున్నా తమ సామర్థ్యాన్ని బహిర్గతం చేసుకో వీలులేక నికృష్ట జీవనం గడుపుతున్నారు ఇట్టివారి ఆశయాలు సిద్ధించేదెలా? కులమతాలకు రిజర్వేషన్లను ముడిపెట్టక కుటుంబ ఆర్థిక స్థాయిలనుబట్టి రాయితీలు కల్పించాలి ప్రతిభగల విద్యార్థి ఏ కులం వాడైనా ప్రభుత్వం వారిని ప్రోత్సహించి విద్యార్థి ఆశయాలకు రూపకల్పన చేయగలగాలి

ట్యూషన్ల నివారణ

విద్యార్థి ప్రగతికి 'ట్యూషన్లు' కూడ ఒక విధంగా అవరోధమేనని చెప్పవచ్చును కొందరు ఉపాధ్యాయులు తరగతులలో సరిగా బోధించక ఇంటివద్ద 'గృహపరిశ్రమ'గా ట్యూషన్స్ చెప్పి విద్యారంగాన్ని కలుషిత వాతావరణం వైపుకు లాగుచున్నారు ఆర్థిక స్తోమతలేని విద్యార్థి ట్యూషన్ లేకపోవటంతో, తరగతిలో సరైన బోధన జరుగక పోవటంతో విద్యాస్థాయిని పెంపు చేసుకొనలేక పోవటం జరుగుతూంది విద్యార్థులను ట్యూషన్లవైపు ఆకర్షించుకోటానికి, పరీక్షా కేంద్రాల్లో ట్యూషన్ విద్యార్థులకు సహాయపడటం, ప్రాక్టికల్ పరీక్షల్లో పక్షపాత వైఖరిని ప్రదర్శించడం, ఇత్యాది అవినీతి చర్యల మూలంగా ట్యూషన్‌లేని విద్యార్థి దయనీయ స్థితిలో నుంటున్నాడు— ఇలాంటి 'ట్యూషన్స్' అనే విద్యా వ్యాపార ధోరణి నిలుపుదలకు ప్రభుత్వం తక్షణచర్య గైకొని ఇట్టి అసమర్థనీయమైన వైఖరికి స్వస్తి పలకాలి!

పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం

వీటన్నిటికి తోడు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం విద్యార్థిలోకం సమస్యలలో ప్రధానమైనది పాఠశాల ప్రారంభించిన కొన్ని మాసాల తర్వాత కూడ పాఠ్యగ్రంథాలు ప్రచురణ లోనేవుండటం పరీక్షలకు ముందు ఏ రెండు,

రచయిత్రి పరిచయం



''నెల్లూరుజిల్లాలోని 'కోట' జన్మస్థలం.

కోట – జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న నేను ప్రతి తరగతిలోనూ ఇప్పటివరకు పాఠశాలకంతటికీ 'ప్రథమ శ్రేణి'లో కృతార్థురాలినై ప్రభుత్వ 'మెరిట్ స్కాలర్‌షిప్'ను పొందుచున్నాను

'వనిత–వనితాజ్యోతి' – మున్నగు స్త్రీజన మాస పత్రికలలో అనేక రచనలు వెలువడినవి అనేక వ్యాసరచన పోటీలలోను, 'పాప్యులారిటీ' పోటీలలోను బహుమతులు పొందియున్నాను.

స్థాయికి తగిన పోటీలలో పాల్గొనటమన్నా, 'బాపూ, విశ్వనాథ్'గార్ల సినిమాలన్నా మక్కువ ఎక్కువ

అధ్యాపక వృత్తిలోనుంటూ సాహితీ రంగంలో పేరెన్నికగన్న మా తండ్రిగారి ప్రోత్సాహ, సహకారాలే నా రచనాసక్తికీ, అభ్యున్నతకీ ముఖ్యకారణం

భవిష్యత్తులో 'మానవ సేవ'కు అనువైన 'వైద్యవృత్తి'ని చేపట్టాలని ఆకాంక్ష!''

— జి వసుధ

పొందిన వ్యాసం

మూడు మాసాలకో పాఠ్యగ్రంధాలు విడుదల కావటం, తద్వారా సిలబస్సులు పూర్తికాకపోవటం, విద్యార్థులు సమ్మెలూ, తరగతుల బహిష్కరణలు చేయటం— అందుకుగానూ ప్రభుత్వం వారికి పరీక్షల్లో కొంత సిలబస్సును మినహాయించటం, జరుగుతూన్నది అందుమూలంగా ఆయా తరగతులకి ఏ లక్ష్యాలను ఆశించి ఆ సిలబస్‌లు రూపొందించబడ్డాయో ఆ లక్ష్యాలు నెరవేరక విద్యార్థి ఆయా సబ్జక్టులలో పూర్తి జ్ఞానాన్ని సముపార్జించలేక పై తరగతులలో ఇబ్బందికి గురికావటం జరుగుచున్నది— ఇట్టి నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వం వీడి మరుసటి సంవత్సరం ప్రవేశపెట్టబోయే నూతన పాఠ్యగ్రంధాలు ఈ విద్యాసంవత్సరాంతానికీ పూర్తిచేసి పాఠశాలలు పునః ప్రారంభించేనాటికి అవి విద్యార్థికి లభ్యమయ్యేలా చూడాలి!

పరీక్షా పద్ధతుల సంస్కరణ

ఇక ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్షారహిత విద్యా విధానం (నాన్ డిటెన్షన్ సిస్టమ్) వలన విద్యా విధానంలో లోపభూయిష్టమైనదనక తప్పదు విద్యా పరిశోధన సంస్థలు శ్రమపడి తయారుచేసిన పాఠ్య ప్రణాళికలు, పాఠ్యగ్రంధాలు, వాటి బరువు, ధరలు పెరిగితే విద్యా ప్రమాణాలు పెరిగినట్లేనా? క్రింది తరగతులలో పరీక్షలకు విలువలేక హాజరుతోనే పాస్ చేయుటతో విద్యార్థులకు తగిన తర్ఫీదులేక 7, 10 తరగతుల పరీక్షలలో అధిక సంఖ్యలో తప్పటం జరుగుచున్నది క్రమశిక్షణ క్షీణించి పరీక్షల్లో అక్రమ పద్ధతుల నవలంబించే ధోరణి పెరుగుచున్నది పోటీ పరీక్షలలో నెగ్గలేక మనోవ్యధకు గురికావటం జరుగుచున్నది పరీక్షా పద్ధతులలో లోపాలున్నాయని అసలు పరీక్షల విలువనే తగ్గించివేయటం సమర్థనీయమా? విద్యార్థి సామర్థ్యానికి, అర్హతకు పరీక్షకొలబద్ద అయ్యేట్లుగా విద్యార్థి సృజనాత్మక శక్తిని మదించే విధంగా పరీక్షా పద్ధతులను సంస్కరించాలి! మౌలిక పరీక్షల ద్వారా, ఇంటర్నల్ అసెస్‌మెంటు ఇత్యాది ప్రక్రియల ద్వారా విద్యార్థుల్లో పరీక్షల భయం తొలగించాలి!

ఇవేగాక ఇంకా తగినంత సంఖ్యలో అధ్యాపకుల నియామకం లేకపోవటం, తగినన్ని బోధనోపకరణములు, తదితర వసతులు పాఠశాలల్లో మృగ్యమైపోవటం, ఒక నిర్దిష్ట ప్రమాణంలేని మోడరేషన్ పద్ధతులుండటం, అనర్థ రాజకీయాలు, సమ్మెలు విద్యార్థిలోకాన్ని ఆవరించుటకు యత్నించటం— ఇలా ఎన్నెన్నో సమస్యల పద్మవ్యూహంలో చిక్కుకుంటున్నారు నేటి విద్యార్థులు ఆ సమస్యలు సముచిత పరిష్కార మార్గాల ద్వారా పరిష్కరించినపుడే విద్యార్థుల ఆశయాలు ఆచరణలో ఫలించగలవు ★

ఆసియా క్రీడోత్సవ పోటీలు








పైనుంచి మొదటి ఫోటో. ఆసియా క్రీడోత్సవాల ప్రారంభంనాడు బస్తర్ (మధ్యప్రదేశ్) కు చెందిన కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలు యిచ్చారు

రెండవ ఫోటో రాష్ట్రపతి శ్రీ జెయిల్‌సింగ్ ఆసియా క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవం చేసిన తరువాత ఆసియా క్రీడాసమాఖ్య అధికారులను అభినందించినప్పటి దృశ్యం.

మూడవఫోటో బాస్కెట్‌బాల్ పోటీలలో చైనా, ఇరాక్‌ల మధ్య నవంబర్ 20న జరిగిన పోటీ దృశ్యం

ఒంటరి

- వై.శాయి



జయంతి బస్ దిగి రోడ్డు కవతలివేపున్న భవనాల వేపు చూసింది. ఒకదాని పక్కనే ఒకటి ఆకాశాన్నంటుతున్నట్లున్నాయవి. వాటిల్లో తనక్కావలసిన బిల్డింగ్ ఏదో తెలీదు.

ఎప్పుడో— తమకు పెళ్ళయిన కొత్తలో... ఓసారి సినిమాకెళ్తాంటే— దూరంనించీ తన ఆఫీస్ బిల్డింగ్ చూపించాడు రావ్.

అంతే! ఆ తరువాతెప్పుడూ పట్టించుకోలేదు మళ్ళీ.

బహుశా ఆ నాలుగో భవనం అయుండాలి.

అటూ, ఇటూ చూచి రోడ్డు దాటడానికి ప్రయత్నించిందామె.

కానీ కార్లూ, బస్‌లూ, ఆటోలూ, సైకిళ్లూ ప్రవాహంలా— ఎడతెరిపి లేకుండా సాగిపోతున్నయ్.

దాటడానికి అయిదు నిమిషాలు పట్టింది.

నాలుగో బిల్డింగ్ దగ్గర ఆగి లోపలకు చూచింది.

ఎదురుగ్గా గోడమీద— ఏ అంతస్తులో— ఏ ఆఫీసుందో— తెలిపే సూచిక ఉంది.

ఒక్కొక్క ఆఫీస్ పేరూ పరీక్షగా చూడ సాగిందామె.

ఆరో అంతస్తు దగ్గర కనిపించిందా పేరు.

"క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్."

అదే అతని ఆఫీస్ !

ఆ ఆఫీస్ కనుక్కోడానికి ఎంతసేపు తిరగాలోనని చాలా భయపడిపోయింది తను అసలు కనుక్కోగలదో లేదోనని అనుమానం !

లిఫ్ట్ దగ్గరకు వెళ్ళి నిలబడిందామె

అప్పటికే చాలామంది లిఫ్ట్ కోసం వేచి ఉన్నారు

యారోమార్క్ కిందివేపుకి తిరిగింది

పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, అయిదు, నాలుగు, మూడు, రెండు, గ్రౌండ్—

అందరూ లిఫ్ట్‌లోకి బిలబిల జొరబడిపోయేరు

తనూ వెళ్ళి వారిమధ్యనే ఇరుక్కుని నిలబడింది జయంతి

ఒక్కొక్క అంతస్తు పైకెళ్తున్నకొద్దీ ఆమెలో ఎందుకో — తెలీని — ఆందోళన పెరిగిపోసాగింది

అతనేమంటాడు ?

తనతో మాట్లాడతాడా అసలు ?

తను చెప్పేది వినిపించుకుంటాడా ?

తన కోరిక అంగీకరిస్తాడా ?

ముందుగా తనేం మాట్లాడాలి ? ఎలా పలుకరించాలి ఆలోచిస్తున్నకొద్దీ మరింత కలవరపాటుగా ఉంది

అంతకు ముందురోజు రాత్రి ఆలోచించుకున్నదంతా గుర్తు లేకుండాపోయింది

సిక్స్త్ ఫ్లోర్ —

గుండెలు గుభేలుమన్నయ్ —

త్వరత్వరగా లిఫ్ట్ బయటకు నడిచింది

ఎదురుగ్గా కారిడార్ —

లిఫ్ట్ పైకి వెళ్ళిపోయింది

కారిడార్‌లో తనొక్కర్తే ఒంటరిగా మిగిలింది

ఎదురుగ్గా బోర్డ్ కనబడుతోంది "క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్"

శరీరమంతా కంపించసాగింది

ఇదేమిటి ? ఎందుకిలా భయపడుతోంది తను ? ఎందుకింత కలవరపాటు ?

అతను తననేమంటాడు ? ఇష్టమయితే ఒప్పుకుంటాడు — లేకపోతే లేదు —

అంతే !

ఆ మాత్రానికి ఏమిటీ అశాంతి ?

ఆఫీస్ డోర్ దగ్గరకు నడిచి లోపలకు తొంగి చూచిందామె వరుసగా టేబుల్స్ కనిపించినాయ్ ఒకరి వెనుక ఒకరు కూర్చుని పని చేసుకుంటున్నారు రెండు వరుసలు ఉన్నాయలా !

రావ్ ఎక్కడున్నాడు ?

చివరివరకూ పరీక్షగా చూడాలి —

"ఏం కావాలమ్మా ?" ప్యూన్ ఆమె దగ్గర కొచ్చి అడిగాడు

"రావ్ గారు కావాలి ఆయనతో మాట్లాడాలి " తడబడుతూ అందామె

"ఏ రావ్‌గారు ?"

"కె రావ్ — డిజైన్ అసిస్టెంట్ — "

"అదుగో—ఆ విజిటర్స్ రూమ్‌లోకూర్చోండి— ఆయనకు చెప్తాను "

ఎదురుగ్గా ఉన్న విజిటర్స్ రూమ్‌లోకి నడిచింది జయంతి

లోపల రెండు సోఫాలున్నాయ్ — వాటి మధ్య ఓ టిపాయ్ — టిపాయ్‌మీద కొన్ని మాగజైన్స్ - కిటికీలకు అందమయిన కర్టెన్స్ !

సోఫాలో కూర్చుందామె

ఎంత ప్రయత్నించినా మామూలుగా ఉండడం సాధ్యం కావటంలేదు ఇంకొద్ది క్షణాలు —

అంతే !

అతను తనెదురుగ్గా ఉంటాడు. సంవత్సరం తర్వాత కలుసుకోబోతున్నారిద్దరూ.

తనను చూచి ఆశ్చర్యపోతాడు. కోపం వస్తుందేమో ఆ తరువాత ? 'గెటౌట్' అంటాడేమో —

బూట్ల శబ్దం —

అదే శబ్దం — అతనే — సందేహం లేదు

లోపలకు అడుగుబెడుతూనే తనను చూచి షాక్ తిన్నట్లు నిలబడిపోయాడు. అతని మొఖంలో ఏవేవో భావాలు — చదవడానికి వీల్లేనంత వేగంగా పరుగెట్టినయ్ అతని పెదాలు కదలటం లేదు —

కానీ అతని కళ్ళు ప్రశ్నిస్తున్నాయ్—ఏంకావాలి? ఎందుకొచ్చావ్ ? నాతో ఏం పని నీకు ?

మెల్లగా లేచి నిలబడింది జయంతి

"మీతో కొంచెం మాట్లాడాలి . " అతనివంక చూసి మళ్ళీ చూపులు మరల్చుకుందామె

"ఏ విషయం ?" గొంతులో కర్కశత్వం, మృదుత్వం — ఏదీ తెలీటంలేదు

"ఇక్కడ మాట్లాడడం — ఫరవాలేదా ? '

"ఏం ఫరవాలేదు — చెప్పు !"

జయంతి కెలా ప్రారంభించాలో తెలీటంలేదు క్షణాలు గడుస్తున్నకొద్దీ మాట రావడం మరింత కష్టమవుతోంది

"త్వరగా కానీ — నా కవతల పని ఉంది !" కిటికీలోనుంచి బయటకు చూస్తూ అన్నాడతను

"రేపు అరుణ్ పుట్టిన్రోజు ! మీకు గుర్తుంది కదా !"

"అవును !"

"రేపు కొద్ది గంటలు వాడిని నాతో తీసుకెళ్ళ వచ్చా ?"

అతని కళ్ళల్లో అయిష్టం కొట్టొచ్చినట్లు కనబడుతోంది "వీల్లేదు—" అని చెప్పాలనే ఉంది కానీ కానీ అలా చెప్పటం సాధ్యం కాదు ఒప్పందం ప్రకారం — అప్పుడప్పుడు వాడితో గడిపే హక్కు ఆమెకుంది

"ఎంతసేపు ?" కొద్దిక్షణాల తర్వాత అడిగాడతను

"ఉదయంనుంచీ సాయంత్రం ఆరు గంటల వరకూ !"

"అంతసేపా ? వాడి స్కూలు సంగతేమిటి ?"

"ఒక్కరోజే కదా — స్కూలు మానిపిస్తే నష్టమేముంది ? అదివరకు ప్రతి బర్త్‌డేకి స్కూలు మానిపించేవాళ్ళం "

"అప్పటి సంగతి అనవసరం" తీవ్రంగా అన్నాడతను

ఆమె మౌనంగా ఉండిపోయింది

"అయినా అంతసేపు కుదరదు — కావాలంటే ఒకటి రెండు గంటలు — " కొద్దిక్షణాల తర్వాత అన్నాడు

"ఈ సంవత్సరకాలంలో ఎప్పుడూ నేను వాడిని కలుసుకోలేదు ఈ ఒక్కరోజయినా ఎక్కువసేపు గడిపితే — సంతృప్తిగా ఉంటుంది "

"కానీ వాడి పుట్టిన్రోజు నేను మాత్రం జరుపుకోవద్దా ?"

ఆమెకు కోపం ముంచుకొచ్చింది

రోషంగా అతనివేపు చూసింది

"గత ఆరేళ్ళల్లోనూ ఓ ఒక్క పుట్టిన్రోజు కయినా మీరు ఇంటిదగ్గర గడిపారా ? ఇప్పుడు కేవలం అడ్డుపడడానికే అలా అంటున్నారు "

రావ్ ముఖం కోపంతో జేవురించింది

"ఆ విషయం నీ కనవసరం !"

ఆమె చప్పున తగ్గిపోయింది

తను కోపంలో ఎంత అర్థరహితంగా మాట్లాడిందీ తెలుస్తూనే ఉంది

అతనలా మాట్లాడడంలో తప్పులేదు పాత విషయాలు మాట్లాడడానికి తనకేమి హక్కుంది ?

అతని విషయాలు మాట్లాడడానికి తనెవరిప్పుడు ?

"అయామ్ సారీ ?" గొణుక్కుంటున్నట్లు అందామె

అతను ఆలోచనలో పడ్డాడు ఆమె తనతప్పు ఒప్పుకోవడం కొంత చిరాకుని తగ్గించింది

"కావాలంటే ఉదయం ఎనిమిది గంటలకు తీసుకెళ్ళి సాయంత్రం అయిదింటికల్లా పంపించెయ్ అయ్ వాన్ట్ టు స్పెండ్ ది ఈవినింగ్ విత్ హిమ్—"

ఇంక అతనితో మాట్లాడి కూడా ఉపయోగం లేదని ఆమెకు అర్థమయిపోయింది

"సరే ! రేపు నేను మరి అరుణ్ కోసం ఇంటికి రానా ?" సంకోచిస్తూనే అడిగింది

"నో !" కఠినంగా అన్నాడతను

"నువ్వు ఇంటికి రానక్కర్లేదు "

ఆమె మొఖం చిన్నబోయింది

"సరిగ్గా ఎనిమిదింటికి ఇక్కడికే వచ్చెయ్— నేను అరుణ్‌ని ఇక్కడికి తీసుకొస్తాను—"

"సరే—" అంది జయంతి

అతను వెనక్కు తిరిగి బయటకు రెండడుగులు వేసి ఆగి ఆమెవేపు చూచి "ఇంక వెళ్ళు !" అన్నాడు

జయంతి కారిడార్‌లో కొచ్చి లిఫ్ట్ దగ్గర నిలబడింది

అప్పుడే లిఫ్ట్ పైనుంచి వచ్చి ఆగింది

మరుక్షణంలో మెయిన్‌రోడ్‌మీద నడవసాగిందామె

ఆ రాత్రంతా ఆమెకు నిద్రలేదు ఉదయం అరుణ్ తనతోపాటు తన ఇంటికొస్తాడన్న ఆనందం రెప్ప మూయనీయడం లేదు

సంవత్సరం అవుతోంది— తనూ, రావ్ విడాకులు తీసుకుని ఈ సంవత్సర కాలంలో ఎన్నోసార్లు తపించిపోయింది— తనకున్న ఒకే ఒక్క కొడుకుని చూడాలని! కానీ బలవంతంగా ఆ కోరికను అణచుకోవలసి వచ్చింది

రత్నాకర్ చాలాసార్లు-అడిగాడు

ఎందుకలా ఉంటున్నావీమధ్య అంటూ—

అందుక్కారణం— తన ఆరేళ్ళ కొడుకు

అరుణ్— అన్న విషయం చెప్పాలంటే తనకు సంకోచం కలిగింది

కానీ ఎంతకాలం దాచగలదా విషయాన్ని ?

అసలు విషయం తెలుసుకున్న రత్నాకర్ ఓ ఉపాయం ఆలోచించాడు

"పోనీ — అరుణ్ చదివేస్కూల్ దగ్గరకెళ్ళి నిలబడదాం — పద ! వాడిని చూడడానికి అవకాశం ఉంటుంది — "

ఆ మర్నాడే పొద్దున్న స్కూల్ టైమ్‌కి స్కూల్ దగ్గరకు తీసుకెళ్ళాడతను

గేటుకి దూరంగా నిలబడ్డారిద్దరూ మరి కొద్దిసేపటి తర్వాత అరుణ్ కనిపించాడు

రిక్షావాడు స్కూలుముందు రిక్షా ఆపి, అరుణ్‌ని దింపి స్కూల్లోకి నడిపించుకెళ్ళాడు అప్రయత్నంగా కళ్ళు చెమ్మగిల్లినయ్ జయంతికి పరుగుతో వెళ్ళి వాడిని గుండెలకు హత్తుకుని తనివి తీరా ముద్దాడాలనిపించింది రత్నాకర్ తనను చేయి పట్టుకుని ఆపకపోయినట్లయితే అంతపనీ చేసేదే కూడా !

"వద్దు — జయంతీ ! నిన్ను చూచేడంటే — అరుణ్ నిన్ను వదలడు — స్కూలుకి కూడా వెళ్ళ నంటాడు — ఈ గొడవంతా రావ్‌కి తెలిసిందంటే బావుండదు — "

ఆ మాట తనలోని ఆలోచనల్ని చంపేసింది

నిజమే ! రావ్‌కి తెలిసిందంటే — తనను చాలా అవమాన పరుస్తాడు

అరుణ్ లోపలి గేటుదగ్గర ఆగి రిక్షావాడివేపు తిరిగి 'టాటా' చెప్పాడు చిరునవ్వుతో

రిక్షావాడుకూడా చేయి ఊపాడు

వాడు లోపలికెళ్ళిపోయాడు

జయంతికి కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయ్

తనే నేర్పింది — వాడికి టాటా చెప్పటం !

ఆ తరువాత మరోసారి చూసింది స్కూలు దగ్గర - అంతే ! మళ్ళీ ఇన్నాళ్ళకు వాడితో గడప బోతోంది

వాడికోసం ఎన్నెన్నో ఆటవస్తులు, తిను బండారాలు — కొత్తబట్టలు అన్నీ కొనుక్కొచ్చి సిద్ధంగా ఉంచింది

పూర్తిగా తెల్లారకుండానే లేచి కూర్చుందామె.

రత్నాకర్ ఇంకా గాఢ నిద్రలోనే ఉన్నాడు

ఆ రాత్రి చాలా ఆలస్యంగా ఇంటికొచ్చాడతను. తూలుతూనే లోపలికొచ్చి బట్టలు కూడా మార్చు కోకుండా పడుకున్నాడు

'సారీ జయా ! ఇవాళ 'మందు' ఎక్కువయి పోయింది " అన్నాడు ఆమెతో

జయంతి మౌనంగా ఉండిపోయింది సమాధానం ఇవ్వలేదు

ఏం మాట్లాడగలదు ?

అతనిని చేసుకునేముందు తనకి తెలీదు—అతనికి తాగుడు అంతగా అలవాటని ! ఒకవేళ తెలిసి వుంటే తెలిసివుంటే ఏంచేసేది ? అతనిని చేసుకోడానికి అంగీకరించేది కాదా ? అలాంటివాడిని చేసుకుని ఒంటరితనం అనుభవించడం కంటె — ఒంటరిగానే మిగిలిపోవాలన్న నిర్ణయం తీసుకునేదా ? ఏమో — తనకీ తెలీదు అతనుకూడా రావ్‌లానే

ఒంటరి

ప్రవర్తిస్తాడని ముందే తెలిసి ఉంటే — బహుశా రావ్ నుంచి విడాకులు కోరేది కాదేమో —

జయంతి చిరాకుగా బెడ్‌రూమ్‌లోనుంచి బయటికొచ్చింది ఆ ఆలోచనల్నుంచి తప్పించుకోవాలి ముందు ఇవాళ **అరుణ్** వస్తున్నాడు చాలా ముఖ్యమయిన రోజిది తను ఇవాళ ఓ నిర్ణయం తీసుకోబోతోంది చాలా ముఖ్యమయిన నిర్ణయం అది మరోసారి పశ్చాత్తాప పడడానికి వీల్లేని నిర్ణయం —

త్వరత్వరగా తయారయిందామె టైమ్ ఏడున్నరయిపోయింది ఆటోలో రావ్ ఆఫీస్ దగ్గరకు చేరుకునేసరికి రావ్ అక్కడ తనకోసం ఎదుర్చూస్తూ కనిపించాడు

అతని పక్కనే అరుణ్

అరుణ్ని చూడడంతోనే ఆమెకు ప్రాణం లేచివచ్చినట్లయింది

"**అరుణ్** !" అంటూ ప్రేమగా పిలిచింది

అరుణ్ ఆమెవేపు చూశాడు అతని మొఖంలో ఏ భావమూ లేదు తండ్రివేపు చూశాడు వివరాల కోసం —

రావ్ గర్వంగా నవ్వుకున్నాడు

"చూడమ్మా ! నువ్— ఈ ఆంటీ వాళ్ళింటి కెళ్ళు— నేను ఆఫీసులో ఉంటాను— సాయంత్రం వచ్చేద్దుగాని మళ్ళీ— సరేనా ?" అన్నాడు రావ్

వాడు అంగీకారసూచకంగా తలూపాడు

"ఓ కే ! తీసుకెళ్ళు సరిగ్గా అయిదు గంటల కల్లా ఇక్కడ ఉండాలి మళ్ళీ—" ఆమెకు చెప్పా డతను

జయంతి **అరుణ్** చేయి పట్టుకుంది

"టాటా డాడీ "

"టా టా—"

ఆటోలో కూర్చున్నారిద్దరూ

అరుణ్‌ని తన దగ్గరకు లాక్కుంది జయంతి వాడి చెక్కిళ్ళమీద ముద్దు పెట్టుకుంది,

వాడు అయిష్టంగా చూశాడామెవేపు

"ఒరే **అరుణ్** — నేను మీ మమ్మీనిరా ! మర్చి పోయావా ?"

వాడు తనకేమీ పట్టనట్లు రోడ్డువేపు చూస్తున్నాడు

అంటే వాడు తనను పూర్తిగా మర్చిపోయా డన్నమాట నిరాశతో కృంగిపోయిందామె ఆరేళ్ళు వాడిని ఎంతో ప్రేమతో పెంచింది తను— కానీ వాడు ఒక్క సంవత్సరంలో ఎలా మర్చి పోగలిగాడు ?

ఇంటికి చేరుకున్నారు

రత్నాకర్ ఇంకా నిద్ర లేవలేదు

అరుణ్ ఇల్లంతా కలియచూశాడు అంతా కొత్తగా ఉంది

"ఇవిగో— నీకోసం ఎన్ని ఆటవస్తువులు కొన్నానో చూడు— మరి ఇవన్నీ కావాలా నీకు ?" వాడిని దగ్గరకు తీసుకుని ఆట వస్తువులు అన్నీ చూపుతూ అడిగిందామె

"వద్దు !"

"ఎందుకని ?" ఆశ్చర్యంగా అడిగిందామె

వాడు ఆమె చేయి వదిలించుకుని వెళ్ళి తలుపు దగ్గర నిలబడి బయట రోడ్డువేపు చూడసాగాడు

జయంతి చాలా నిరుత్సాహపడిపోయింది తనను చూడగానే, వాడు తనను కౌగలించుకుంటాడనీ, 'మమ్మీ' అంటూ తన వెనుకే తిరుగుతాడనీ, ఎన్నో ఊహించుకుంది

మళ్ళీ వాడిదగ్గరకెళ్ళి వాడిని ఎత్తుకుంది జయంతి

"పద — నీకు ఫలహారం పెడతాను "

వాడేమీ మాట్లాడలేదు

"నన్ను మర్చిపోయావంట్రా నేనురా మీ మమ్మీని — "

"నన్ను దింపెయ్ " అయిష్టంగా అన్నాడు వాడు

ఆమె మనసు పాడయిపోయింది వాడు తనను పూర్తిగా మర్చిపోయాడు

"మా చిట్టివి కదూ — ఇదుగో — నీ కోసం పాయసం — జిలేబీలు — ఇంకా బోలెడు మిఠాయి "

"నాకొద్దు — "

"మా తండ్రివి కదూ — నీకేం కావాలో అది తినమ్మా !"

"వద్దు — "

రత్నాకర్ గది గడపలో నిలబడి గట్టిగా నవ్వాడు

"ఎందుకోయ్ — అంత తాపత్రయం ? వాడు నిన్ను మర్చిపోయినట్టున్నాడు "

జయంతి అతనివంక చూస్తూండిపోయింది

"వీల్లేదు — వీడు నా కొడుకండీ ! నా కొడుకు నన్ను మర్చిపోడానికి వీల్లేదు" లోలోపలే గొణుక్కుంది

రత్నాకర్ ఫలహారంచేసి ఆఫీస్‌కి బయల్దేరాడు

"ఇవాళయినా పెందలాడే వస్తారా ?" అడిగింది జయంతి

"ఓ—యస్—బై—నైన్ "

"బై—నైన్ — " కసిగా అనుకుందామె

అతను వెళ్ళిపోయాడు

మళ్ళీ అరుణ్ దగ్గరకొచ్చిందామె

"ఒరేయ్ అరుణ్‌బాబూ — నీ కోసం కొత్త బట్టలు తెచ్చాను — వేసుకుంటావా ?"

"నేను వెళ్ళిపోతా !" ఏడుపు ముఖంతో అన్నాడు వాడు

"ఎక్కడికి ?"

"మా ఇంటికి — "

"ఈ ఇల్లు బాగుండలేదా ?"

"నేను వెళ్ళిపోతా !" ఏడుపు ప్రారంభమయి పోయింది

జయంతి వాడిని మరిపించడానికి విశ్వప్రయత్నం చేయసాగింది కానీ వాడి ఏడుపు క్రమంగా పెరిగి పోతూనే ఉంది మరి కాసేపట్లో బిగ్గరగా—ఇల్లెగిరి పోయేలా—

"వెళ్ళిపోతా— డాడీ దగ్గరకెళ్ళిపోతా—" జయంతికి తెలిసిపోయింది వాడిని ఆపడం తనవల్ల కాదు— చేసేది లేక వాడిని తీసుకుని మళ్ళీ రావ్ ఆఫీస్ చేరుకుందామె

రావ్ మళ్ళీ విజిటర్స్ రూములోకొచ్చాడు

"మీదగ్గర కెళ్తానని ఒకటే ఏడుపు—" తన

ఏడుపు ఆపుకుంటూ అంది జయంతి
రావ్ కళ్ళల్లో గర్వం—
అరుణ్ పరుగుతో వెళ్ళి రావ్‌ని కౌగలించుకున్నాడు
"నాకు తెలుసు— వాడు నన్నొదిలి ఉండలేడు— ఇంకెప్పుడూ రాకు— వాడికోసం !"
జయంతి తల వంచుకుని వచ్చేసింది
ఇంటి తాళంతీసి లోపలకు అడుగుపెట్టి తలుపులు మూసివేసింది—
పెద్ద వికటాట్టహాసం— కేకలు— ఆనందం పట్టలేనట్లు అరుపులు—
ఎవరది ? ఎవరిదా వికటాట్టహాసం ?
జయంతి గదిమధ్యలో నిలబడి పోయింది.
ఆ వికటాట్టహాసం చిన్నప్పటినుంచి తనకు పరిచయమైనదే, చిన్నప్పటినుంచీ అనుక్షణం ఆ

విద్యార్థిలోకం వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి రు. 150/-లు పొందిన వ్యాసం

మా విద్యార్థిలోకం ఆశయాలు

మానవుడు జీవించడానికి కూడు — గూడు — గుడ్డ ఇవి ముఖ్య అవసరాలు భూమిమీద పుట్టి పెరిగే ప్రతి వ్యక్తికి ఈ నిత్యావసరాలు లేనిదే జీవించడమే కష్టం అవుతుంది వీటిలో అతిముఖ్యం ఆహారము ఆహారం లేనిదే ఏ జీవి ఎక్కువ కాలం బ్రతుకదు అయితే ''కోటి విద్యలు కూటికొరకే'' అన్నట్లు విద్యను నేడు ఏ విద్యార్థి అయినా జీవనోపాధి కోసం అభ్యసిస్తున్నాడు పూర్వకాలంలో విద్య విజ్ఞాన సముపార్జనకే ముఖ్యంగా ఎన్నుకోబడేవి తర్వాత ఆ విద్య ఉపాధిని చూపించేది కాని ప్రావీణ్యం కొరకు విద్య సంపాదించేవారేకాని పొట్టకూటికి విద్యను అభ్యసించేవారు కాదు పూర్వం ప్రపంచ జనాభా కూడా తక్కువగా ఉండటంచేత ఉపాధికి విద్యను అభ్యసించడం చాలా అరుదుగా ఉండేది

నేడు విద్యార్థులలో ఎటు చూసినా ''అసంతృప్తి — నిరాశ'' కనుపిస్తున్నాయి ఒక వ్యక్తి తన కుమారుడినో, లేక కుమార్తెనో చదివించడానికి ముందుగానే ఆ కుమారుడు లేక కుమార్తె డాక్టరు కావాలనో, ఇంజనీరు కావాలనో, లెక్చరర్ కావాలనో, కలెక్టర్ కావాలనో ఊహించి చదువు ప్రారంభిస్తున్నాడు దాని పర్యవసానంగా ఆ తండ్రి లేక ఆ పిల్లలు వారు కోరిన విద్యలో డిగ్రీమీదే దృష్టి నిలిపి అనేక సవ్య అపసవ్య మార్గాల ద్వారా ఆ డిగ్రీ సంపాదించి వారు కోరిన ఉపాధినే ఏర్పాటు చేసుకుంటున్నారు అంతేకాని విద్యలో ఉన్నత ప్రమాణాలను సాధించడానికి ఎక్కువమంది ప్రయత్నించడములేదు

నేటి విద్యార్థులలో చాలమందికి ఆశయసిద్ధి లేదు ఒక విద్యార్థిని పరీక్షించడానికి ''నీవు ఎందుకు చదువుచున్నావని'' ప్రశ్నిస్తే — ''ఉద్యోగం కోసం'' అనో లేదా ''ఏమో'' అనో జవాబిస్తాడు దీనినిబట్టి విద్యార్థులలో సరైన దృక్పథం లేదని ఋజువు అతున్నది విద్య విజ్ఞానం కోసం అభ్యసించడం ''ఉత్తమ పద్ధతి'' ఉపాధి కోసం అభ్యసించడం ''రెండవ పద్ధతి'' అయితే ఏ ఆదర్శం, ఆశయం లేకుండా ''నేనెందుకో చదువుచున్నాను'' లేక ''నా తలిదండ్రులు చదివించుచున్నారు కనుక నేను చదువు చున్నాను'' అని జవాబు చెప్పే విద్యార్థులలో సరియైన దృక్పథం లేదనే చెప్పాలి

నేటి విద్యావిధానంలోపభూయిష్టంగా ఉండటంచేత విద్యార్థులు అక్రమ మార్గాల ద్వారా డిగ్రీలు సంపాదిస్తున్నారు కాపీలు చేసో, డబ్బు చెల్లించి మార్కులు వేయించుకునో, రికమెండేషన్‌వల్ల మార్కులు వేయించుకునో ఉద్యోగాలు సంపాదించుకొని ప్రజలు బ్రతుకు తెరువు కోసం నేడు ప్రాకులాడుతున్నారు విద్యావిధానం మారాలి విద్యార్థి బ్రతుకుతెరువు కోసం కాక జ్ఞానం కోసం విద్యనభ్యసించిననాడే విద్యాస్థాయి పెరుగుతుంది

మన ప్రభుత్వం కొన్ని వందల కోట్ల రూపాయలు విద్య కోసం ఖర్చు పెదుతోంది అయినా విద్య అయిన తరువాత విద్యార్థులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు అలాకాక ప్రభుత్వం విధానాలు మార్చి, ఉన్నత విద్యా ప్రమాణాలు సృష్టించి, ఉపాధి మార్గాలను విరివిగా కల్పించాలి

విద్యార్థులలో కూడా దృక్పథం మారాలి ఉన్నత ఉద్యోగం కోసం చదువుతున్నాననే భావన విద్యార్థులలో కలగాలి బ్రతుకుతెరువు కోసం విద్యార్థి భయపడక చక్కని జ్ఞానముతో కూడిన విద్యను సంపాదించి స్వేచ్ఛగా బ్రతుకగల వాతావరణాన్ని తాను సృష్టించుకోవాలి అందుకు దోహదం చేసేదిగా విద్యావిధానం మారాలి అంతేకాని ''కోర్సులు'' మార్చి విద్యార్థులపై ప్రభుత్వం ప్రయోగాలు చేసినంత మాత్రాన ఫలితాలు రావు తాను తన కాళ్ళపై నిలబడి, పదిమందికి బ్రతుకుట నేర్పగలవాడె సరియైన విద్యను అభ్యసించిన వాడగును

''విద్యా వినయేన శోభతే'' అని చెప్పినట్లు విద్య వినయగుణములను నేర్పి జీవితమును చక్కదిద్దునదిగ యుండవలెను కావున మన విద్యార్థిలోకము ఈ విషయములను మనస్సు యందుంచుకొని చక్కని ఆశయములతో, క్రమశిక్షణతో, ఆశయసిద్ధికి ఉత్తమమగు విద్య నేర్పవలెను ★

రచయిత పరిచయం



''నా పేరు బి. రాంబాబు. వయస్సు 19 సం, నా తండ్రి పేరు బి అభిమన్యుడు నేను పుట్టినది ఒంగోలు, పెరిగింది భీమవరంలో, చదువు భీమవరం కె జి ఆర్ యల్ కాలేజిలో ప్రథమ బి ఎ చదువుచున్నాను నాకు తెలుగు సాహిత్యమంటే చాల ఇష్టం వ్యాస రచనలు, వకృత్త్వపు పోటీలలో పాల్గొనటము, జనరల్ నాలెడ్జి టెస్టుల్లో పాల్గొనటము, పత్రికలు చదవటము, కార్టూన్‌లు వ్రాయడము నా హాబీ నాకు వ్యాసరచన పోటీలో ప్రత్యేక బహుమతి ఇచ్చినందున ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంపాదకులకు కృతజ్ఞతలు తెలుపు చున్నాను ''

— బి రాంబాబు

ఒంటరి

రాక్షసినుంచే తప్పించుకోడానికి ప్రయత్నిస్తోంది తను కానీ ఎప్పటికప్పుడు ఓటమే—

చిన్నప్పుడు తనను ఆయాకు అప్పగించి తండ్రి ఆఫీస్ కెళ్ళాక— ఆయా తనను ఇంట్లో పెట్టి, తాళంవేసి సాయంత్రం వరకూ ఎక్కడెక్కడో తిరగడానికెళ్ళినప్పుడూ—

పెద్దయ్యాక ఉదయంనుంచి అర్ధరాత్రి వరకూ— తండ్రి క్లబ్‌నుంచి ఇంటికి చేరుకునే వరకూ, రావ్‌తో పెళ్ళయ్యాక, రావ్ రోజూ రాత్రి రెండు, మూడు గంటలవరకూ పేకాటలో గడిపినప్పుడూ, తరచుగా రోజులతరబడి ఇంటిమొఖం చూడనప్పుడూ—

అతనిని కాదని రత్నాకర్‌ని పెళ్ళి చేసుకుని త్వరలోనే అతడు తాగుడుకు బానిసని తెలుసుకున్నప్పుడూ— ఇంట్లోనూ బయటా కూడా మత్తులో పడివుండే అతనిని చూస్తున్నప్పుడూ—

ఆ వంటరితన వికటాట్టహాసమే తనను చిత్రవధ చేస్తోంది చిత్రహింసలు పెదుతోంది

ఆఖరిసారిగా— అన్ని బంధాలూ తెంచుకుని, తనెవ్వరికీ చెందకుండా— అందరికీ దూరంగా— రత్నాకర్‌ని కూడా కాదని— కేవలం తన అరుణితో కలిసి ఆ వికటాట్టహాసాన్ని ఎదుర్కోవాలనుకుంది కోర్టు ద్వారానయినా వాడిని పొందాలని అనుకుంది — కానీ — కానీ — మళ్ళీ మళ్ళీ — ఆ వికటాట్టహాసమే గెలిచింది

తనను చిత్తుగా ఓడించింది

జయంతి అలాగే నిలబడి ఉంది — ఆమె కళ్ళ వెంబడి నీళ్ళు కారిపోతూనే ఉన్నాయ్—క్రమక్రమంగా ఒంటరితనపు వికటాట్టహాసపు ధ్వని ఎక్కువయిపోతోంది ★

హైదరాబాదు నోట్‌బుక్

ఐదుగురు కొత్త మంత్రులు :

నవంబరు 10వ తేదీ ఉదయం మరి ఐదుగురు శ్రీయుతులు మండలివెంకటకృష్ణారావు, అమర్‌నాథరెడ్డి, ఎం బాగారెడ్డి, కేశవరావ్, అహమద్ షరీఫ్ మంత్రులుగా ప్రమాణం స్వీకరించడంతో, శ్రీ విజయభాస్కరరెడ్డి మంత్రివర్గంలోని మంత్రులసంఖ్య 32కు పెరిగింది రాజభవన్ దర్బార్ హాలులో గవర్నర్ శ్రీ అబ్రహాం ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ అబ్రహాం 1979 ఆగస్టు 17వ గవర్నర్ పదవి స్వీకరించిన పిదప ఇప్పటివరకు 13 ప్రమాణ స్వీకారోత్సవాలలో 183మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ బాగారెడ్డికి, శ్రీ అమర్‌నాద్‌రెడ్డికి ఇది ఐదవ ప్రమాణ స్వీకారం, ఎందుకంటే వీరిద్దరూ డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీఅంజయ్య శ్రీ భవనం వెంకటరామ్‌లమంత్రివర్గంలోఉన్నారు. శ్రీ అంజయ్య హయాంలో రెండుసార్లు ప్రమాణ స్వీకారం జరిగింది శ్రీయుతులు మండలి వెంకట కృష్ణారావు, అమర్‌నాద్‌రెడ్డి తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా, శ్రీ ఎం. బాగారెడ్డి, అహమద్‌షరీఫ్ ఉరుదూలో చేయగా, శ్రీ కేశవరావు ఆంగ్లంలో చేశారు శ్రీ కృష్ణారావు, పి. వి. నరసింహారావు, వెంగళరావుమంత్రివర్గంలో మంత్రిగా ఉన్నారు ఏ పనినైనా సమర్థంగా నిర్వహించగల వారనడానికి, రెండు ప్రపంచ తెలుగుమహాసభలు, దివిసీమలో జరిగిన తుఫాను పాలయిన ఆర్తులను ఆదుకొన్న సేవాతత్పరతతార్కాణాలు. శ్రీ బాగారెడ్డి ఉరుదూ విద్వాంసులు, శ్రీమతి ఇందిరాగాంధి మెదక్ నియోజక వర్గం నుంచి లోక్‌సభకు ఎన్నిక కావడానికి ప్రధానకారకులు. శ్రీ అమరనాథరెడ్డితో చిత్తూరు జిల్లాకు ముగ్గురు మంత్రులయ్యారు శ్రీ అహ్మద్ షరీఫ్ చెన్నారెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. కొంతకాలం హవుసింగ్‌బోర్డు చెయిర్మన్‌గా ఉన్నారు. చెన్నారెడ్డి హయాంలో విధాన పరిషత్తు డిప్యూటీచెయిర్మన్‌గాఉన్న శ్రీ కేశవరావ్ అంజయ్య, భవనం మంత్రివర్గాలలోను ఉన్నారు. ఇంకాం పార్టీలో మేధావిగా చెలామణి అవుతున్నారు. వీరు నిర్వహించే శాఖలివి శ్రీయుతులు ఎం వి. కృష్ణారావు సహకారశాఖ, బాగారెడ్డి రవాణా, అమరనాథరెడ్డి పౌరసరఫరాశాఖ, అహమద్ షరీఫ్—వాణిజ్యం, ఎగుమతులు, ప్రభుత్వ వాణిజ్య సంస్థ, కేశవరావు—కార్మిక, ఉద్యోగులజీవిత భీమా, మహిళా, శిశుసంక్షేమ శాఖలు.

రమ్యంగా సాగిన రాష్ట్రావతరణోత్సవం :

27 వ ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు చాలా ఉత్సాహంగా జరిగాయి రవీంద్రభారతిలో ఉదయం డాక్టర్ దాశరథి అధ్యక్షతన కవి సమ్మేళనం, సాయం కాలం ఈమని శంకర శాస్త్రి వీణావాదనం జరుగగా నగరంలోని వివిధ ప్రాంతాలలో వివిధసాంస్కృతిక కార్యకలాపాలు జరిగాయి. పాతబస్తీసుల్తాన్‌షాహీ వద్ద కృష్ణ తులాభారం, చిక్కడపల్లి త్యాగరాజ గాన సభలో భక్త రామదాసు సంగీత రూపకం, సికిందరాబాద్ రైల్ కళారంగంలో కుమారి ఆలేఖ్య నృత్యం, మారేడ్‌పల్లి టెక్నికల్ స్కూలులో కృష్ణలీలా తరంగిణి సంగీత రూపకం, సంజీవ రెడ్డి నగర్ కమ్యూనిటీ హాలులో శ్రీ కె శివప్రసాద్ ఈలపాట, మలక్‌పేట కాలనీలో మా సమాధులే మీ పునాదులు, పండుగొచ్చింది నాటికల ప్రదర్శన, టాగోర్ ఆడిటోరియంలో శ్రీమతి మహంకాళిబృందం పల్నాటి యుద్ధం బుర్ర కథ, కాకతీయ నగర్‌లో, భాగ్యనగర్ ఆర్కెస్ట్రా, ఆనంద నగర్ కాలనీలో భక్త ప్రహ్లాద సంగీత రూపకం, సంగీతనృత్యకళాశాలలో నౌకచరితం సంగీత రూపకం, విజయనగర్ కాలనీలో శ్రీ ఎ. ఆర్. కృష్ణ శాకుంతలం— ఆయా ప్రాంతాల నగర ప్రజలను ఆనందపరిచాయి అన్నీ ఏక కాలంలోనే జరుగడం వల్ల పలువురు ఆస్వాదించలేక పోయారని నల్లగొండ గీతా విజ్ఞానం హైస్కూలు పండితులు పురుషోత్తమాచారి అన్నారు. ఆ రోజు సెలవే గనుక వరుసగా ఇవన్నీ జరిగివుంటే ఇంకా చాల మంది ఆనందించే వారు కదా— అని నగరవాసులు నొచ్చుకొన్నారు కవి సమ్మేళనాన్ని ప్రారంభించిన ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ-ఈ పండుగ వచ్చే సంవత్సరం కూడా బాగా చేసుకుందాము— అన్నప్పుడు శ్రోతలలోంచి ఎవరో వచ్చే సంవత్సరం మీరుంటారా? — అని ప్రశ్నించారు దానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డితో పాటు అందరూ గొల్లున నవ్వారు. కవితా గానం చేసిన వారిలో డాక్టర్ నండూరు రామకృష్ణమాచార్యులు క్రీస్తుకు పూర్వం 1 వ శతాబ్దంలో శాతవాహనులు కాళిదాసును ఉజ్జయినినుంచి ప్రతిష్ఠాన పురానికి పిలుచుకొని వచ్చారన్నారు దీనికి ఆకర మేమిటో! సమన్వయ వ్యాఖ్యాత డాక్టర్ సి. నారాయణరెడ్డి గాథాసప్తశతిలో పాలు అనే పదం వుందన్నారు ఏ ముద్రణలోవుందో! శ్రీ వీరభద్రమూర్తి తిక్కనపై రెండు మంచి శ్లోకాలు అదనంగా చదివారు. శ్రీ నరసింహారావు నాగార్జునునిమహాయాన సంప్రదాయం, శూన్యవాదం ప్రస్తావించారు. ఎర్రన రెండు మరకతమణుల మధ్య మాణిక్యంలా వున్నాడని చెన్నుగా చెప్పారు శ్రీనరసింహశాస్త్రి.

శ్రీ పురిపండా అప్పలస్వామి కాలధర్మం



ప్రముఖ కవి, పండితుడు, వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు, కళాప్రపూర్ణ శ్రీ పురిపండా అప్పలస్వామి నవంబరు 18 వ తేదీ ఉదయం తమ 79 వ ఏట విశాఖపట్నంలో గుండెపోటు వల్ల మరణించారు. వీరికి భార్య, పిల్లలు ఎవరూలేరు. పెంచుకున్న చెల్లెలు ఒకరు ఉన్నారు - తమకున్న అమూల్యమైన గ్రంథాలయాన్ని ఇటీవలే ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రాసి ఇచ్చారు. శ్రీ పురిపండా అప్పలస్వామి కీ శే. గిడుగు రామమూర్తి పంతులుగారి శిష్యులు. ఆయన మరణం తర్వాత వ్యవహారిక భాషా ఉద్యమానికి నాయకత్వం వహించి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వ్యవహారిక భాషని ప్రవేశ పెట్టిన ఘనత శ్రీ పురిపండాదే అని చెప్పవచ్చు. భారత, భాగవత, రామాయణాలని వ్యవహారిక భాషలో అనువదించి పలువురు సాహితీవేత్తల ప్రశంసలందుకున్నారు.

డబ్బును అదా చేసుకొందామని ఇంట్లో బట్టలుతికి నడుం విరగగొట్టుకొంటున్నారా అయితే!



యూని-వాష్ గురించి తక్షణమే ఆలోచించండి

మీ ఊహలకు అతీతమైన అదా* కలదని నిరూపించుకొన్న ఏకైక వాషింగ్ మెషిన్

1 ఆశ్చర్యం కలిగించే పొదుపు : మీలాగే ప్రతి గృహిణి ఇంట్లో బట్టలు ఉతుక్కుంటే డబ్బును అదాచేసుకొన వచ్చని అభిప్రాయపడుతుంది కాని యూనివాష్ వలన అదాచేసుకొనే దాంట్లో ఇదిసగంమాత్రమే డిటర్జెంటీ వాడకంలోనే మీకు ఈఅదా కన్పింప చేస్తుంది.

2 సాటిలేని సామర్థ్యం : భారతదేశంలో యూనివాష్‌ను మించిన వాషింగ్ మెషీన్ తయారుకాలేదు అనడంలో అతిశయోక్తిలేదు ఉదాహరణకు 'నిర్మల్' మోడల్‌ను తీసుకొనండి. ఇదొక్కటే ఉతకటం, పిండడం, సెంట్రీఫ్యూగల్‌ద్వారా ఆరబెట్టడం అన్నిపనులను 12 ని॥లలో పూర్తిచేయును.


3. అపురూపమైన పనితనం : యూనివాష్ ఉతకలేని బట్టలంటూ లేవు ఉన్ని, సిల్కు, సింథటిక్స్, బ్లెండ్స్, కాటన్‌లలో ఏదైనాసరే నిమిషాలలో మురికిని పోగొట్టి సెంట్రీఫ్యూగల్‌ద్వారా అరబెట్టును.

4. చూడముచ్చటైన అకారం : ఉత్తమ అభిరుచులుగలవారి గురించి తయారుచేయబడిన యూనివాష్, ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి ముచ్చటగొలుపుతూ, మీదుస్తుల బటన్స్ పోకుండా, చిరుగకుండా జాగ్రత్తతో కాపాడును. దీనివలనకూడా మీకు ఎంతోపొదుపు

5. ఎంపికకు ఎన్నో రకాలు : ఒక్క 'నిర్మల్' మాత్రమే కాకుండా తక్కువధరలో ఒట్టి వాషింగ్, రిన్సింగ్, యూనిట్లుఉన్న 'ధవళ్' మరియు ఒట్టి సెంట్రీఫ్యూగల్ ద్వారా ఆరబెట్టడానికి "నిర్మల్" మోడల్స్ వున్నాయి. ఇవన్ని ఫైబర్‌గ్లాస్‌తో తయారుచేయబడి సరసమైన ధరలలో లభించును.



1 సంవత్సరము గ్యారంటీ
అమ్మకంతర్వాత నైపుణ్యమైన సర్వీస్.



మీరు ఒప్పుకోవలసిన నిజం			
బట్టలు	డ్రైక్లీనింగ్*	ఇంటి* ఉతుకు	యూని* వాష్
ఒకషర్టు	1-00	0-45	0-35
ఒక చీర	1-75	0-80	0-55
డబుల్ బెడ్‌షీట్	2-00	1-30	0-85

* ఈఖర్చు స్టాండర్డ్ డిటర్జెంట్స్ వాడుకనుబట్టి ఇస్త్రీఖర్చు చేర్చలేదు

యూని-వాష్
వాషింగ్ మెషీన్

ఇంట్లో సుఖంగా ఉతుక్కొనడానికి ఎల్లప్పుడు అన్ని విషయములలోను

associated/UA/237/T

హైదరాబాద్ నోట్‌బుక్

ని కవిత్వ మొక వెన్న, కనుకనే నిన్ను దొంగకృష్ణుడు అంటి పెట్టుకొన్నాడేమో నన్నారు పోతనను గురించి కరుణశ్రీ అప్పటి నిగమ శర్మలు నేటికీ తెనాలిలో వున్నారన్నారు శ్రీ ఉత్పల ముక్కు తిమ్మన వల్ల సత్యభామ తెలుగు రామ అయిందనీ అన్నారు ఉత్పల శ్రీ రజనీ కాంతరావు వాగ్గేయకారులను వారి బాణిల లోనేకీర్తించారు శ్రీ పులికంటి జానపదసాహిత్యాన్ని ఆ శైలిలోనే వివరించారు కోటలోని వారిని పేటలోని వారితో కలిపేదే జానపద సాహిత్య మన్నారు. డాక్టర్ భీమన్న కొంత ఆవేశంతో ఇంతవరకు మీరు పురాణ కాలక్షేమం చేశారు. నిజమైన సాహిత్యం అదికాదు—అంటూ, బొట్టు చెరిగిన వారికి బొట్టు పెట్టిన వీరేశలింగాన్ని స్తుతించారు. ఈ కవితా గోష్ఠికి అధ్యక్షత వహించడానికి దాశరథి తగడని, వీరేశలింగం ఆయన నెత్తిమీద కూర్చోవాలని అన్నారు. డాక్టర్ దాశరథి శ్రీ భీమన్నను ఆహ్వానించి తన పక్కన అర్ధాసన మిచ్చారు డాక్టర్ కొలక లూరి ఇనాక్ వ్యాజనిందగాఅప్పారావును స్తుతిం చారు నీవు దేశమంటే మట్టి కాదోయ్, దేశ మనుషులోయ్ అన్నావు మనుష్యులు చస్తే మళ్ళీపుడతారు భూమిపోతే మరీ వస్తుందా? కనుక దేశమంటే మన్నే, మన్నేనోయ్—అన్నారు డాక్టర్ ఇనాక్ యాంట్ నాచ్ అన్నారు మా గతేంకాను ? కన్యాశుల్కం వద్దన్నావు నేడు వరశుల్కంభూతమై పీడిస్తూంది అన్నారు ఇనాక్ ఆ స్థాన ఉర్దూ కవి శ్రీ అవ్వాజీ యాకూబీ, ఆంధ్రప్రదేశ్ 26 సంవత్సరాల కింద పుట్టలేదు అనాదిగా ఉంది అన్నారు. డాక్టర్ దాశరథి మద్రాసులోనివళ్ళువర్ భవన స్తోమంలాగ, హైదరాబాద్‌లోనన్నయ భవన స్తోమం నిర్మించాలన్నారు సాంస్కృతికశాఖ. డైరెక్టర్ శ్రీ సోమయాజులుగారి ధన్యవాదాలతో కవి సమ్మేళనం సమాప్తమైంది. సాయం కాలం డాక్టర్ ఈమని శంకరశాస్త్రి వీణావాదం వనజాక్షి రో వర్ణంతో ఆరంభమై మంత్ర పుష్పంతో సమాప్తమై, శ్రోతలను తన్మయు లను చేసింది కుమారి ఈమని కల్యాణి, శ్రీ శాస్త్రితో సహకరించారు శ్రీ యెల్లా వెంకటేశ్వరరావు మృదంగం నాద తరంగాలు రవీంద్ర భారతినే ముంచెత్తాయి. పిదప శ్రీ అజీజు అహమద్ ఖాన్ కవాలీ కార్య క్రమం జరిగింది

రామప్ప నాటకం

హైదరాబాద్ నటీనట సమాఖ్య అక్టోబర్ 30న రవీంద్రభారతిలో దశమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ సర్వేపల్లి పెంచలయ్య రచించిన 'రామప్ప' నాటకం ప్రదర్శించింది. పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని రామప్ప అనేశిల్పి నిర్మించాడనేదనే ఉద్దేశంతో శిల్పిరామప్ప రామప్ప ప్రధాన పాత్రగా ఈ నాటకం రచితమైంది రామప్ప పాత్రను శ్రీ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఆర్ పి నరసింహం, సహ శిల్పి విరూపాక్షయ్యగా సి నరసింహం, గిరిజన కన్యగా శకుంతల నటించారు. డాక్టర్ వెంకటావ ధాని నాటకాన్ని చాల ప్రసంగించారు కాని, నాట కాన్ని చూచినప్పుడు, పరిపక్వంగా లేదనిపించింది. విదేశీయులు చారిత్రక చలనచిత్రాలో, నాటకాలో ప్రదర్శించ దలచినప్పుడు ఎంతో శ్రద్ధ తీసుకుం టారు. నేను 40ఏళ్ల క్రితం సూయజు అనేచిత్రం చూచాను. చరిత్రకు విరుద్ధంకాని కల్పనలతో, చరిత్రను తూచ తప్పక పాటించింది. నగరంలో డాక్టర్ పరబ్రహ్మశాస్త్రివంటి గొప్పచరిత్రకారులు కాకతీయ చరిత్రలో విశేష పరిశ్రమ చేసినవారు ఉన్నారుగదా. వారితో సంప్రదించవచ్చు గదా — అనిపించింది. కోటయవంటి మహాసేనాని ఒక బంట్రోతులాగ నటించాడు గణపతిదేవుని కాలంలో జైనశైవ సంఘర్షణలేలేవు తిక్కనసోమ నాథుణ్ణి గణపతి ఆస్థానంలో ప్రశంసించడం ఆశ్చర్య కరం. రామప్పశిల్పాలు భరత శాస్త్రానుగుణ్య మైనవి. కావని, స్థానిక జానపద నాట్య రీతులు వాటిలో వున్నవని, జాయపసేనాని నృత్త రత్నా వళికి అవి లక్ష్యాలు కావని ఆ గ్రంథాన్ని పరిష్క రించిన డాక్టర్ వి. రాఘవన్ అభిప్రాయం. నాటకం దృశ్యాలు, రంగాలంకరణ బాగున్నాయి

ఉపశ్రుతి

ఏంసార్, అభ్యాఖ్యాతులకు (చెడ్డ పేరుగల వారికి) మంత్రివర్గంలో స్థానం వుండదన్నారు. అందరూ మళ్ళావచ్చారే ?— అనాడిగాను ఒక రాజకీయ పెద్దను అభ్యాఖ్యాతుల విషయంలో ఎలా ప్రవర్తించాలని ప్రశ్నించి, పెద్దలు వారు ఎలా ప్రవర్తిస్తే అలా ప్రవర్తించాలంటుంది, తైత్తిరీయోపనిషత్తు అలాటివారిపట్ల పెద్ద వారి ప్రవర్తనను బట్టే అంతటాస్థానం అన్నారు మా సంభాషణ వింటున్న ఒక పండితుడు.

—తిరుమల రామచంద్ర


కాఫీ రుచిని అధికంచేసే క్రొత్త తయారీ విధానము
కాఫీ తాజాతనాన్ని అధికంగా సంరక్షించే క్రొత్త ప్యాకెట్
క్రొత్త బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్
Brooke Bond
Green Label
Blend of Coffee & Chicory
Brooke Bond
Green Label
Blend of Coffee & Chicory
Coffee blended with chicory.
This mixture contains
Coffee 53%
Chicory 47%
Now in a "KEEP-FRESH" pack
ఇప్పుడు బ్రూక్‌బాండ్ వారు ఉపయోగిస్తూన్న క్రొత్తతయారీ విధానంవల్ల క్రొత్త గ్రీన్‌లేబిల్ కాఫీ రుచి ఇదివరకు కంటే చాలా అమోఘంగా వుంటుంది అంతేకాదు బ్రూక్‌బాండ్ వారిచే ప్రథమంగా ప్రవేశపెట్టబడిన క్రొత్త కీప్-ఫ్రెష్' ప్యాకెట్ కాఫీపొడి అప్పుడే వేయించిన కాఫీపొడిలాగ చెమ్మ ఎక్కకుండా వారాలకొద్దీ ఎప్పటికప్పుడే తాజాగా వుంటుంది
క్రొత్త గ్రీన్ లేబిల్
అమోఘమైన రుచి విశిష్టమైన తాజాతనము
(ఇది బ్రూక్‌బాండ్ వారు మాత్రమే చేయగలరు)
ఎన్నిక చేసిన కొన్ని పట్టణములలో మాత్రం లభించును.
OBM 7148 TG

న్యూఢిల్లీ లేఖ

(5 వ పేజీ తరువాయి)

నవ్వదు అక్కడ ధనార్జన అన్ని రకాల విజయాలకీ సూచిక వంటిది ఎంత చెత్త రాసిన వారయినా సరే వారి పుస్తకాలు బాగా అమ్ముడపోతే వారిని ఏ షేక్‌స్పియర్‌ని చూసినట్టో, టాల్‌స్టాయిని చూసినట్టో చూస్తారు ఇంకొక విధంగా చెప్పాలంటే, అమెరికాలో "హై సొసయిటీ" అంటే డబ్బులు చేసుకున్న వారి సొసయిటీ అన్న మాట ఫ్రాంక్ సినాత్రా పెద్ద గాయకుడు, సినిమా తార — అతనే "మాఫియా" అనే గూండాల ముఠాలో సభ్యుడు. అతను సమాజంలో ఒక ప్రముఖుడు ఈ మధ్యనే ఒక మోటారు కారు కంపెనీ అధిపతి (పేరు డీ లోరియెన్) మత్తు మందులు అమ్ముతున్నాడని అరెస్టు చేశారు 'టైమ్' పత్రిక ఇతనిని గురించి ప్రత్యేకంగా వ్యాసాలు వేసింది. వాటిలో ఎక్కడా "అతను దొంగ" అన్న ఆరోపణ లేదు. "దురదృష్టవంతుడు" అని మాత్రం అంది

"విజయం" అన్నది ఒక్కటేకాదు జీవిత ధ్యేయం. నిజమే కాని కృతార్థులయితే తప్పా? ఘన్‌శ్యామదాస్ బిర్లాని తీసుకోండి. 2000 కోట్ల రూపాయల వ్యాపారాన్ని తన జీవిత కాలంలో నిర్మించుకున్న వ్యక్తి ఈయన. ఆయన మాత్రం నాతో ఒకసారి "నేను వ్యాపారినికాను" అన్నారు. "నేను యోగిని" అంటారు ఆయన. వ్యాపారులు యోగులు కాకూడదా? అయితే డబ్బులు చేసుకునేది వ్యాపారులు కాని యోగులు కారు కదా! "జి డి" (బిర్లా) గారు అమెరికాలో ఉంటే నైట్ క్లబ్‌లలో అమ్మాయిలతో డాన్స్‌లుచేస్తూ ఉండేవారు. విలాస నావల మీద యాత్రలు చేసేవారు. అయిదారు పెళ్ళిళ్ళు చేసుకుని ఉండేవారేమో! (ఒనాసిస్ అనే కోటీశ్వరుడి లాగ) ఇక్కడ వ్యాపారులు భగవద్గీత చదువుతారు. వ్యాపారానికి సంబంధించిన సమావేశాలకి వెడుతూ ఉంటారు ...

హిందువుల నాయకులు అంతర్ముఖులు. వారు కార్యవాదులు కారు. అందుకనే వారిలో ఆత్మపరిశీలన అధికంగా ఉంటుంది ఇది మారాలేమో! జ్ఞానులతోబాటు కార్యవాదులు కూడా అవసరం కదా?

"ధర్మోరక్షతి రక్షితః"

3000 సంవత్సరాలనుండి బ్రాహ్మణ ఆధిక్యంతో హరిజనులు చాల ఇక్కట్లకు లోనైరి యిప్పు డిప్పుడే బ్రాహ్మణుల ఆధిక్యత కోల్పోతూ వుండడము రచయితకు కన్నెఱ్ఱ కల్గించినట్లుగా వుంది హరిజనులను బలి పశువులుగా వాడుకోవడా_ ప్రయత్నిస్తున్నారు—అని మొదలయిన అంశాలు వ్రాసారు. కథాభాగంలోని ఏడుకొండలకి 50 మార్కులతో ఉద్యోగం వస్తే బ్రాహ్మణుడైన శ్రీ రామ్‌కి 70 శాతం వచ్చినా ఉద్యోగం లేదనె వాస్తవాలు ఎప్పుడేనాగాని పి. వియస్ కృష్ణబాబు గమనించలేదా? లేక జరగడములేదా? మద్రాసులో బ్రాహ్మణ విద్యార్థికి 92 మార్కులు వచ్చినా ఇంజనీరింగు సీటు రాకపోవడము గమనించలేదా! బ్రాహ్మణులు మాత్రమే ఆధిక్యత వహించి మాల, మాదిగలకు అన్యాయం చేశారా? అసలు హరిజనులని పిలువబడే ఈ రెండు కులాలవారు వారిలో వారి యొక్క ఆధిక్యత లేదా? అసలు వీరిద్దరు కలిసి జీవిస్తున్నట్లు వీరి కేవిధమైన కుల ఆధిక్యతలేనట్లు ప్రచారం ఎందుకు చేస్తున్నట్లు? రెండు పేర్లు తీసేసి హరిజనులనే క్రొత్త కులాన్ని సృష్టించారా ఎవరైనా? గాంధిగారు పెట్టిన పేరునునామ మాత్రంగా వాడడంతప్ప ఈ మాల, మాదిగకులాలు రెండు అంతర్ధానమయిపోయినాయా?

3000 సంవత్సరాలనుండి అగ్ర వర్ణాల దోపిడికి గురై 40 సంవత్సరాల రిజర్వేషన్‌ల చరిత్రలో వాళ్ళుసాధించిన ప్రగతి ఎంత? జగ్జీవన్‌రామ్ ప్రధాన మంత్రి ఎందుకుకాలేదు? సంజీవయ్య ముఖ్యమంత్రి కొనసాగనీయకుండా చేసింది ఎవరు? మొదలయిన రాజకీయమైన ప్రశ్నలు కూడా వేసి సూటిగా ప్రశ్నిస్తున్నా మన్నారు అసలు వీరందర్ని కనీసం ఆ స్థాయి వరకు తెచ్చిందివెవరు? ఎందుకు తర్వాతపైకి పోలేకపోయారు అనే ప్రశ్న కృష్ణబాబుగారు వేసుకొంటే జవాబు వారికే తెలుస్తుంది అగ్ర వర్ణాల వారికి ఏవిధమైన సహాయం అందజేయకపోతేవారు కనీసం ఆ స్థాయికి ఎదిగేవారేనా? అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను జగ్జీవన్‌రామ్ అంతటి దేశ నాయకుడు బ్రాహ్మణ కులాన్ని కూలంకషంగా పెకలించి వేయడమే తన జీవితలక్ష్యమని లక్నోలో 15.3 1981 తేదీన బహిరంగ సభలో అన్న విషయాన్ని కృష్ణబాబుగారు చూడలేదా? ఇలాటివాడిని దేశానికి ప్రధానమంత్రి చేస్తే దేశం గతి ఇంకా ఏమవుతుంది? అదే జగ్జీవన్‌రామ్ మళ్ళీ ఒకసారి "కుల తత్వం ఉన్నంతకాలం ప్రజాస్వామ్యం అనేది కలలోని మాట" అన్నాడు మరల "కులాల ప్రాతిపదికమీద మాత్రమే రిజర్వేషన్లుండాలి" అన్నాడు.

అన్నిటికన్న ముఖ్యమయిన విషయమేమంటే బ్రాహ్మణులు నాలుగు గోడల మధ్య కూర్చొని అదే ప్రపంచం అని వీళ్ళ యిష్టం వచ్చినట్లు పేర్లు పెట్టి, శూద్రులని ముద్రవేసివాటిని చదవకూడదని ఆంక్షలు పెట్టి వాళ్ళను నిరాక్షరాస్యులుగా తయారు చేసి బ్రాహ్మణులు పబ్బం గడుపుకొనడము చారిత్రక సత్యమని, అందుచేతనే తమిళ



నాడులో ద్రవిడ ఉద్యమం మహోధృతంగా కొనసాగిందని అన్నారు 'భూమిలోంచి శివ లింగాలు', 'కొబ్బరి కాయల్లో దేవుళ్లు', 'చెట్టు తొర్రల్లో అమ్మవార్లు', రచనలు సమాజానికి అవసరం లేదని అన్నారు అసలు భూమిలోంచి శివలింగాలు, కొబ్బరి కాయల్లోంచి దేవుళ్ళు మొదలయిన అంశాలతో రాసిన పుస్తకాలే కదా బ్రాహ్మణులు వ్రాసింది. అలాటివి ఇతరులు చదువకూడదని చెప్పినప్పటికి అందులో హరిజనులు నష్టపోయిం దేమిటి? పనికి మాలినవని ఒక వైపు అంటూ, చదవనీయకుండా చేసారని ఆరోపించడ మేమిటి? ఇంతకు బ్రాహ్మణులు చేసిన నేర మేమిటి? అసలు ఒక బ్రాహ్మణ దేవుణ్ణి సృష్టించి వుంటే "ఈ బ్రాహ్మణులకు వారికంటేతక్కువ" కులమనిచెప్పబడుతున్న క్షత్రియుల కులంలో పుట్టిన దేవుళ్ళయిన రాముడు, కృష్ణుడు మొదలగు వారిని ఆరాధించే గతి తప్పి వుండేది కదా!

ఇకపోతే తమిళనాడులో బ్రాహ్మణులమీద ద్రావిడ ఉద్యమం ఉధృతంగా జరగడము కూడ కృష్ణబాబుగారు సమర్థించారు బ్రాహ్మణులు చేసిన అత్యాచారాలకు వారిమీద దాడి సమంజసమైనప్పుడు, హరిజనులపై అత్యాచారాలు కూడా వారు చేసూ వుండే వారిని కూడా కృష్ణబాబు సమర్థిస్తారా?

టి. వి. శ్రీనివాసరావు (కడప)

"ఆరుశాతం వారు"

8—10—82 సంచికలోని లేఖల శీర్షికలో విజయకుమార్‌గారి 'రిజర్వేషన్ ప్రస్తావన' లేఖకు రచయిత యిచ్చిన సమాధానం చాల అసందర్భంగానూ, అస్పష్టంగానూ వుంది. ఏ రచనయినా సమాజంలోంచి పుట్టుకొస్తుందంటూ గన్క రచనలో ప్రస్తావన వస్తుందంటూ, తిరిగి అది డిబేటబుల్ పాయింట్ అంటూ తప్పించుకోవడం చూస్తే, ఈ సమాజంలోని కుల వ్యవస్థమీద రచయితకు సరయిన అవగాహన కాని, కులం, దాని నిర్మూలనవిషయంలో సరయిన సాంఘిక పరిజ్ఞానం గాని లేనట్టుంది సూటిగా చెప్పాలంటే రచయిత "రిజర్వేషన్లక వ్యతిరేకి" అని అర్థమవుతుంది. ఆంధ్రా యూనివర్శిటీలో వున్న కుల ప్రభావానికి మాదిగ కుల సంక్షేమాధ్యక్షుల అసంతృప్తిని, అసందర్భంగా నుదహరించడం సరికాదు. ఒక కులం పేరిట రిజర్వేషన్లు ఈనాటివికావు పూర్వంనుండే ఉన్నాయి. ఈ దేశంలో వర్ణ వ్యవస్థలో రిజర్వేషన్లు లేవా? వర్ణవ్యవస్థాపరమైన కుల వ్యవస్థలో రిజర్వేషన్లులేవా? వేలాదిసంవత్సరాలు బ్రాహ్మలు విద్యను, విజ్ఞానాన్ని రిజర్వు చేసుకోలేదా? క్షత్రియులు బలాన్ని, రాజ్యాధికారాన్ని రిజర్వు చేసుకోగా, వైశ్యులు, వ్యాపారాన్ని, డబ్బును రిజర్వు చేసుకోగా శూద్రులు మిగిలిన శ్రామిక రంగాన్ని రిజర్వు చేసుకోలేదా? హైందవ మతానికి వేదాలు ప్రమాణికాలంటూ, మధ్యలో భగవద్గీతసృష్టి ఎందుకొచ్చిందో— అలాగే బుద్ధుణ్ణి పరాయి దేశాలకు తరిమేసిన "బ్రాహ్మణ మతం" కోట్లాది ప్రజల్ని "అంటరాని వారి"గ జేసి తన మూర్ఖ సంస్కృతీ సంప్రదాయాలతో ఈ నిమ్న జాతుల్ని వందలాది సంవత్సరాలు వంచించి, హీనమైన, నికృష్టమైన పద్ధతులతో ఈ సంఘంలో వెలివేసింది ఈ చరిత్ర తా ఎందుకు త్రవ్వుతున్నానంటే వీళ్లెందుకు రిజర్వేషన్లక అర్హులో చెప్పడానికే

శతాబ్దాల తరబడి వీళ్ళ నెత్తుటకూటతో బ్రతుకుతున్న ఈ సమాజంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డా అంబేడ్కర్ పుణ్యమా అంటూ, రాజ్యాంగ నిర్మాత కాబట్టి వీళ్ళకి కొన్ని హక్కులిచ్చి, ప్రభుత్వపు నైతికబాధ్యతను గుర్తు చేశారు. ఈ నీవు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను మోస్తున్న ఈనిమ్న జాతులంటే మిగిలిన "నాలుగు పడగల హైందవనాగరాజు"కుపడదు క్షత్రియుడు, వైశ్యుడు మిగిలిన కులాలకంటే అధికుడుగానే అనుకుంటాడు గాని బ్రాహ్మడుకంటే తక్కువని అనుకోడు. అలాగే వైశ్యుడు, శూద్రులు, మిగిలిన,

ఉత్తరాలు

కులాలకంటే అధికుడని అనుకుంటాడు గాని బ్రాహ్మడు, క్షత్రియుడు కంటే తక్కువని అనుకోడు అలాగే శూద్రులు నిమ్న జాతులకంటే అధికులమనుకుంటారు గాని తమపై మిగిలిన పై వాళ్ళు తక్కువగా చూస్తున్నారన్న భావం వాళ్ళకి రాదు ఇదే భావం కులాలలో వున్న శాఖల్లో, ఉప కులాల్లో స్పష్టంగా కన్పిస్తుంది ఈ భావాన్నే బ్రాహ్మణత్వం అంటారు ఇదే పునాదిగా వున్న బ్రహ్మణ మతం చాల తెలివిగా కుల వ్యవస్థను కాపాడుకో గలిగింది తెలివి, మంచి, పురోగతివున్న అగ్రకులాల్లోనే ఈ భావం ఇంకా నశించి పోలేదంటే, ఎన్నాళ్ళ నుండో చీకట్లో వుండి ఇప్పు డిప్పుడే వెలుగును చూస్తున్న ఈ నిమ్న జాతులలో ఎంత బలీయంగా వుంటాదంటారు! ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే అగ్ర కులాలాధిక్యతను ప్రశ్నించినప్పుడల్లా, మాల మాదిగల వివక్షతను ఎత్తి చూపుతారు అందుకు నిజం చెప్పాలంటే ఈ చలువంతా ఆ (ఈ) నాటి బ్రాహ్మణ కులానిదే

ఇక, రిజర్వేషన్ ద్వారా పైకొచ్చేసిన వాళ్ళ కొడుకులు, వెనుకబడిన వాళ్ళ నోరు కొడుతున్నారని రచయిత గొప్పగా వాపోతున్నారు అయితే అగ్ర కులాలలో వున్న ఎంతమంది ధనికుల కొడుకులు, తమ ధన, కుల, రాజకీయ ప్రభావాలతో ఈ దేశంలోని అందరి నోళ్ళు కొడుతున్నారో రచయితకు తెలీదు కాబోలు అంతెందుకు దేశ జనాభాలోని ఆరు శాతంలేని బ్రాహ్మలు అరవై శాతం అత్యున్నతమైన కులాల్లో కులకడం అబద్ధమంటారా? అగ్ర కులాలహంకారానికి నిమ్న జాతుల్లోవున్న ఐ ఎ ఎస్. వాడైనా నేడు మనం చూస్తున్న సమాజంలో శలభాల్లా మాడిపోతుండడం రచయిత దృష్టిలో చాల చిన్నదిగా కన్పడవచ్చు. కాని 'కామన్‌సెన్స్' వున్న ప్రతి ఒక్కడు దీన్ని ఒప్పుకుంటాడు

కె గనేష్ (కొల్హాపూర్)

* * *

5—11—82 వారపత్రికలో శ్రీ పి వి ఎస్ కృష్ణబాబుగారు "ధర్మో రక్షతి రక్షిత" సీరియల్ నవల రచయిత శ్రీ ఆకెళ్ళ వెంకట సూర్య నారాయణ గారిని విమర్శించడము చాలా అసమంజసముగా ఉంది.

3000 సంవత్సరములనుండి అగ్రవర్ణాల దోపిడికి గురయినవారు హరిజనులు అన్నారు నిజమే కావచ్చును. కాని కాలము మారింది వ్యక్తులు మారారు వ్యవస్థ మారినది. పరిస్థితులు మారినవి మారనిదల్లా ఒకటే వ్యక్తుల మనస్తత్వాలని శ్రీ పి వి యస్. కృష్ణబాబు ఉత్తరము నిరూపిస్తోంది ఏనాడో అగ్ర వర్ణాలువారు చేసిన దోపిడికి వారి సంతతిని అణగద్రొక్కడము ఎంతటి సమంజసమో కృష్ణబాబుకే తెలియాలి పగ, విద్వేషము, అసూయ, అనాటి పరిస్థితులలోనే కాదు ఈనాడు కూడ ఉందని తెలుస్తోంది

హరిజనులను పైకి తోస్తుంది నిస్సందేహముగా అగ్ర కులాలవారే "హరిజనులు మన అనుంగు సోదరులు" అన్న పూజ్య బాపూజీ ఏ కులస్థుడో అందరికి తెలుసు హరిజనులకు ప్రాతినిధ్యము వహిస్తున్న బాబు జగజ్జీవన్‌రామ్ చేస్తున్న మేలు సోదరులయిన హరిజనులకే తెలియాలి

హరిజనులకు చదువుకొనడానికి సదుపాయాలు, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు ఇస్తే వద్దంటే ఎవరువద్దన్నారు? కాని ఉద్యోగులలో ప్రమోషనులు విద్యా సంస్థలలో రిజర్వేషనులను మాత్రమే మేము వ్యతిరేకిస్తున్నాము

పి రమేష్ (నిర్మల్)

జీవన్ మృతులు

కొత్త సీరియల్ ర పారి ఇంగ్లీషు నవల బ్రామ్ స్టోకర్ తెలుగు స్వేచ్ఛానువాదం "జీవన్ మృతులు" ప్రారంభించడం ఎంతో ముదవహం

బి జె (కదిరి)

* * *

'జీవన్‌మృతులు' సీరియల్ ప్రారంభంలోనే ఎంతో ఆసక్తికరంగా వుండి మమ్మల్ని ఆకట్టుకుంది

జి వి కృష్ణారావు, సుబ్రహ్మణ్య శర్మ (రాజమండ్రి)

దసరా సంచిక

5 11 82 దసరా సంచిక చదివ చాలా బావుంది ముఖ్యంగా దసరా ప్రత్యేక వ్యాసాలు ఎక్కువగా ఆకర్షించింది ఇకపోతే "విద్యార్థిలోకం" వ్యాస రచన పోటీ ఫలితాలు చూసి సంతోషించాను (నాకు బహుమతి రానందులకు చింతించాను అది వేరే విషయంలెండి) పోటీ దారులందరికి ప్రత్యేక కానుక పంపించడం జరుగుతుందని తెలిపారు చాలా సంతోషము. జె. శ్రీనివాస్ (ముదిమాణిక్యం)

విజ్ఞప్తి

కీర్తిశేషులు 'కులపతి' అడివి బాపిరాజుగారి కథలపై నేను పరిశోధన చేస్తున్నాను వారి బంధువులు, సన్నిహితులు, హితులు వారిదగ్గరనున్న చిత్రాలను, ఉత్తరాలను, జ్ఞాపకాలను నాకు పంపించి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా బాపిరాజు కథలలో హంపీ శిధిలాలు (కథల సంపుటి), పాపికొండలు, పాంచార, హంపీ శిధిలాలు, రజాకార్ కథలు, హారతి (గేయ సంపుటి) అనేవి ఎవరి దగ్గరున్నా నాకు పంపించ ప్రార్థన. నాకు అందిన వెంటనే మీ మీ ప్రతులు భద్రంగా మీకు అందజేయగలనని మనవి

వి సిమ్మన్న, పరిశోధన విద్యార్థి, డిపార్టుమెంటు ఆఫ్ తెలుగు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు—530003 ★

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna